LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

www.localguidenews.com

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,299 | పేజీలు -12 | సోమవారం - 23 - నవంబర్ - 2026 | వెల రూ.2/-

పంచాయతీ ఎన్నికల్లో జనసేన శ్రేణులకు పూర్తి స్వేచ్ఛ.. ఎవరైనా పోటీ చేయవచ్చు: పవన్ కల్యాణ్ ప్రకటన

పంచాయతీ ఎన్నికల్లో పోటీపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక ప్రకటన

పార్టీ శ్రేణులు ఎవరైనా స్వేచ్ఛగా నామినేషన్లు వేయవచ్చని స్పష్టీకరణ

పోటీ చేయాలనుకునే వారిని నాయకులు ఎవరూ అడ్డుకోవద్దని ఆదేశం

పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి సీట్ల పంపకాలు ఉండవని వెల్లడి

స్థానిక సంస్థలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఎన్నికలు జరగాలని పిలుపు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే జనసేన పార్టీ శ్రేణులకు ఆ పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ పూర్తి స్వేచ్ఛనిచ్చారు. పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు ఎవరైనా ఎలాంటి రాజకీయపరమైన అడ్డంకులు మిగతా 2 లో



ఏపీలో మూడు కొత్త రైల్వే లైన్లు.. శ్రీశైలం, ఏజెన్సీ ప్రాంతాలకు రైలు మార్గం!

రాష్ట్రంలో మూడు కొత్త రైల్వే లైన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు

మార్కాపురం--శ్రీశైలం, రాజంపేట--నెల్లూరు, సామర్లకోట--చింతూరు మార్గాలు

ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలానికి రైలు కనెక్టివిటీ

గిరిజన ప్రాంతాలకు విస్తరించనున్న రైల్వే సేవలు

రైల్వే బోర్డు పరిశీలనలో ఉన్న ప్రాజెక్టుల ప్రతిపాదనలు

నా మాట విన్నారు.. బంగారం ధరలు తగ్గాయి

బంగారం కొనుగోళ్లు తగ్గించాలన్న తన పిలుపునకు ప్రజలు స్పందించారన్న ప్రధాని

- ప్రజలు తన మాట వినడంతో పసిడి ధరలు తగ్గి, వారి డబ్బు ఆదా అయిందని వ్యాఖ్య
- లాల్ బహదూర్ శాస్త్రి పిలుపును గుర్తుచేస్తూ దేశ ప్రజల స్వభావాన్ని కొనియాడిన మోదీ
- గణనీయంగా తగ్గిన బంగారం దిగుమతులు, డిమాండ్ అని చెబుతున్న గణాంకాలు
- మే నెలలో విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి నేపథ్యంలో మోదీ విజ్ఞప్తి



ఢిల్లీ: బంగారం కొనుగోళ్లు తగ్గించాలంటూ తాను చేసిన విజ్ఞప్తికి దేశ ప్రజల నుంచి అద్భుతమైన స్పందన లభించిందని ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు తన మాట విని కొనుగోళ్లు తగ్గించడంతో బంగారం ధరలు దిగివచ్చాయని, తద్వారా వారి డబ్బు ఆదా అయిందని ఆయన పేర్కొన్నారు. లఖ్‌నవూలోని గోమతీ నగర్‌లో శనివారం జరిగిన 5వ జాతీయ నైపుణ్య స్నాతకోత్సవంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మిగతా 2 లో

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం..

కొత్త మార్గదర్శకాలు, అర్హులు ఎవరు?

- ప్రతి రేషన్ కార్డుకు ఒకరి చొప్పున రూ.5 లక్షల జీవిత బీమా
- 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న వారు దరఖాస్తుకు అర్హులు
- డిసెంబర్ 18 వరకు గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక శిబిరాలు
- ప్రభుత్వమే పూర్తి ప్రీమియం చెల్లిస్తుందని స్పష్టీకరణ



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' అమలుకు సంబంధించి సమగ్ర మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ పథకం కింద అర్హత కలిగిన ప్రతి కుటుంబంలో ఒకరికి రూ. 5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించనుండగా, ప్రతి రేషన్ కార్డుకు ఒకరు మాత్రమే ఈ బీమాకు అర్హులని ప్రభుత్వం స్పష్టం చేసింది. దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 19న సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ బీమాకు సంబంధించిన పూర్తి ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే మిగతా 2 లో



బంగారం కొనుగోళ్లు వాయిదా వేయాలన్న మోదీ సలహాకు వ్యాపార సంఘం కృతజ్ఞతలు.. కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలన్న బీజేపీ

బంగారం కొనుగోళ్ల వాయిదాపై ప్రధాని మోదీ ఇచ్చిన సూచనను సమర్థించిన బీజేపీ

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు, వ్యాపారులకు క్షమాపణ చెప్పాలని బీజేపీ డిమాండ్

ప్రధాని సూచనతో వ్యాపారులు నష్టాల బారిన పడకుండా కాపాడారన్న సీటీఐ

కిలో బంగారంపై రూ. 65 లక్షల వరకు తగ్గిన ధరతో కొనుగోలుదారులకు ఊరట

హైదరాబాద్‌లో ఏఎస్‌బీఎల్ 'లెగసీ' సరికొత్త రికార్డు..

తొలిరోజే రూ. 800 కోట్ల విక్రయాలు

ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో 'ఏఎస్‌బీఎల్ లెగసీ' ప్రాజెక్ట్‌ను లాంచ్ చేసిన రియల్టీ సంస్థ

ప్రాజెక్ట్ ప్రారంభించిన తొలిరోజే రూ. 800 కోట్ల విలువైన విక్రయాలు

దాదాపు 7.97 ఎకరాల్లో 50 అంతస్తులతో మూడు భారీ స్కైస్క్రాపర్ టవర్లు

ఫ్లాట్ల ధర రూ. 1.99 కోట్ల నుంచి ప్రారంభం.. హ్యాండోవర్ వరకు నో ఈఎంఐ ఆఫర్

సెంట్రల్ హైదరాబాద్‌లో గేటెడ్ కమ్యూనిటీలకు ఎప్పుడూ డిమాండ్ ఉంటుందన్న సీఈవో అజితేష్



హైదరాబాద్: హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ ఏఎస్‌బీఎల్ (ఆూదీూ) రియల్టీ మార్కెట్‌లో సరికొత్త రికార్డు సృష్టించింది. సెంట్రల్ హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ 'ఏఎస్‌బీఎల్ లెగసీ' ప్రారంభించిన తొలిరోజే ఏకంగా రూ. 800 కోట్ల విలువైన విక్రయాలు నమోదు చేసింది. కంపెనీ వెల్లడించిన వివరాల ప్రకారం.. సుమారు 7.97 ఎకరాల విస్తీర్ణంలో ఈ మెగా ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. ఇందులో మిగతా 2 లో



అంతరిక్షంలో ఔషధాల తయారీ దిశగా భారత్ ముందడుగు

- అంతరిక్షంలో సరికొత్త ఔషధాల అభివృద్ధిపై దృష్టి సారించిన భారత్
- మైక్రోగ్రావిటీ పరిస్థితుల్లో ప్రోటీన్ క్రిస్టల్స్ పెరుగుదలపై శాస్త్రవేత్తల పరిశోధనలు
- బెంగళూరు టెక్ సమ్మిట్‌లో స్పేస్ ఫార్మా అవకాశాలపై విస్తృత చర్చ
- అంతరిక్ష సాంకేతికతతో కొత్త ఔషధాల రూపకల్పన సాధ్యమన్న కిరణ్ మజుందార్ షా

తెలంగాణ వెటర్నరీ వర్సిటీలో అధ్యాపక పోస్టుల భర్తీకి సర్కార్ అనుమతి.. ఈ నెలాఖరులోగా నోటిఫికేషన్!



పంచాయతీ ఎన్నికల్లో పంతాలకు పోవద్దు

పార్టీ ముఖ్యనేతలు, మంత్రులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

- ★ సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ★ స్థానిక సంస్థల ఫలితాలు ప్రజాభిప్రాయానికి నిదర్శనమన్న సీఎం చంద్రబాబు
- ★ పంచాయతీల్లో ఏకగ్రీవాల కోసం గ్రామ నేతలతో మాట్లాడాలని ఎమ్మెల్యేలకు సూచన
- ★ ఏకగ్రీవ పంచాయతీలకు జనాభాను బట్టి రూ.15 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ప్రోత్సాహకాలు
- ★ పార్టీ నేతల మధ్య పంతాలు వీడి ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గ్రామాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రాబోయే పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాలను విస్తృతంగా ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ నేతలు, మంత్రులకు దిశానిర్దేశం చేశారు. పార్టీ ముఖ్యనేతలు, మంత్రులతో తాజాగా టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇటీవల వెలువడిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు, త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల సన్నద్ధత, ఏకగ్రీవాల ఆవశ్యకత తదితర అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. టెలీకాన్ఫరెన్స్ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఇటీవల పార్టీ గుర్తులపై జరిగిన మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఫలితాలు కూటమి ప్రభుత్వం చేపట్టిన రెండున్నరేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన స్పష్టమైన ఆమోదమని పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల్లోనూ ప్రజలు కూటమికి సంపూర్ణ మద్దతు ప్రకటించారని, ఈ ఏకపక్ష ప్రజాభిప్రాయాన్ని ప్రతిపక్ష వైసీపీ జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారం చేస్తోందని ఆయన విమర్శించారు. పార్టీ ప్రాతిపదికన జరిగిన పోరు ముగిసిందని, ఇక గ్రామాల్లో అభివృద్ధి ధ్యేయంగా జరిగే పంచాయతీ ఎన్నికల్లోనూ అదే విజయ స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. పంచాయతీలు మిగతా 2 లో

జర్మనీలో నైపుణ్యం కలిగిన కార్మికులను ఎంత గౌరవిస్తారో నాకు తెలుసు

ఐఐటీలతో సమానంగా ఐటీఐలకు గుర్తింపు దక్కాలన్న లోకేశ్



- ప్రధాని మోదీ పోస్టుకు ఏపీ విద్యాశాఖ మంత్రి మద్దతు
- ఏఐ కాలంలో టెక్నికల్ నైపుణ్యాలకే అధిక విలువ
- జర్మనీ పరిశ్రమల అనుభవాన్ని ప్రస్తావించిన లోకేశ్
- వృత్తి విద్యపై సమాజంలో ఉన్న భావన మారాలన్న పిలుపు

అమరావతి: ఐఐటీ విద్యార్థులతో సమానంగా ఐటీఐ (ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్) విద్యార్థులకూ సమాజంలో తగిన గుర్తింపు, గౌరవం దక్కాలని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా చేసిన పోస్టుకు లోకేశ్ స్పందిస్తూ, ఈ ముఖ్యమైన విషయాన్ని లేవనెత్తినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. ఆర్టిఫిషియల్ మిగతా 2 లో

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చంద్రమౌళి రంగిశెట్టి
www.localguidenews.com

సంపాదకీయం



కళాకారుడికి ఏఐ ముప్పా.. పనిముట్టా?

మానవ నాగరికత పరిణామానికి కళ గొప్ప నిదర్శనం. మనిషి ఆలోచనలు, ఊహలు, అనుభవాలు ఎలా మారాయో కళ తెలియజేస్తుంది. అయితే ఇప్పుడొస్తున్న ఏఐ టెక్నాలజీ కళాకారుడిని పక్కకు నెడుతుందా? లేక కళకు మరో పనిముట్టుగా మారుతుందా? అనే ప్రశ్న అందరినీ వెంటాడుతున్నది. కొత్త టెక్నాలజీ పాత పద్ధతులను మార్చగలదు కానీ మానవ ఊహాశక్తిని పూర్తిగా భర్తీ చేయలేదని చరిత్ర చెబుతుంది. ఇప్పుడు ఏఐ కూడా కొన్ని సెకన్లలో అనేక చిత్రాలు తయారు చేయడం, కళాకారుల శైలులను అనుకరించడం వల్ల సృజనాత్మకత ఎవరిది, కళాకృతి విలువ ఏమిటి అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

వైఫల్యమే పాఠం..

ఏఐ ఆలోచనలకు రూపం ఇవ్వడం, రంగులు-ఆకృతులు పరిశీలించడం, ప్రాథమిక నమూనాలు తయారు చేయడం వంటి పనుల్లో కళాకారులకు సహాయపడుతుంది. కానీ కస్టమర్‌కు నచ్చే చిత్రం తయారు చేయడం వేరు, మనసుకు తాకే కళాకృతిని సృష్టించడం వేరు. కళ కేవలం కనిపించే రూపం కాదు. సంఘర్షణ, సంతోషం, బాధ, జ్ఞాపకాలు, వ్యక్తిత్వం, జీవిత అనుభవాల వ్యక్తీకరణ కూడా. ఏఐ అందమైన చిత్రాన్ని క్షణాల్లో తయారు చేయగలదు. కానీ కళాకారుడి జీవితంలోని భావోద్వేగాలను, అన్వేషణల ప్రయోగాలతో గడిపిన నిద్రలేని రాత్రులు, పదార్థాలతో పోరాటం వంటి అనుభవాలు దానికి ఉండవు.

ఆదేశాన్ని పాటించడమే యంత్రం బాధ్యత..!

కళాకారుడికి వైఫల్యం ఒక పాఠం. యంత్రానికి అది మరోసారి ప్రయత్నించాల్సిన ఆదేశం మాత్రమే. ఏఐ వల్ల కళాకారులు, డిజైనర్లు, ఫోటోగ్రాఫర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. కాపీరైట్, అనుమతి, గుర్తింపు, తగిన పారితోషికం వంటి అంశాలపై స్పష్టమైన నియమాలు అవసరం. ఏఐపై అతిగా ఆధారపడితే అన్ని చిత్రాలు ఒకే రకంగా కనిపించి, వ్యక్తిగత శైలి, కొత్త ప్రయోగాలకు ప్రాధాన్యం తగ్గవచ్చు.

అలంకరణకే పరిమితమా?

భారతదేశంలో చాలామంది కళను ఇళ్లు, కార్యాలయాలు, హోటళ్లు అలంకరించే వస్తువుగా చూస్తున్నారు. చిత్రం గదికి సరిపోతుందా? రంగులు బాగున్నాయా? అనే విషయాలకే ప్రాధాన్యం ఇస్తూ, కళాకారుడి ఆలోచన, తపన, భావాన్ని పట్టించుకోకపోవచ్చు. ఈ పరిస్థితుల్లో ఏఐ చిత్రాలు చౌకైన ప్రత్యామ్నాయాలుగా మారవచ్చు. కళ అలంకరణకే పరిమితం కాదు, ఆలోచింపజేసే సాధనం కూడా. కొనుగోలుదారుడు 'ఈ చిత్రం మా ఇంటికి సరిపోతుందా' అనే ప్రశ్నతో పాటు 'మీరు దీన్ని ఎందుకు సృష్టించారు' అని కళాకారున్ని అడిగినప్పుడు కళను అర్థం చేసుకునే అవకాశం కలుగుతుంది. జాన్ డ్యూయా అభిప్రాయంలో కళ మనుషుల మధ్య భావాలను పంచుకునే ప్రభావవంతమైన మార్గం. కాబట్టి దాన్ని కేవలం అలంకరణగా కాకుండా అనుభవాలు, ఆలోచనలు పంచుకునే సాధనంగా చూడాలి.

ఏఐ సాధనమా.. ముప్పా?

ఏఐ కళను సృష్టించే, చూసే, ఆస్వాదించే, అనుభవించే విధానాలను మార్చుతుంది. వాణిజ్య అవసరాలను తీర్చగలిగినా, కళాకారుల జీవనోపాధి, సృజనాత్మకత, కళకు సమాజం ఇచ్చే విలువపై కొత్త ప్రశ్నలు లేవనెత్తుతుంది. ఫోటోగ్రఫీ చరిత్ర చెప్పినట్టే, కొత్త టెక్నాలజీ వచ్చినంత మాత్రాన పాత కళ అంతరించదు. కళ భవిష్యత్తు టెక్నాలజీ శక్తిపైనే కాదు, మనం దేనికి విలువ ఇస్తామనే దానిపైనా ఆధారపడి ఉంటుంది. ఏఐ కొన్ని సెకన్లలో చిత్రం తయారు చేయగలదు కానీ కళాకారుడి దృష్టి రూపు దిద్దుకోవడానికి జీవిత కాలం పట్టవచ్చు. కనిపించే రూపంతో పాటు దాని వెనుక ఉన్న మనిషి అనుభవం, ఊహాశక్తి, జీవిత ప్రయాణానికి విలువ ఇచ్చినప్పుడే కళకు నిజమైన ప్రాధాన్యం నిలుస్తుంది. టెక్నాలజీ చిత్ర నిర్మాణ సమయాన్ని తగ్గించగలదు. కానీ జీవితకాల అనుభవంతో వచ్చే సృజనాత్మకతను, తాత్విక ఆలోచనలను భర్తీ చేయలేదు.

తెలంగాణ వెటర్నరీ వర్సిటీలో అధ్యాపక పోస్టుల భర్తీకి సర్కార్ అనుమతి..
ఈ నెలాఖరులోగా నోటిఫికేషన్!

హైదరాబాద్: పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ (పీవీఎన్ఆర్‌టీవీయూ)లో ఉద్యోగాల భర్తీకి తెలంగాణ ప్రభుత్వం అనుమతినిచ్చింది. వర్సిటీలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 117 బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పశువైద్య విద్యా విభాగంలో ఉద్యోగావకాశాల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన అభ్యర్థులకు ఇది కీలక సమాచారం. ప్రభుత్వం అనుమతించిన మొత్తం 117 పోస్టుల్లో 67 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు, 50 అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు ఉన్నాయి. ఈ ఖాళీల భర్తీకి సంబంధించి నవంబర్ నెలాఖరు నాటికి సమగ్ర నోటిఫికేషన్ విడుదల చేసేందుకు విశ్వవిద్యాలయ యంత్రాంగం కసరత్తు ముమ్మరం చేసింది.

ఈ నియామక ప్రక్రియను యూజీసీ , ఐసీఏఆర్ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించనున్నారు. రాత పరీక్ష, మౌఖిక పరీక్షల (ఇంటర్వ్యూ) ఆధారంగా అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా జరగనుంది. విద్యార్హతలు, రోస్టర్ విధానం, వయోపరిమితి వంటి పూర్తి వివరాలను రాబోయే నోటిఫికేషన్‌లో పొందుపరచనున్నారు. మరోవైపు, గత రెండేళ్ల వ్యవధిలో విశ్వవిద్యాలయంలో ఖాళీ అయిన మరో 108 పోస్టుల భర్తీకి కూడా రంగం సిద్ధమవుతోంది. వీటికి సంబంధించి త్వరలోనే విడిగా మరొక నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. విశ్వవిద్యాలయంలోని మొత్తం 225 పోస్టులను (117 బ్యాక్‌లాగ్ ఖాళీలు + 108 రెగ్యులర్ ఖాళీలు) భర్తీ చేయాలని వర్సిటీ పాలక మండలి (బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్) గతంలోనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. అందులో భాగంగా మొదటి విడతగా 117 బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి సర్కార్ ఆమోదం తెలిపింది. నోటిఫికేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలు, అర్హతలు, దరఖాస్తు గడువు తదితర సమాచారం త్వరలోనే విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. ఈ నియామకాలతో వెటర్నరీ వర్సిటీలో బోధనా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని అధికారులు భావిస్తున్నారు.

అంతరిక్షంలో ఔషధాల తయారీ దిశగా భారత్ ముందడుగు



ఢిల్లీ: భారతదేశం తన విస్తరిస్తున్న అంతరిక్ష సాంకేతిక సామర్థ్యాలను ఫార్మా రంగంతో అనుసంధానించి, సరికొత్త ఔషధాల ఆవిష్కరణకు మార్గం సుగమం చేస్తోంది. అంతరిక్షంలోని మైక్రోగ్రావిటీ (భార రహిత స్థితి) వాతావరణాన్ని వినియోగించుకుని నెక్స్ట్ జనరేషన్ మందులను ఎలా అభివృద్ధి చేయవచ్చనే అంశంపై భారత శాస్త్రవేత్తలు, బయోటెక్నాలజీ కంపెనీలు, స్టార్టప్‌లు ముమ్మరంగా దృష్టి సారిస్తున్నాయి. ఇటీవల నవంబర్ 19న ముగిసిన బెంగళూరు టెక్ సమ్మిట్‌లో అంతరిక్షంలో ఔషధాల తయారీ, ప్రయోగాల నిర్వహణపై కీలక చర్చ జరిగింది. భవిష్యత్తులో దేశం నిర్మించనున్న అంతరిక్ష మౌలిక సదుపాయాలు బయోటెక్నాలజీ పరిశోధనలకు ఎలా ఉపయోగపడతాయనే విషయాన్ని పరిశోధకులు, విధాన రూపకర్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు విస్తృతంగా పరిశీలించారు. ప్రపంచవ్యాప్తంగా సరసమైన ధరలకే నాణ్యమైన మందులు, టీకాలను సరఫరా చేస్తూ 'ప్రపంచ ఫార్మసీ'గా గుర్తింపు పొందిన భారత్, ఇప్పుడు తన ఔషధ తయారీ శక్తిని అంతరిక్ష ప్రయోగాలతో కలపాలని భావిస్తోంది. భూమిపై గురుత్వాకర్షణ శక్తి కారణంగా ప్రోటీన్ క్రిస్టల్స్ ఏర్పడే తీరుపై ప్రభావం పడుతుంది. అదే అంతరిక్షంలోని దాదాపు భార రహిత వాతావరణంలో ఈ క్రిస్టల్స్ అత్యంత సమతుల్యంగా పెరుగుతాయి. దీనివల్ల ప్రోటీన్ల నిర్మాణాన్ని శాస్త్రవేత్తలు లోతుగా అధ్యయనం చేయడానికి వీలవుతుంది. ఈ పరిశీలనలు ఔషధ సూత్రీకరణలను మెరుగుపరచడమే కాకుండా, కొత్త చికిత్సా పద్ధతుల అభివృద్ధిని వేగవంతం చేస్తాయని నిపుణులు వివరిస్తున్నారు. ప్రముఖ బయోఫార్మాస్యూటికల్ సంస్థ బయోకాన్ కూడా అంతరిక్ష ఆధారిత పరిశోధనలపై ఎంతో ఆసక్తి చూపిస్తోంది. స్పేస్ టెక్నాలజీల ద్వారా అణు నిర్మాణాలను మార్చవచ్చని, తద్వారా కొత్త మేధో సంపత్తి (ఐపీ), సరికొత్త అణువులు, మెరుగైన సామర్థ్యం కలిగిన ఔషధాలను రూపొందించవచ్చని బయోకాన్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్-షా పేర్కొన్నారు. ప్రస్తుతం సేవలందిస్తున్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) కాలపరిమితి 2030 నాటికి ముగిసే అవకాశం ఉండటంతో, ప్రపంచవ్యాప్తంగా ప్రైవేట్, ప్రభుత్వ సంస్థలు వాణిజ్య అంతరిక్ష ప్రయోగశాలల ఏర్పాటుపై దృష్టి పెట్టాయి. ఈ నేపథ్యంలో భారత్ 2035 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్న 'భారతీయ అంతరిక్ష కేంద్రం' అంతర్జాతీయ బయోటెక్నాలజీ, ఫార్మా పరిశోధనలకు ప్రధాన కేంద్రంగా మారే అవకాశాలు ఉన్నాయి. అయితే శాశ్వత అంతరిక్ష కేంద్రం అందుబాటులోకి వచ్చేలోపే మైక్రోగ్రావిటీ ప్రయోగాలను ప్రారంభించవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

అంతరిక్షంలో ఔషధాల తయారీ దిశగా భారత్ ముందడుగు

ఢిల్లీ: భారతదేశం తన విస్తరిస్తున్న అంతరిక్ష సాంకేతిక సామర్థ్యాలను ఫార్మా రంగంతో అనుసంధానించి, సరికొత్త ఔషధాల ఆవిష్కరణకు మార్గం సుగమం చేస్తోంది. అంతరిక్షంలోని మైక్రోగ్రావిటీ (భార రహిత స్థితి) వాతావరణాన్ని వినియోగించుకుని నెక్స్ట్ జనరేషన్ మందులను ఎలా అభివృద్ధి చేయవచ్చనే అంశంపై భారత శాస్త్రవేత్తలు, బయోటెక్నాలజీ కంపెనీలు, స్టార్టప్‌లు ముమ్మరంగా దృష్టి సారిస్తున్నాయి. ఇటీవల నవంబర్ 19న ముగిసిన బెంగళూరు టెక్ సమ్మిట్‌లో అంతరిక్షంలో ఔషధాల తయారీ, ప్రయోగాల నిర్వహణపై కీలక చర్చ జరిగింది. భవిష్యత్తులో దేశం నిర్మించనున్న అంతరిక్ష మౌలిక సదుపాయాలు బయోటెక్నాలజీ పరిశోధనలకు ఎలా ఉపయోగపడతాయనే విషయాన్ని పరిశోధకులు, విధాన రూపకర్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు విస్తృతంగా పరిశీలించారు. ప్రపంచవ్యాప్తంగా సరసమైన ధరలకే నాణ్యమైన మందులు, టీకాలను సరఫరా చేస్తూ 'ప్రపంచ ఫార్మసీ'గా గుర్తింపు పొందిన భారత్, ఇప్పుడు తన ఔషధ తయారీ శక్తిని అంతరిక్ష ప్రయోగాలతో కలపాలని భావిస్తోంది. భూమిపై గురుత్వాకర్షణ శక్తి కారణంగా ప్రోటీన్ క్రిస్టల్స్ ఏర్పడే తీరుపై ప్రభావం పడుతుంది. అదే అంతరిక్షంలోని దాదాపు భార రహిత వాతావరణంలో ఈ క్రిస్టల్స్ అత్యంత సమతుల్యంగా పెరుగుతాయి. దీనివల్ల ప్రోటీన్ల నిర్మాణాన్ని శాస్త్రవేత్తలు లోతుగా అధ్యయనం చేయడానికి వీలవుతుంది. ఈ పరిశీలనలు ఔషధ సూత్రీకరణలను మెరుగుపరచడమే కాకుండా, కొత్త చికిత్సా పద్ధతుల అభివృద్ధిని వేగవంతం చేస్తాయని నిపుణులు వివరిస్తున్నారు. ప్రముఖ బయోఫార్మాస్యూటికల్ సంస్థ బయోకాన్ కూడా అంతరిక్ష ఆధారిత పరిశోధనలపై ఎంతో ఆసక్తి చూపిస్తోంది. స్పేస్ టెక్నాలజీల ద్వారా అణు నిర్మాణాలను మార్చవచ్చని, తద్వారా కొత్త మేధో సంపత్తి (ఐపీ), సరికొత్త అణువులు, మెరుగైన సామర్థ్యం కలిగిన ఔషధాలను రూపొందించవచ్చని బయోకాన్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్-షా పేర్కొన్నారు. ప్రస్తుతం సేవలందిస్తున్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) కాలపరిమితి 2030 నాటికి ముగిసే అవకాశం ఉండటంతో, ప్రపంచవ్యాప్తంగా ప్రైవేట్, ప్రభుత్వ సంస్థలు వాణిజ్య అంతరిక్ష ప్రయోగశాలల ఏర్పాటుపై దృష్టి పెట్టాయి. ఈ నేపథ్యంలో భారత్ 2035 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్న 'భారతీయ అంతరిక్ష కేంద్రం' అంతర్జాతీయ బయోటెక్నాలజీ, ఫార్మా పరిశోధనలకు ప్రధాన కేంద్రంగా మారే అవకాశాలు ఉన్నాయి. అయితే శాశ్వత అంతరిక్ష కేంద్రం అందుబాటులోకి వచ్చేలోపే మైక్రోగ్రావిటీ ప్రయోగాలను ప్రారంభించవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

జర్మనీలో నైపుణ్యం కలిగిన కార్మికులను ఎంత గౌరవిస్తారో నాకు తెలుసు: నారా లోకేశ్

అమరావతి: ఐఐటీ విద్యార్థులతో సమానంగా ఐటీఐ (ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్) విద్యార్థులకూ సమాజంలో తగిన గుర్తింపు, గౌరవం దక్కాలని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా చేసిన పోస్టుకు లోకేశ్ స్పందిస్తూ, ఈ ముఖ్యమైన విషయాన్ని లేవనెత్తినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) శకంలో సాంకేతిక నైపుణ్యం కలిగిన ఫ్యాక్టరీ వర్క్‌ఫోర్స్‌కు ఉద్యోగావకాశాలు, ప్రాధాన్యత భారీగా పెరుగుతాయని లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన తన గత అనుభవాలను గుర్తుచేసుకుంటూ సోషల్ మీడియాలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. "నేను యువకుడిగా ఉన్నప్పుడు జర్మనీలోని ఆటోమొబైల్ ఫ్యాక్టరీలలో ఇంటర్న్‌షిప్ చేశాను. అక్కడ నైపుణ్యం కలిగిన కార్మికులను ఎంతగా గౌరవిస్తారో నేను స్వయంగా చూశాను. ఆ నైపుణ్యాలకు ఇచ్చే గౌరవమే జర్మనీ ప్రపంచంలోనే అత్యుత్తమ తయారీ రంగ కేంద్రంగా ఎదగడానికి ప్రధాన కారణమైంది. మన దేశంలో కూడా ఐటీఐలపై ఉన్న చిన్నచూపును తొలగించి, నైపుణ్యంతో కూడిన పనులపై గౌరవమర్యాదలు తిరిగి తీసుకురావాల్సిన అవసరం ఉంది" అని లోకేశ్ వివరించారు. రాబోయే రోజుల్లో తయారీ, పారిశ్రామిక రంగాలలో సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరుల అవసరం గణనీయంగా పెరుగుతుందని ఆయన తెలిపారు. సాధారణ విద్యా కోర్సులతో సమానంగా వృత్తి విద్యా కోర్సులకు కూడా అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఐటీఐ విద్యార్థుల పట్ల సమాజంలో సానుకూల దృక్పథం ఏర్పడినప్పుడే వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, తమ వృత్తి పట్ల వారు మరింత గర్వపడే వాతావరణం ఏర్పడుతుందని లోకేశ్ అభిప్రాయపడ్డారు.

పంచాయతీ ఎన్నికల్లో పంతాలకు పోవద్దు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గ్రామాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రాబోయే పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాలను విస్తృతంగా ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ నేతలు, మంత్రులకు దిశానిర్దేశం చేశారు. పార్టీ ముఖ్యనేతలు, మంత్రులతో తాజాగా టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇటీవల వెలువడిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు, త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల సన్నద్ధత, ఏకగ్రీవాల ఆవశ్యకత తదితర అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. టెలీకాన్ఫరెన్స్ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఇటీవల పార్టీ గుర్తులపై జరిగిన మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఫలితాలు కూటమి ప్రభుత్వం చేపట్టిన రెండున్నరేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన స్పష్టమైన ఆమోదమని పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల్లోనూ ప్రజలు కూటమికి సంపూర్ణ మద్దతు ప్రకటించారని, ఈ ఏకపక్ష ప్రజాభిప్రాయాన్ని ప్రతిపక్ష వైసీపీ జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారం చేస్తోందని ఆయన విమర్శించారు. పార్టీ ప్రాతిపదికన జరిగిన పోరు ముగిసిందని, ఇక గ్రామాల్లో అభివృద్ధి ధ్యేయంగా జరిగే పంచాయతీ ఎన్నికల్లోనూ అదే విజయ స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. పంచాయతీలు పార్టీ గుర్తులతో సంబంధం లేకుండా జరుగుతాయని, కాబట్టి అక్కడ రాజకీయ ఘర్షణలకు తావులేకుండా ఏకగ్రీవాలు జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి సూచించారు. గ్రామాలు ఏకగ్రీవమైతే ప్రభుత్వం అందించే ప్రత్యేక ఆర్థిక నజరానాలు అభివృద్ధి పనులకు ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు. గతంలో కనీస నజరానా రూ.5 లక్షలుగా ఉంటే దానిని ఇప్పుడు రూ.15 లక్షలకు, గరిష్ఠ నజరానాను రూ.20 లక్షల నుంచి రూ.50 లక్షలకు పెంచిన విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆదేశించారు. 5 వేల లోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ.15 లక్షలు, 5 వేల నుంచి 10 వేల మధ్య జనాభా ఉంటే రూ.25 లక్షలు, 10 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న పంచాయతీలకు రూ.50 లక్షల ప్రోత్సాహకం అందుతుందని ఆయన గుర్తుచేశారు. గ్రామ స్థాయిలో పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నాయకులు తీవ్ర పట్టుదలతో ఉంటారని, అటువంటి చోట్ల నేతలతో సంప్రదింపులు జరపాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. నాయకుల మధ్య పంతాలు, వ్యక్తిగత పట్టింపులకు తావులేకుండా ఐక్యతను ప్రదర్శించాలని సూచించారు. జడ్పీ ఎన్నికల ఫలితాల అనంతరం ప్రత్యర్థి పార్టీ పోటీ చేసేందుకు పెద్దగా ఆసక్తి చూపడం లేదని పేర్కొన్న సీఎం, అదే సమయంలో తమ పార్టీలోని నేతలే రెండు వర్గాలుగా విడిపోయి పోటీపడే పరిస్థితి రాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు స్థానిక నాయకులను సమన్వయం చేసుకుంటూ, గ్రామాల సమగ్ర వికాసానికి ఏకగ్రీవాలే మార్గమని ప్రజలను ఒప్పించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

పంచాయతీ ఎన్నికల్లో జనసేన శ్రేణులకు పూర్తి స్వేచ్ఛ..
ఎవరైనా పోటీ చేయవచ్చు: పవన్ కల్యాణ్ ప్రకటన

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే జనసేన పార్టీ శ్రేణులకు ఆ పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ పూర్తి స్వేచ్ఛనిచ్చారు. పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు ఎవరైనా ఎలాంటి రాజకీయపరమైన అడ్డంకులు లేకుండా స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసి ఎన్నికల బరిలో నిలవవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుకొచ్చే జనసేన శ్రేణులను పార్టీలోని నాయకులు ఎవరూ అడ్డుకోకూడదని పవన్ కల్యాణ్ కరాఖండిగా ఆదేశాలు జారీ చేశారు. స్థానిక స్థాయిలో ప్రజాసేవ చేయాలనే ఆసక్తి, ప్రజల మద్దతు ఉన్న ప్రతి ఒక్కరికీ అవకాశం దక్కాలన్నదే తమ విధానమని పేర్కొన్నారు. మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల తరహాలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి స్థానాల పంపకాలు (సీట్ల సర్దుబాటు) ఉండవని పవన్ కల్యాణ్ తేల్చిచెప్పారు. పంచాయతీ ఎన్నికలు రాజకీయ పార్టీలకు అతీతంగా, స్థానిక సంస్థలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో జరిగే ఎన్నికలని ఆయన గుర్తుచేశారు. ఈ క్రమంలో పోటీ చేయాలనుకునే ప్రతి పౌరుడికి నామినేషన్ దాఖలు చేసే పూర్తి హక్కు ఉంటుందన్నారు. జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తుందని, రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తి స్వేచ్ఛాపూరిత వాతావరణంలో, నిష్పక్షపాతంగా జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడేందుకు పార్టీ శ్రేణులు బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని సూచించారు.

హైదరాబాద్‌లో ఏఎస్‌బీఎల్ 'లెగసీ' సరికొత్త రికార్డు..
తొలిరోజే రూ. 800 కోట్ల విక్రయాలు

హైదరాబాద్: హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ ఏఎస్‌బీఎల్ (ఊడూ) రియల్టీ మార్కెట్‌లో సరికొత్త రికార్డు సృష్టించింది. సెంట్రల్ హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ 'ఏఎస్‌బీఎల్ లెగసీ' ప్రారంభించిన తొలిరోజే ఏకంగా రూ. 800 కోట్ల విలువైన విక్రయాలు నమోదు చేసింది. కంపెనీ వెల్లడించిన వివరాల ప్రకారం.. సుమారు 7.97 ఎకరాల విస్తీర్ణంలో ఈ మెగా ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. ఇందులో గ్రౌండ్ లెవల్ నుంచి 50 అంతస్తుల ఎత్తుతో మూడు భారీ రెసిడెన్షియల్ టవర్లను అభివృద్ధి చేయనున్నారు. నగర నడిబొడ్డున విస్తారమైన గేటెడ్ కమ్యూనిటీలో ఇళ్లను కోరుకునే కొనుగోలుదారుల కోసం 3, 4 బీహెచ్‌కే అపార్ట్‌మెంట్లను అందుబాటులోకి తెచ్చారు. ఈ ఫ్లాట్ల పరిమాణం 1,970 నుంచి 3,015 చదరపు అడుగుల వరకు ఉండగా, ధరలు రూ. 1.99 కోట్ల నుంచి ప్రారంభమవుతున్నాయి. ఈ ప్రాజెక్ట్‌లో 73.25 శాతం స్థలాన్ని ఓపెన్ స్పేస్‌గా కేటాయించారు. అలాగే 74,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ క్లబ్‌హౌస్, 50కి పైగా ఆధునిక జీవనశైలి వసతులను ఏర్పాటు చేస్తున్నారు. ఫిట్‌నెస్, వినోదం కోసం మొత్తం 1.70 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని కేటాయించారు. కొనుగోలుదారులపై నిర్మాణ సమయంలో ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు 'స్లాట్ అప్పగించే వరకు జీరో ఈఎంఐ' ఫైనాన్సింగ్ ఆఫర్‌ను కూడా సంస్థ ప్రవేశపెట్టింది. ప్రాజెక్ట్ ప్రారంభం సందర్భంగా ఏఎస్‌బీఎల్ వ్యవస్థాపకుడు, సీఈవో అజితేష్ కోరుపోలు మాట్లాడుతూ, సెంట్రల్ హైదరాబాద్‌లో నివాసాలకు డిమాండ్ ఎప్పుడూ ఉంటుందని అన్నారు. సరైన గేటెడ్ కమ్యూనిటీని నిర్మించడానికి తగినంత పెద్ద భూమి దొరకకపోవడమే ఇప్పటివరకు ఇక్కడ ప్రధాన సమస్యగా ఉండేదని, ఆ లోటును తమ ప్రాజెక్ట్ భర్తీ చేస్తుందని వివరించారు. నగర శివారు ప్రాంతాలకు వెళ్లకుండా, ప్రధాన నగరంలోనే ఆధునిక వసతులు కోరుకునే వారికి 'ఏఎస్‌బీఎల్ లెగసీ' చక్కటి ఎంపికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఏపీలో మూడు కొత్త రైల్వే లైన్లు..
శ్రీశైలం, ఏజెన్సీ ప్రాంతాలకు రైలు మార్గం!

అమరావతి: ఏపీలో రైల్వే నెట్‌వర్క్‌ను మరింత పటిష్టం చేసే దిశగా కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో మూడు అత్యంత ముఖ్యమైన కొత్త రైల్వే మార్గాల నిర్మాణానికి దక్షిణ కోస్తా రైల్వే జోన్ అధికారులు రైల్వే బోర్డుకు ప్రతిపాదనలు పంపారు. మార్కాపురం--శ్రీశైలం--సికింద్రాబాద్, రాజంపేట--నెల్లూరు, సామర్లకోట--చింతూరు మార్గాల్లో ఈ కొత్త లైన్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఈ ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం కూడా తన మద్దతు తెలుపుతూ రైల్వే శాఖకు లేఖలు రాసింది. ఈ ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తే, ఫైనల్ లొకేషన్ సర్వే (ఎఫ్ఎల్ఎస్), సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపొందించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు.

గిరిజన ప్రాంతాలకు, మూడు రాష్ట్రాలకు ప్రయోజనం

సామర్లకోట నుంచి జగ్గంపేట, రంపచోడవరం, మారేడుమిల్లి మీదుగా చింతూరు వరకు సుమారు 150 కిలోమీటర్ల మేర కొత్త లైన్ నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ మార్గం పూర్తయితే ఇప్పటివరకు రైలు సౌకర్యం లేని ఏజెన్సీ ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీ లభిస్తుంది. ఇప్పటికే ఒడిశాలోని మల్కన్‌గిరి నుంచి చింతూరు మీదుగా తెలంగాణలోని భద్రాచలం వరకు 173 కిలోమీటర్ల లైన్‌కు ఆమోదం లభించింది. ఈ రెండు మార్గాలు అనుసంధానమైతే ఏపీ, ఒడిశా, తెలంగాణ మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయి. ముఖ్యంగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ నుంచి కాకినాడ పోర్టుకు బొగ్గు, ఇనుప ఖనిజం రవాణా సులభతరం అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

శ్రీశైలానికి ప్రత్యక్ష రైలు మార్గం

మరో కీలక ప్రతిపాదన మార్కాపురం నుంచి శ్రీశైలం మీదుగా సికింద్రాబాద్ వరకు సుమారు 290 కిలోమీటర్ల రైల్వే లైన్. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీశైలానికి ప్రస్తుతం నేరుగా రైలు సౌకర్యం

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ తెంబెళ్లి

ఆపదలో ఆపద్బాంధవులుగా నిలిచిన నల్లగొండ జిల్లా పోలీసులు

-- బావిలో పడిన వ్యక్తిని సురక్షితంగా కాపాడిన టు టౌన్ పోలీసులు.

పోలీసుల సమయస్ఫూర్తి, చాకచక్యంతో తప్పిన ప్రాణాపాయం -- స్థానికుల ప్రశంసలు.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్ : నల్లగొండ పట్టణంలోని సతీష్ నగర్‌లో ప్రమాదవశాత్తు ఇంటి ఆవరణలో ఉన్న బావిలో పడి ప్రాణాపాయ స్థితిలో చిక్కుకున్న 38 ఏళ్ల రాసమల్ల రంజిత్ కుమార్‌ను నల్లగొండ టూ టౌన్ పోలీసులు సురక్షితంగా బయటకు తీసి ప్రాణాలు కాపాడారు.వివరాల్లోకి వెళితే.. సతీష్ నగర్‌కు చెందిన రాసమల్ల రంజిత్ కుమార్ ప్రమాదవశాత్తు ఇంటి బావిలో పడిపోయాడు. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే అతడిని బయటకు తీసేందుకు ప్రయత్నించినప్పటికీ, బావి లోతుగా ఉండటంతో వారి ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో వెంటనే నల్లగొండ టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే టూ టౌన్ ఎస్ఐ సైదాబాబు ఏమాత్రం ఆలస్యం చేయకుండా పోలీస్ సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని పరిశీలించి, బావిలో చిక్కుకున్న వ్యక్తిని రక్షించేందుకు తక్షణమే రెస్క్యూ చర్యలు చేపట్టారు. తాడు సహాయంతో ఎంతో చాకచక్యంగా, సమన్వయంతో బావిలోకి చిక్కుకున్న రంజిత్ కుమార్‌ను సురక్షితంగా బయటకు తీశారు.పోలీసులు సమయస్ఫూర్తితో స్పందించి తక్షణమే సహాయక చర్యలు చేపట్టడంతో ఒక నిండు ప్రాణం కాపాడబడింది.ఆపద సమయంలో పోలీసులు చూపిన ధైర్యసాహసాలు, మానవత్వం, సేవాభావాన్ని స్థానికులు అభినందించారు.ఈ రెస్క్యూ ఆపరేషన్‌లో చురుకుగా పాల్గొని వ్యక్తిని సురక్షితంగా బయటకు తీసేందుకు కృషి చేసిన టూ టౌన్ ఎస్ఐ సైదాబాబు, పోలీస్ సిబ్బంది ఎం.ఏ. ఫారూఖ్, బాలకోటి స్వామిలను జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ప్రత్యేకంగా ప్రశంసించారు.ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే పోలీసుల ప్రధాన కర్తవ్యమని ఈ ఘటన మరోసారి నిరూపించింది. ఆపదలో దేవుడిలా వచ్చి ప్రాణాలు కాపాడిన పోలీసుల సేవలను స్థానికులు కొనియాడారు.

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో పోలియో చుక్కలు

వార్డుల వారీగా ప్రత్యేక బూత్‌ల ఏర్పాటు

చిన్నారులకు చుక్కల మందు వేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు

నేడు, రేపు ఇంటింటి సర్వే నిర్వహణ



ఇబ్రహీంపట్నం, నవంబర్ 22 (లోకల్ గైడ్) : రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ప్రత్యేక పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా నేడు (ఆదివారం) ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం ఉత్సాహంగా ప్రారంభమైంది. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రధాన కూడళ్ల వద్ద వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బూత్‌లను ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు చిన్నారులను కేంద్రాలకు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించారు. మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్, వార్డు కౌన్సిలర్లు మరియు స్థానిక వైద్యాధికారులు పలు బూత్‌లను సందర్శించి చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బస్టాండ్ మరియు రద్దీ ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం మొబైల్ బృందాలను అందుబాటులో ఉంచారు.

రేపు, ఎల్లుండి ఇంటింటి సర్వే

నేడు బూత్‌లకు రాలేకపోయిన చిన్నారుల కోసం నవంబర్ 23, 24 తేదీల్లో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది మున్సిపాలిటీలోని ప్రతి ఇంటికీ తిరిగి పోలియో చుక్కలు వేయనున్నారని వైద్యాధికారులు తెలిపారు. 100 శాతం లక్ష్యాన్ని చేరుకునేందుకు మున్సిపల్ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు సమన్వయంతో పనిచేస్తున్నారు.

హఫీజ్‌పేట్‌లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన..

బోయిని అనూష మహేష్ యాదవ్

చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలి..

ఆరోగ్య సిబ్బందికి ఆహారం, మంచినీటి సదుపాయం



సైబరాబాద్, నవంబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో 2026 నవంబర్ 22 న నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా హఫీజ్‌పేట్ డివిజన్‌లోని నీ వార్డు కార్యాలయంలో ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని బీజేపీ హఫీజ్‌పేట్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ పరిసర ప్రాంతాల్లోని తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పోలియో రహిత తెలంగాణ, పోలియో రహిత భారతదేశ నిర్మాణానికి సహకరించాలని కోరారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సేవలందిస్తున్న ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్ల కృషిని ఆమె అభినందించారు. ఉదయం నుంచి వివిధ కేంద్రాల్లో నిర్విరామంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రోత్సాహకంగా ఉమ్మడి హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని అన్ని పల్స్ పోలియో కేంద్రాలకు ఆహారం, మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేసి అందజేశారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం చేపట్టే ఇలాంటి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, మనోజ్ యాదవ్, రామారావు, అఖిల్ యాదవ్, లక్ష్మణ్, నాగేందర్, సతీష్ తదితరులతో పాటు వాలంటీర్లు పాల్గొన్నారు.

సైబరాబాద్‌లో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్.. 288 మందిపై కేసులు

-మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

ట్రాఫిక్ ఏడీసీపి జి. నరేందర్

సైబరాబాద్, నవంబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 288 మందిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసినట్లు సైబరాబాద్ ట్రాఫిక్ ఏడీసీపి (అడ్మిన్) జి.నరేందర్ తెలిపారు. ఈ డ్రైవ్‌లో 241 మంది ద్విచక్ర వాహనదారులు, 12 మంది ఆటో డ్రైవర్లు, 34 మంది కార్ల డ్రైవర్లు, ఒక హెవీ వాహన డ్రైవర్ పట్టుబడ్డారు. బ్లడ్ ఆల్కహాల్ కాన్సంట్రేషన్ (బీఏసీ) స్థాయిల ఆధారంగా 231 మందిలో 36 నుంచి 200 ఎంజీ/100 ఎంఎల్, 37 మందిలో 201 నుంచి 300 ఎంజీ/100 ఎంఎల్, 20 మందిలో 301 నుంచి 550 ఎంజీ/100 ఎంఎల్ వరకు ఆల్కహాల్ ఉన్నట్లు పరీక్షల్లో వెల్లడైంది. పట్టుబడిన వారందరినీ చట్టపరమైన చర్యల్లో భాగంగా కోర్టుకు హాజరుపరచనున్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం తీవ్రమైన నేరమని పోలీసులు హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)-2023లోని సెక్షన్ 105 కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ సెక్షన్ ప్రకారం గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, నవంబర్ 16 నుంచి 21 వరకు గత వారంలో 218 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. ఈ కేసుల్లో 218 మందికి జరిమానాలు విధించినట్లు ట్రాఫిక్ పోలీసు అధికారులు వెల్లడించారు. వాహనదారులు మద్యం సేవించి డ్రైవింగ్ చేయకుండా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

ఒకే టికెట్‌తో మూడు ఆకర్షణలు..

పీపుల్స్ ప్లాజాలో వింటర్ ఉత్సవ్ మేళా సందడి!

ఈజిప్ట్ థీమ్‌తో ప్రత్యేక ప్రదర్శన.. లైవ్ సర్కస్, 16 అమ్యూజ్‌మెంట్ రైడ్స్ ప్రధాన ఆకర్షణలు

200కు పైగా స్టాళ్లు.. కుటుంబ సమేతంగా సందర్శకులకు వినోదం, షాపింగ్, రుచికరమైన ఆహారం

వినోద కార్యక్రమాలను ఆస్వాదించి శీతాకాల సెలవులను ఆనందంగా గడపాలని నిర్వాహకులు సయ్యద్ మోయిన్ అలీ, రఫీక్ బేగ్ కోరారు.



కుత్బుల్లాపూర్ నవంబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి) : శీతాకాలాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలోని నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన వింటర్ ఉత్సవ్ మేళా--2026 సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. నిర్వాహకుడు సయ్యద్ మోయిన్ అలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ భారీ ఎగ్జిబిషన్‌లో ఈజిప్ట్ థీమ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రాచీన ఈజిప్ట్ నిర్మాణ శైలిని ప్రతిబింబించేలా రూపొందించిన కట్టడాలు, ప్రత్యేక అలంకరణలు, ఆకర్షణీయమైన లైటింగ్ ఏర్పాట్లు సందర్శకులకు సరికొత్తఅనుభూతినిఅందిస్తున్నాయి.ఈ మేళాలో ఒకే టికెట్‌తో మూడు ప్రధాన ఆకర్షణలను ఆస్వాదించే అవకాశం కల్పించడం ప్రత్యేకతగా నిలుస్తోంది. ఈజిప్షియన్ వరల్డ్ ప్రదర్శన, లైవ్ సర్కస్ షో, వివిధ వినోద ప్రదర్శనలను సందర్శకులు ఒకే టికెట్‌పై వీక్షించవచ్చు. అంతర్జాతీయ స్థాయి సర్కస్ ప్రదర్శనలు చిన్నారులతో పాటు పెద్దలను సైతం అలరిస్తున్నాయి.చిన్నారులు, యువత, పెద్దలు ఉత్సాహంగా గడిపేందుకు మొత్తం 16 అమ్యూజ్‌మెంట్ రైడ్స్‌ను ఏర్పాటు చేశారు. వీటితో పాటు 200కు పైగా స్టాళ్లలో వివిధ రకాల వస్తువులు, గృహోపకరణాలు, ఫ్యాషన్ ఉత్పత్తులు, షాపింగ్ వస్తువులను అందుబాటులో ఉంచారు. ప్రత్యేక ఆహార విభాగంలో వెజ్, నాన్‌వెజ్ వంటకాలు, ఐస్‌క్రీములు, కూల్‌డ్రింక్స్, క్యాండీ తదితర రుచికరమైన పదార్థాలు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి.టికెట్ వివరాలు: ఒకే టికెట్‌తో ఎగ్జిబిషన్‌లోని ప్రధాన ఆకర్షణలు, సర్కస్ ప్రదర్శనలను వీక్షించే అవకాశం ఉంది. మూడు సంవత్సరాలు పైబడిన పిల్లలకు పూర్తి టికెట్ వర్తిస్తుంది. టికెట్ ధర రూ.150గా నిర్వాహకులు ప్రకటించారు.ఈ వింటర్ ఉత్సవ్ మేళా ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు సందర్శకులకు అందుబాటులో ఉంటుంది. 2027 జనవరి చివరి వరకు మేళా కొనసాగనుంది. నగరవాసులు తమ పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా పీపుల్స్ ప్లాజాను సందర్శించి, ఈజిప్ట్ ప్రపంచాన్ని తిలకించడంతో పాటు సర్కస్ షోలు, వినోద కార్యక్రమాలను ఆస్వాదించి శీతాకాల సెలవులను ఆనందంగా గడపాలని నిర్వాహకులు సయ్యద్ మోయిన్ అలీ, రఫీక్ బేగ్ కోరారు.వివరాలకు: 86868 64772

తలసేమియా, సికిల్ సెల్ బాధిత చిన్నారులకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత పెన్షన్ మంజూరు

ఎమ్మెల్యే నాయిని, ఎంపీ డా. కడియం కావ్య చేతుల మీదుగా పత్రాల పంపిణీ





హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్22(లోకల్ గైడ్ న్యూస్) : పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం -- జూనియర్, యూత్ రెడ్‌క్రాస్ ప్రత్యేక సభ్యత్వ నమోదు పోస్టర్ ఆవిష్కరణ. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన చేయూత పెన్షన్ పత్రాల పంపిణీ, జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం, జూనియర్ మరియు యూత్ రెడ్‌క్రాస్ ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాలు ఆదివారం రెడ్‌క్రాస్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్యాట్రన్ నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య పాల్గొన్నారు. తొలుత రెడ్‌క్రాస్ పాలకవర్గ సభ్యులు ముఖ్య అతిథులకు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా తలసేమియా, సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ డా. కడియం కావ్య సంయుక్తంగా ప్రభుత్వం మంజూరు చేసిన చేయూత పెన్షన్ పత్రాలను అందజేశారు. అనంతరం జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో జూనియర్ మరియు యూత్ రెడ్‌క్రాస్ సభ్యత్వ నమోదును ప్రోత్సహించే ప్రత్యేక కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...

తలసేమియా చిన్నారులకు నెలవారీ పెన్షన్ మంజూరు చేయాలని హనుమకొండ జిల్లా రెడ్‌క్రాస్ ద్వారా గతంలో పలుమార్లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, దీనిపై సానుకూలంగా స్పందించి రాష్ట్రవ్యాప్తంగా తలసేమియా బాధిత చిన్నారులకు నెలకు రూ.4,000 పెన్షన్ మంజూరు చేయడం అభినందనీయమన్నారు. ఈ గొప్ప నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.హనుమకొండ రెడ్‌క్రాస్ తలసేమియా కేంద్రంలో అనేక సంవత్సరాలుగా ఎంతోమంది చిన్నారులకు రక్త మార్పిడి సేవలు అందిస్తున్నారని, రక్తదాన శిబిరాల నిర్వహణ, ప్రకృతి వైపరీత్యాల సమయంలో బాధితులకు సహాయం వంటి అనేక సేవా కార్యక్రమాల్లో రెడ్‌క్రాస్ ముందుంటుందని ప్రశంసించారు. హనుమకొండ రెడ్‌క్రాస్ సేవలు తన నియోజకవర్గానికి గర్వకారణమని, సంస్థ చేస్తున్న సేవలను ఎన్నటికీ మరువలేనని పేర్కొంటూ రెడ్‌క్రాస్ పాలకవర్గాన్ని ప్రత్యేకంగా అభినందించారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన జిల్లాల్లో నవంబర్ 22 నుంచి 24వ తేదీ వరకు మూడు రోజుల పాటు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో ఎంపికైన ఐదు జిల్లాల్లో హనుమకొండ జిల్లా కూడా ఉండటం సంతోషకరమన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు.వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ... హనుమకొండ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తకేంద్రం, తలసేమియా కేంద్రం, జనరిక్ మెడికల్ షాప్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ విభాగాల్లో రాష్ట్రస్థాయిలో హనుమకొండ రెడ్‌క్రాస్ ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు సేవలందించడంలో రెడ్‌క్రాస్ ఎల్లప్పుడూ ముందుంటుందని, సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

రెడ్‌క్రాస్ పాలకవర్గం మాట్లాడుతూ...

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు చైర్మన్ ఎం. దాన కిషోర్ సూచనల మేరకు జిల్లాలో జూనియర్, యూత్ రెడ్‌క్రాస్ ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమ పోస్టర్ ను విడుదల చేశామని తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగస్వాములై సభ్యత్వం పొందాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుంచే సమాజ సేవ, పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకం, రక్తదానంపై అవగాహన కల్పిస్తూ సేవాభావాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని వివరించారు. యువతను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేసి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమం అనంతరం తలసేమియా బాధిత చిన్నారులకు రెడ్‌క్రాస్ పాలకవర్గం పండ్లు పంపిణీ చేసింది.ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎ. అప్పయ్య, ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ అధ్యక్షురాలు ఓరుగంటి లైలా, రేష్మ, పూర్ణిమ రెడ్డి, తలసేమియా బాధిత చిన్నారులు, వారి తల్లిదండ్రులు, రెడ్‌క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

ఒకే కుటుంబానికి చెందిన నలుగురి దుర్మరణం

ఆటోను ఢీకొట్టిన లారీ; మృతుల్లో ముగ్గురు మహిళలు, ఆటో డ్రైవర్

బుగ్గ రామేశ్వరం సమీపంలోని మూలమలుపు వద్ద విషాదం



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : వికారాబాద్: జిల్లాలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆటోను లారీ బలంగా ఢీకొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు. వివరాలలోకి వెళితే.. వికారాబాద్ మండలం పెండ్లిమడుగు గ్రామానికి చెందిన ఒకే కుటుంబ సభ్యులు ఆటోలో కేరెల్లి గ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యలో బుగ్గ రామేశ్వరం సమీపంలోని ప్రమాదకర మూలమలుపు వద్దకు రాగానే, ఎదురుగా వస్తున్న లారీ వీరు ప్రయాణిస్తున్న ఆటోను వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద ధాటికి ఆటో నుజ్జునుజ్జయింది. ఈ దుర్ఘటనలో ఆటో డ్రైవర్‌తో పాటు అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. మృతులను ఆటో డ్రైవర్ నాగేష్, చంద్రమ్మ, పార్వతమ్మ, సరితగా గుర్తించారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృత్యువాత పడటంతో పెండ్లిమడుగు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

హైదరాబాద్ చింతల్, పద్మనగర్ ఫేస్-2 లోని శ్రీనిధి గ్లోబల్ స్కూల్ ఆధ్వర్యంలో నీటి సంక్షోభంపై అవగాహన ర్యాలీ....

నీటి పొదుపుపై శ్రీనిధి గ్లోబల్ స్కూల్ స్టూడెంట్స్ అవగాహన 'రన్'



కుత్బుల్లాపూర్ నవంబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి) : నగరంలో భవిష్యత్తులో తలెత్తే నీటి ఎద్దడి సమస్యపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్టూడెంట్స్ 'రన్' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 300 మందికి పైగా స్టూడెంట్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనిధి గ్లోబల్ స్కూల్ చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరరావు, నల్లపాటి రాజేశ్వరి, స్కూల్ ప్రిన్సిపాల్ కోమల దేవి మాట్లాడుతూ.. నీటి వనరులను వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించాలని సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించుకోవాలని, భావితరాలకు నీటి కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నీటి సంరక్షణకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ తో పాటు స్కూల్ ప్రిన్సిపాల్, క్లాస్ టీచర్స్ పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కులకు భరోసా ఏది? -- పెరుగు సైదులు

ఖమ్మం జిల్లాలో బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి..

రూ.6 వేల పెన్షన్ హామీని వెంటనే అమలు చేయాలి



కారేపల్లి, నవంబర్ 22 (లోకల్ గైడ్ న్యూస్) : దివ్యాంగుల హక్కులను కాపాడటంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పెరుగు సైదులు డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో దివ్యాంగులకు సంబంధించిన ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అర్హులైన దివ్యాంగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఎన్నికల సమయంలో దివ్యాంగులకు నెలకు రూ.6 వేల పెన్షన్ అందిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని అన్నారు. కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన దివ్యాంగులకు తక్షణమే పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలు అందించడంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, అంత్యోదయ రేషన్ కార్డులు కల్పించాలని డిమాండ్ చేశారు. 2016 దివ్యాంగుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి, విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తగిన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. దివ్యాంగుల సమస్యలను కేవలం హామీలకే పరిమితం చేయకుండా, ఆచరణలో పరిష్కరించి వారికి గౌరవప్రదమైన జీవనాన్ని కల్పించాలని పెరుగు సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రేగులగూడెం గ్రామపంచాయతీ అభివృద్ధే లక్ష్యం..

ఇందిరమ్మ ఇళ్లకు సర్పంచ్ మోతి వీరస్వామి శ్రీకారం!

ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో పేదల సొంతింటి కల సాకారం దిశగా అడుగులు



కారేపల్లి, నవంబర్ 22 (లోకల్ గైడ్ న్యూస్) : రేగులగూడెం గ్రామపంచాయతీ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సర్పంచ్ వీసం మోతి వీరస్వామి, పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా మరో ముందడుగు వేశారు. పంచాయతీ పరిధిలోని రొట్టమాకురేవు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన చీమల శిరీష--రవి దంపతులతో కలిసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ అద్దగోడ ఐలయ్య మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నాయకత్వంలో గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో రేగులగూడెం గ్రామపంచాయతీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు సర్పంచ్ మోతి వీరస్వామి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇందిరా గాంధీ పేరుతో అమలవుతున్న సంక్షేమ పథకాలు పేదలకు ఎలాంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. సర్పంచ్ వీసం మోతి వీరస్వామి మాట్లాడుతూ.. ప్రతి పేద కుటుంబానికి సొంతిల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో రేగులగూడెం గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి అర్హులైన ప్రతి కుటుంబం పేర్లు నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఇరప నరసింహారావు, చీమల సర్వయ్య, గ్రామ ప

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

కమలాపురం రైతుల కన్నెర్ర.. సీతారామ కాలువ పనులకు అడ్డుకట్ట!

2026 మార్కెట్ ధరల ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్..

పంటలు కోసుకునే వరకు పనులు నిలిపివేయాలని రైతుల పట్టుబాటు



కారేపల్లి, నవంబర్ 22 (లోకల్ గైడ్ న్యూస్): తమ భూములకు న్యాయమైన పరిహారం అందించాలని, సాగులో ఉన్న పంటలకు నష్టం కలగకుండా చూడాలని డిమాండ్ చేస్తూ సింగరేణి మండలం కమలాపురం రైతులు సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనులను అడ్డుకున్నారు. అభివృద్ధి పనులకు తాము వ్యతిరేకం కాదని, రైతులకు న్యాయం జరిగిన తర్వాతే పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణం కోసం కమలాపురం గ్రామానికి చెందిన సుమారు 45 మంది రైతులకు సంబంధించిన 54 ఎకరాల భూమిని 2021లో అధికారులు సేకరించారు. అప్పట్లో ఎకరానికి రూ. 10.50 లక్షల చొప్పున పరిహారం నిర్ణయించారు. అయితే పరిహారం ఆలస్యంగా అందడంతో రైతులు తమ భూముల్లో వ్యవసాయ పనులు కొనసాగించారు. ఈ ఏడాది ఆగస్టు 25న పరిహారం నగదు ఖాతాల్లో జమ కాగా, అప్పటికే సాగు చేసిన వరి, పత్తి పంటలు ప్రస్తుతం చేతికొచ్చే దశకు చేరుకున్నాయి. ఈ క్రమంలో కాలువ నిర్మాణ పనుల కోసం కాంట్రాక్టర్ జేసీబీ యంత్రాలతో రావడంతో రైతులు ఒక్కటై పనులను అడ్డుకున్నారు. ఇదే ప్రాజెక్టు పరిధిలోని మరో మండల రైతులకు ఎకరానికి రూ. 19.25 లక్షల పరిహారం ప్రకటించారని, తమకు మాత్రం తక్కువ పరిహారం ఇవ్వడం అన్యాయమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూములకు సైతం 2026 ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం సమానమైన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రస్తుతం సాగులో ఉన్న వరి, పత్తి పంటలను పూర్తిస్థాయిలో కోసుకునే వరకు కాలువ నిర్మాణ పనులను నిలిపివేయాలని రైతులు పట్టుబట్టారు. పంటలు చేతికొచ్చే సమయంలో పనులు చేపడితే పెట్టుబడులు, శ్రమ వృథా అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు, పరిహారం విషయంలో రైతులు కోర్టును ఆశ్రయించారని, తమకు కోర్టు నుంచి ఎలాంటి ఆదేశాలు అందలేదని నీటిపారుదల శాఖ అధికారులు పేర్కొంటున్నారు. పంటలు ఉన్న భూములను మినహాయించి ఖాళీ భూముల్లో పనులు కొనసాగిస్తామని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందడం రైతులకు ఎంత ముఖ్యమో, తమ భూములకు తగిన పరిహారం, పంటలకు రక్షణ కల్పించడం కూడా అంతే ముఖ్యమని కమలాపురం రైతులు స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి 2026 మార్కెట్ ధరల ప్రకారం న్యాయమైన పరిహారం అందించి, పంట నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పెరేపల్లిలో యాదవుల ఐక్యతా గర్జన.. బొల్ల రమేష్‌కు సంఘం అండ!

యాదవ సంఘం నాయకులు, సభ్యులపై దుష్ప్రచారాన్ని ఖండించిన సంఘం..

తప్పుడు ఆరోపణలు, దాడులను సహించేది లేదని హెచ్చరిక



కారేపల్లి, నవంబర్ 22 (లోకల్ గైడ్ న్యూస్) : యాదవ సంఘం నాయకులు, సభ్యులపై కొంతమంది రాజకీయ నాయకులు చేస్తున్న ఆరోపణలు, దుష్ప్రచారాలను ఖండిస్తూ పెరేపల్లి యాదవ సంఘం నాయకులు, సభ్యులు ఐక్యంగా నిలిచారు. బొల్ల రమేష్‌కు అండగా నిలుస్తూ శనివారం రాత్రి నిర్వహించిన సమావేశంలో సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ.. గత కొంతకాలంగా సంఘం నాయకులు, సభ్యులపై కొందరు రాజకీయ నాయకులు దాడులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజాసేవలో ఉన్న వ్యక్తులపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే సంఘం తరఫున ఐక్యంగా స్పందిస్తామని హెచ్చరించారు. యాదవులంతా ఐకమత్యంతో ఉండి సంఘం గౌరవాన్ని, సభ్యుల ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటామని స్పష్టం చేశారు. వ్యక్తులపై రాజకీయ కక్షతో తప్పుడు ఆరోపణలు చేయకుండా, ప్రజాసేవకు ఆటంకం కలిగించకుండా అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సమావేశంలో ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో యాదవ సంఘం నాయకులు బచ్చలకూరి ఉపేందర్, బచ్చలకూరి సత్యనారాయణ, బొల్ల గురువయ్య, జక్కుల వీరమల్లయ్య, వుడుగుల అజయ్, బొల్ల నవీన్, ఇమ్మడబోయిన అంజయ్య, బండారి ఉపేందర్, బండారి రమేష్, సోమనబోయిన కృష్ణ, పుట్ట శ్రీను, పుట్ట సత్యం, కాటంరాజు, పుట్ట వెంకన్న, బుడిధ నరేష్, పుట్ట సాజన్, బండారి రామయ్య, తేలగోర్ల వెంకన్న, జాల ఉపేందర్, బండారి బిక్షపతి, బొల్ల వెంకన్న, బచ్చలకూరి సత్యం, వల్లపు అరుణ్, తొట్ల వంశీ, సుందర్, పవన్, అంగిరేకుల సతీష్, బచ్చలకూరి రమేష్, బొల్ల సత్యనారాయణ, బచ్చలకూరి వెంకన్న, పుట్ట కన్నయ్య, బింగి నరసింహారావు, బచ్చలకూరి కోటి, కొప్పుల నరసింహారావు, ఈర్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు... జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

పరిపాలనా అవసరాల దృష్ట్యా ప్రజావాణి రద్దు

ప్రజలు తమ దరఖాస్తులను కౌంటర్లలో సమర్పించవచ్చు



ఖమ్మం, నవంబర్ - 22: లోకల్ గైడ్: పరిపాలనా అవసరాల దృష్ట్యా నేడు (నవంబర్ 23న) సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.నవంబర్ 23న ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం లేదని, ఆ రోజు జిల్లా అధికారులు కలెక్టరేట్‌లో అందుబాటులో ఉండరని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కౌంటర్లలో సమర్పించవచ్చని, ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి, సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పట్టభద్రుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా నిలుస్తా.

టిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్ : పట్టభద్రులు, నిరుద్యోగులు, బడుగు బలహీన వర్గాల సమస్యలపై శాసనమండలిలో ప్రశ్నించే గొంతుకగా నిలుస్తానని తెలంగాణ రక్షణ సేన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సామాన్య బహుజన బిడ్డగా తనను గెలిపిస్తే తెలంగాణ హక్కుల పరిరక్షణకు నిరంతరం పోరాడుతానని పేర్కొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో పీజీ, పీహెచ్‌డీ పూర్తి చేసిన తాను గత రెండు దశాబ్దాలుగా తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నానని తెలిపారు. సాగరహారం, మిలియన్ మార్చ్, అసెంబ్లీ ముట్టడి వంటి ఉద్యమాల్లో భాగస్వామినయ్యానన్నారు. టీజీపీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ, ఉద్యోగ నియామకాల్లో జాప్యం, జాబ్ క్యాలెండర్ అమలు కాకపోవడం నిరుద్యోగులను నిరాశకు గురిచేస్తున్నాయని విమర్శించారు. జిల్లాకు కృష్ణా జలాల వాటా న్యాయంగా దక్కాలని, నాగార్జునసాగర్ నీటి హక్కులను కాపాడేందుకు ప్రభుత్వాలు చొరవ చూపాలని కోరారు. ఫ్లోరోసిస్ సమస్య నుంచి శాశ్వత విముక్తి, యువతకు ఉద్యోగాలు, జిల్లాకు నిధులు కల్పించడమే తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పట్టభద్రులు ప్రలోభాలకు లొంగకుండా తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబం నలుగురు బలి ఆటోను ఢీకొన్న లారీ

వికారాబాద్ రహదారులపై మృత్యుఘోష..

ప్రజల ప్రాణాలకు భరోసా ఎప్పుడు?

వరుస రోడ్డు ప్రమాదాలతో జిల్లాలో విషాదం.. బుగ్గ రామేశ్వర దేవస్థానం మూలమలుపు వద్ద నలుగురి మృతి.. రహదారి భద్రతపై ప్రజల్లో తీవ్ర ఆందోళన

ముఖ్యమంత్రి సొంత జిల్లా.. శాసనసభ స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతం.. అయినా రహదారుల దుస్థితికి మోక్షం లేదా?

ప్రజలు ఓటు వేసింది అభివృద్ధి కోసం.. రహదారులపై ప్రాణాలు కోల్పోవడానికి కాదు!"







లోకల్ గైడ్ । వికారాబాద్ జిల్లా బ్యూరో : వికారాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఒకే కుటుంబానికి చెందిన నలుగురి దుర్మరణంఆటోను ఢీకొట్టిన లారీ మృతుల్లో ముగ్గురు మహిళలు, ఆటో డ్రైవర్బుగ్గ రామేశ్వరం సమీపంలోని మూలమలుపు వద్ద విషాదంజిల్లాలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆటోను లారీ బలంగా ఢీకొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు.వివరాలలోకి వెళితే.. వికారాబాద్ మండలం పెండ్లిమడుగు గ్రామానికి చెందిన ఒకే కుటుంబ సభ్యులు ఆటోలో కేరెల్లి గ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యలో బుగ్గ రామేశ్వరం సమీపంలోని ప్రమాదకర మూలమలుపు వద్దకు రాగానే, ఎదురుగా వస్తున్న లారీ వీరు ప్రయాణిస్తున్న ఆటోను వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద ధాటికి ఆటో నుజ్జునుజ్జయింది.ఈ దుర్ఘటనలో ఆటో డ్రైవర్‌తో పాటు అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు మహిళలు ప్రాణాలు కోల్పోయారు. మృతులను ఆటో డ్రైవర్ నాగేష్, చంద్రమ్మ, పార్వతమ్మ, సరితగా గుర్తించారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృత్యువాత పడటంతో పెండ్లిమడుగు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.పజల ప్రయాణాలు రోజురోజుకూ ప్రమాదకరంగా మారుతున్నాయా? రహదారులు అభివృద్ధికి మార్గాలుగా కాకుండా, అమాయకుల ప్రాణాలను బలితీసుకునే మృత్యుపాశాలుగా మారుతున్నాయా? అనే ప్రశ్నలు ప్రస్తుతం వికారాబాద్ జిల్లా ప్రజల్లో తీవ్రంగా వినిపిస్తున్నాయి. వరుస రోడ్డు ప్రమాదాలు, తరచూ జరుగుతున్న ప్రాణనష్టం, ప్రమాదకర మూలమలుపులు, రహదారులపై సరైన భద్రతా ఏర్పాట్లు లేకపోవడం వంటి అంశాలు ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి.గతంలో జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదంలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన ఇంకా ప్రజల మదిలో చెరిగిపోకముందే, తాజాగా బుగ్గ రామేశ్వర దేవస్థానం సమీపంలోని ప్రమాదకర మూలమలుపు





వద్ద లారీ, ఆటో ఢీకొన్న దుర్ఘటన మరోసారి జిల్లా ప్రజలను విషాదంలో ముంచెత్తింది. ఈ ప్రమాదంలో పెళ్లిమడుగు గ్రామానికి చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు మృతి చెందడం అత్యంత హృదయవిదారకంగా మారింది.ఒక కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ఒకేసారి ప్రాణాలు కోల్పోవడంతో పెళ్లిమడుగు గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. నిన్నటి వరకు తమతో కలిసి జీవించిన కుటుంబ సభ్యులు ఒక్కసారిగా విగతజీవులుగా మారడంతో బంధువులు, గ్రామస్థుల ఆవేదన వర్ణనాతీతంగా మారింది. ఆ కుటుంబంలో చోటుచేసుకున్న ఈ విషాదం ఒక్క గ్రామానికే పరిమితం కాకుండా, జిల్లా మొత్తం ప్రజల హృదయాలను కలచివేసింది.

ప్రమాదాల పరంపర.. ప్రతి ఘటన వెనుక ఎన్నో ప్రశ్నలు!

వికారాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రతిసారీ ప్రాణనష్టం సంభవించడం, ఆ తర్వాత అధికారులు స్పందించడం, కొంతకాలం చర్చలు జరగడం, మళ్లీ మరో ప్రమాదం చోటుచేసుకోవడం వంటి పరిస్థితులు ప్రజల్లో అసంతృప్తిని పెంచుతున్నాయి.ప్రమాదం జరిగిన తర్వాత బాధిత కుటుంబాలకు పరామర్శలు, సానుభూతి ప్రకటనలు అందడం సహజమే. కానీ ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం, రహదారులపై ప్రయాణికుల ప్రాణాలకు రక్షణ కల్పించడం మరింత ముఖ్యమైన బాధ్యతగా ప్రజలు భావిస్తున్నారు.బుగ్గ రామేశ్వర దేవస్థానం సమీపంలోని మూలమలుపు వద్ద ప్రమాదం జరిగిన నేపథ్యంలో ఆ ప్రాంతంలో రహదారి నిర్మాణ పరిస్థితులు, మలుపు స్వరూపం, వాహనాల రాకపోకలు, హెచ్చరిక బోర్డులు, రాత్రివేళ కనిపించే సూచికలు, వేగ నియంత్రణ ఏర్పాట్లు వంటి అంశాలను అధికారులు సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ప్రమాదకర మూలమలుపులు .. హెచ్చరిక బోర్డులు ఎక్కడ

జిల్లాలోని పలు రహదారులపై ప్రమాదకర మూలమలుపులు, ఇరుకైన మార్గాలు, గుంతలు, రహదారి అంచుల వద్ద సరైన రక్షణ ఏర్పాట్లు లేకపోవడం వంటి సమస్యలు ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ప్రజలు చెబుతున్నారు.ప్రత్యేకించి భారీ వాహనాలు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఒకే మార్గంలో ప్రయాణించే ప్రాంతాల్లో రహదారి భద్రతా ప్రమాణాలు మరింత కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. ప్రమాదకర మలుపుల వద్ద ముందస్తు హెచ్చరిక బోర్డులు, రేడియం సూచికలు, అవసరమైన చోట రహదారి అంచుల వద్ద రక్షణ గోడలు, వేగ నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.రహదారి నిర్మాణం పూర్తయిందంటే అభివృద్ధి పూర్తయినట్లుకాదు. ఆ రహదారిపై ప్రయాణించే ప్రతి వ్యక్తి సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకునేలా ఏర్పాట్లు చేసినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది.

ముఖ్యమంత్రి సొంత జిల్లా.. అయినా ప్రజల ఆవేదన ఎందుకు

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సొంత జిల్లా వికారాబాద్ కావడం, రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇదే ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తుండటంతో జిల్లా ప్రజలు అభివృద్ధిపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.ముఖ్యమంత్రి స్థాయి నాయకుడు జిల్లాకు చెందినవారిగా ఉండటం, రాష్ట్రంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించడం వల్ల రహదారుల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల మౌలిక సదుపాయాలు, రవాణా వ్యవస్థలో గణనీయమైన మార్పులు వస్తాయని ప్రజలు ఆశించారు.అయితే వరుస ప్రమాదాలు, రహదారులపై ప్రాణనష్టం, ప్రమాదకర ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లపై ప్రజలు వ్యక్తం చేస్తున్న ఆవేదన చూస్తుంటే, అభివృద్ధి పనులు మరింత వేగవంతం కావాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది.ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే రహదారులు ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయనే విమర్శలు వినిపిస్తుంటే.. జిల్లా ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చే చర్యలు ఎప్పుడు పూర్తిస్థాయిలో అమలవుతాయిఇది కేవలం రాజకీయ ప్రశ్న మాత్రమే కాదు. ప్రతిరోజూ రహదారులపై ప్రయాణించే సామాన్య ప్రజల జీవితాలకు సంబంధించిన ప్రశ్న.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల ఆశలు.. ఆచరణలో కనిపించాల్సిన అభివృద్ధి ఎక్కడ కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు ఓటు వేసి గెలిపించారని, తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆశించారని పలువురు స్థానికులు అభిప్రాయపడుతున్నారు. గ్రామీణ రహదారులు మెరుగుపడతాయని, పట్టణాలకు అనుసంధానించే మార్గాలు విస్తరిస్తాయని, ప్రమాదకర ప్రాంతాల్లో శాశ్వత భద్రతా ఏర్పాట్లు జరుగుతాయని ప్రజలు భావించారు.కానీ రహదారి ప్రమాదాలు వరుసగా చోటుచేసుకుంటూ ప్రాణనష్టం జరుగుతుండటం ప్రజల్లో తీవ్ర నిరాశను కలిగిస్తోంది.ప్రభుత్వం అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడం, నిధుల మంజూరు ప్రక్రియ చేపట్టడం, అధికారులతో సమీక్షలు నిర్వహించడం వంటి చర్యలు తీసుకుంటున్నప్పటికీ, వాటి ఫలితాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు కనిపించాల్సిన అవసరం ఉంది.ప్రజలకు కావాల్సింది కేవలం ప్రకటనలు కాదు. ప్రయాణానికి భద్రత, రహదారులకు మరమ్మతులు, ప్రమాదకర ప్రాంతాలకు పరిష్కారం, గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు.రోడ్డు ప్రమాదాలకు వాహనదారుల నిర్లక్ష్యం కూడా కారణమే!రహదారి ప్రమాదాలకు కేవలం రహదారి పరిస్థితులే కారణం కావని, వాహనదారుల నిర్లక్ష్యం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన, భారీ వాహనాల నియంత్రణ లోపాలు, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం వంటి అంశాలు కూడా ప్రమాదాలకు దారితీస్తాయని అధికారులు పేర్కొంటున్నారు.అయితే రహదారి నిర్మాణ లోపాలు, ప్రమాదకర మలుపుల వద్ద సరైన సూచికలు లేకపోవడం, రాత్రివేళ కనిపించేలా భద్రతా ఏర్పాట్లు చేయకపోవడం వంటి అంశాలను కూడా సమానంగా పరిశీలించాలి.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ఎంత అవసరమో, సంబంధిత శాఖలు రహదారి భద్రతా ప్రమాణాలను అమలు చేయడం కూడా అంతే అవసరం.జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను శాస్త్రీయంగా గుర్తించి, వాటిని ప్రమాదకర ప్రాంతాలుగా (బ్లాక్ స్పాట్లు) ప్రకటించి తక్షణ చర్యలు చేపట్టాలని సామాజిక కార్యకర్తలు, ప్రయాణికులు కోరుతున్నారు.ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో రహదారి ఇంజినీరింగ్ లోపాలను పరిశీలించడం, అవసరమైన చోట రహదారి విస్తరణ చేపట్టడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, రాత్రివేళ స్పష్టంగా కనిపించే రేడియం సూచికలు అమర్చడం, వేగ నియంత్రణ చర్యలు తీసుకోవడం వంటి పనులు ప్రాధాన్యతగా చేపట్టాలి.అలాగే పోలీసు, రవాణా, రహదారుల శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించే విధానానికి బదులుగా, ప్రమాదం జరగకుండా నిరోధించే వ్యవస్థను బలోపేతం చేయాలి. ప్రజల ప్రాణాలే అభివృద్ధికి అసలైన కొలమానం! ఒక జిల్లా అభివృద్ధి చెందిందని చెప్పడానికి ఎత్తైన భవనాలు, పెద్ద పెద్ద ప్రకటనలు, రాజకీయ సభలు మాత్రమే కొలమానాలు కావు. ఆ జిల్లాలోని సామాన్య ప్రజలు సురక్షితంగా ప్రయాణిస్తున్నారా? గ్రామీణ ప్రాంతాల రహదారులు మెరుగుపడ్డాయా? ప్రమాదాల సంఖ్య తగ్గిందా? అనే అంశాలే నిజమైన అభివృద్ధికి కొలమానాలు.పెళ్లిమడుగు గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు మృతి చెందిన ఘటన ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేయాలి. ఆ కుటుంబానికి జరిగిన నష్టం తిరిగి పూడ్చలేనిది. వారి కన్నీళ్లను ఏ పరిహారం పూర్తిగా తుడిచివేయలదు. అయితే భవిష్యత్తులో మరో కుటుంబం ఇలాంటి విషాదాన్ని ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవడం మాత్రం పాలకులు, అధికార యంత్రాంగం చేయగలిగే అత్యంత ముఖ్యమైన పని. ప్రజల ప్రశ్న.. పాలకుల సమాధానం ఎప్పుడు ముఖ్యమంత్రి సొంత జిల్లా కావడం, శాసనసభ స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతం కావడం వికారాబాద్ ప్రజలకు గర్వకారణం కావాలి. కానీ అదే జిల్లాలో రహదారి ప్రమాదాలు ప్రజల ప్రాణాలను బలితీసుకుంటుంటే, ఆ గర్వం ఆవేదనగా మారే పరిస్థితి రావడం బాధాకరం.ప్రజలు ఓటు వేసి గెలిపించిన ప్రభుత్వాన్ని అభివృద్ధి కోసం ప్రశ్నించడం వారి హక్కు. రహదారులు బాగుపడాలని కోరడం రాజకీయ విమర్శ కాదు. తమ కుటుంబ సభ్యులు సురక్షితంగా ప్రయాణించాలని కోరుకోవడం ప్రతి పౌరుడి న్యాయమైన ఆకాంక్ష.ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే రహదారులపై రక్తపాతం జరుగుతుంటే.. ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించేది ఎవరు? వరుస ప్రమాదాలు జరుగుతున్నా రోడ్లకు మోక్షం కలిగేది ఎప్పుడు? అభివృద్ధి కోసం ఓటు వేసిన ప్రజలకు భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత కాదా?"ఈ ప్రశ్నలకు సమాధానం మాటల్లో కాదు.. రహదారులపై కనిపించే అభివృద్ధిలో, ప్రమాదాల నివారణకు తీసుకునే చర్యల్లో, ప్రజల ప్రాణాలను కాపాడే బాధ్యతాయుత పాలనలో కనిపించాలి.రహదారులు ప్రయాణానికి మార్గాలు కావాలి.. మృత్యువుకు దారులు కాకూడదు. ప్రజల ప్రాణాలను కాపాడే అభివృద్ధి మాత్రమే నిజమైన అభివృద్ధి. వికారాబాద్ జిల్లా రహదారులకు మోక్షం కలిగించి, ప్రజల ప్రయాణాలకు భద్రత కల్పించే చర్యలు తక్షణమే చేపట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద ప్రస్తుతం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ మాత్రమే జరుగుతోంది... జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

బీమా అమలు తేదీని ప్రభుత్వం త్వరలో ప్రకటిస్తుంది.. జిల్లా కలెక్టర్

ఖమ్మం, నవంబర్ - 22: లోకల్ గైడ్,: అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రయోజనాలను అందించేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం నమోదు ప్రక్రియ కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం అర్హులైన వారి నుండి కేవలం దరఖాస్తుల, నమోదు ప్రక్రియ మాత్రమే జరుగుతోందని కలెక్టర్ అన్నారు. నమోదు ప్రక్రియ పూర్తయిన తర్వాత, దరఖాస్తుదారులు సమర్పించిన వివరాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తారని, పరిశీలన అనంతరం అర్హత సాధించిన లబ్ధిదారులకు ఆ విషయాన్ని అధికారికంగా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద బీమా కవరేజీ ఎప్పటి నుండి అమల్లోకి వస్తుంది, లబ్ధిదారులు ఎప్పటి నుండి క్లెయిమ్‌లు చేసుకోవచ్చు అనే తేదీలను రాష్ట్ర ప్రభుత్వం అతి త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తుందని, ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా, ప్రస్తుత నమోదు ప్రక్రియలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

పేద కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా భరోసా --

ప్రజా ప్రభుత్వానికి అభినందనలు.

తుంగతుర్తి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. : తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్ తెలిపారు.ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల బీమా రక్షణ కల్పించే నిర్ణయం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే కార్యక్రమమని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామేలు సహకారంతో పాటు భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి సహకారంతో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరువకావాలని ఆకాంక్షించారు.రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి భద్రత, భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగడం అభినందనీయమని తెలిపారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో పాటు సామాన్య ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలంతో పాటు తుంగతుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై అవగాహన పెంచుకుని, అర్హత కలిగిన వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిరకి, ఎమ్మెల్యే మందుల సామేలు కి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

ప్రతి చిన్నారికి ఆరోగ్యం-పోలియో రహిత సమాజమే మన ధ్యేయం

పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా



RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్సీల పెన్షన్లు రద్దు చేయాలి

ప్రజాధనాన్ని వృథా చేయకుండా పేదలు, వృద్ధులు, దివ్యాంగులకు వినియోగించాలి..ఆర్. కరుణాకర్

మద్దతు తెలిపిన.. సామాజిక వేత్త..బద్దం కొండల్ రెడ్డి



సైబరాబాద్, నవంబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్సీలకు ప్రభుత్వాలు చెల్లిస్తున్న పెన్షన్లను తక్షణమే రద్దు చేయాలని హైకోర్టు న్యాయవాది, ప్రశ్నించే గొంతుక ఆర్.కరుణాకర్ డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌కు సామాజిక కార్యకర్త అబ్బదం కొండల్ రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్. కరుణాకర్ మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులుగా పదవులు నిర్వహించిన వారికి జీవితాంతం ప్రభుత్వ ఖజానా నుంచి పెన్షన్లు చెల్లించడం ప్రజాధనంపై అదనపు భారమని అన్నారు. ఇప్పటికే ఆర్థికంగా స్థితిమంతులుగా ఉన్న పలువురు మాజీ ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ పెన్షన్లు ఇవ్వాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. పదవుల్లో ఉన్న సమయంలో ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గాల అభివృద్ధి కోసం నిజాయితీగా పనిచేసిన వారి సేవలను గుర్తించాల్సిన అవసరం ఉందని, అయితే ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే విధంగా పెన్షన్ల వ్యవస్థ ఉండకూడదని అభిప్రాయపడ్డారు. మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు చెల్లించే పెన్షన్ల కోసం వెచ్చించే నిధులను వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, పక్షవాతంతో మంచానికే పరిమితమైన వారు, క్యాన్సర్ బాధితులు, అత్యాచార బాధిత మహిళలు, నిరుపేదల సంక్షేమానికి వినియోగించాలని సూచించారు. మాజీ ప్రజాప్రతినిధులకు పెన్షన్లు పూర్తిగా రద్దు చేయలేని పరిస్థితుల్లో నెలకు రూ.4 వేలకే పరిమితం చేయాలని కోరారు. ప్రజల పన్నుల రూపంలో ప్రభుత్వానికి చేరుతున్న సొమ్మును అర్హులైన పేదల సంక్షేమానికి ఖర్చు చేయడం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొన్నారు. మాజీ ప్రజాప్రతినిధుల పెన్షన్ల రద్దు కోసం ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాలు ముందుకు వచ్చి ఉద్యమించాలని ఆర్. కరుణాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై సామాజిక వేత్త బద్దం కొండల్ రెడ్డి కూడా తన మద్దతు ప్రకటించారు.

పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో

కలిసి పాల్గొన్న.. మిరియాల ప్రీతమ్



సైబరాబాద్, నవంబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ పాల్గొన్నారు. పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో కలిసి వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ.. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు పల్స్ పోలియో కార్యక్రమం ఎంతో కీలకమని పేర్కొన్నారు. పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించి, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఐదేళ్లలోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణ కోసం చేపడుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా మారుమూల ప్రాంతాలు, బస్తీలు, కాలనీల్లో నివసించే కుటుంబాలకు పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన కల్పించాలని తెలిపారు. వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, చిన్నారుల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రభుత్వంతో పాటు ప్రజలందరి సమష్టి బాధ్యత అని, ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే ఈ లక్ష్యాన్ని సాధించగలమని మిరియాల ప్రీతమ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, లక్ష్మారెడ్డి, రవీందర్, అనిరుద్ తదితరులతో పాటు వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో దివ్యాంగుల కోసం ర్యాంపు ఏర్పాటు చేయాలి.

- 2016 దివ్యాంగుల హక్కుల చట్టాన్ని అమలు చేయాలని ఎస్ఐకి వినతి.



లోకల్ గైడ్/బంట్వారం: బంట్వారం మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన పుండ్లిక్‌ను భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు సంఘం నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐని చిరు సన్మానంతో అభినందించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో దివ్యాంగుల సౌకర్యార్థం ర్యాంపు ఏర్పాటు చేయాలని, 2016 దివ్యాంగుల హక్కుల పరిరక్షణ చట్టంలోని 92(ఏ), 92(బి) సెక్షన్లను సమర్థవంతంగా అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దివ్యాంగులు పోలీస్‌స్టేషన్‌కు వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాచయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీ కొత్త ఇన్‌చార్జి సందీప్‌కు ఘన స్వాగతం పలకాలి

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి కీలక సమావేశాలు.. మిరియాల ప్రీతం

హైదరాబాద్, నవంబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర నూతన ఇన్‌చార్జిగా నియమితులైన సందీప్ ఆదివారం హైదరాబాద్‌కు రానున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనకు స్వాగతం పలకాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మిరియాల ప్రీతం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేసేందుకు ఆయన పర్యటన దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతం మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆదివారం పీఏసీ, పీసీసీల ఉమ్మడి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐసీసీ నూతన ఇన్‌చార్జి సందీప్ పాల్గొని పార్టీ ముఖ్య నాయకులతో చర్చించనున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో పార్టీ ప్రస్తుత పరిస్థితులు, సంస్థాగత వ్యవహారాలు, భవిష్యత్తు కార్యాచరణపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించే అవకాశం ఉందన్నారు. అలాగే సోమవారం ఉదయం గాంధీభవన్‌లో రాష్ట్ర మంత్రులతో సందీప్ ప్రత్యేకంగా సమావేశం కానున్నారని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు, పీసీసీ అనుబంధ సంఘాల అధ్యక్షులతో భేటీ నిర్వహించనున్నారని వివరించారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంపొందించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం రాష్ట్రంపై ప్రత్యేక దృష్టి సారించడం శుభపరిణామమని మిరియాల ప్రీతం పేర్కొన్నారు. నూతన ఇన్‌చార్జి నాయకత్వంలో పార్టీ మరింత ఐక్యంగా ముందుకు సాగి, ప్రజల విశ్వాసాన్ని చూరగొంటుందని ఆకాంక్షించారు.

బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

లారీ--ఆటో ఢీకొని ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి

ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్

వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



డీఎస్పీ అంజయ్య, టౌన్ ఇన్‌స్పెక్టర్ రఘు కుమార్‌లతో కలిసి ప్రమాద స్థలానికి చేరుకున్నారు. అక్కడ ప్రమాదం జరిగిన తీరును, వాహనాల పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలు, ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలను వెలికితీసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఘాట్ రోడ్లపై అప్రమత్తత అవసరం

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ..... ఘాట్ రోడ్లపై ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా వేగ నియంత్రణ పాటించాలని సూచించారు. ముఖ్యంగా మలుపులు, ప్రమాదకర ప్రాంతాల్లో వాహనాలను జాగ్రత్తగా నడపాలని, ఎదురుగా వచ్చే వాహనాలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అలాగే పొగమంచు కారణంగా రహదారిపై దృశ్యమానత తగ్గే అవకాశం ఉన్నందున వాహనదారులు మరింత జాగ్రత్తగా ప్రయాణించాలని, అవసరమైన చోట వేగాన్ని తగ్గించి సురక్షితంగా ముందుకు సాగాలని సూచించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిర్లక్ష్యం లేదా అతివేగం కారణంగా అమూల్యమైన ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలి

జిల్లాలో వరుసగా చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా ఘాట్ రోడ్లు, ప్రమాదకర మలుపులు, పొగమంచు ప్రభావిత ప్రాంతాల్లో వాహనదారులు అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఒక్క క్షణం నిర్లక్ష్యం కుటుంబాలను విషాదంలోకి నెట్టివేస్తుందని ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది.ప్రయాణంలో తొందర కంటే ప్రాణం విలువైనదని గుర్తించి, ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసులు సూచిస్తున్నారు.

అభివృద్ధి బాటలో బస్వాపూర్.. ఆదర్శ గ్రామమే లక్ష్యం.

- నాలుగేళ్లలో రూ.10 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రణాళిక.

- ఎంపీ, ఎమ్మెల్యేల సహకారంతో రహదారులు, బ్రిడ్జిలు, ఫంక్షన్ హాల్ నిర్మాణానికి కృషి.

- ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సర్పంచ్ మంగలి స్రవంతి శివరాజ్ ముందడుగు.





లోకల్ గైడ్/బంట్వారం : గ్రామాభివృద్ధి అంటే మాటల్లో కాదు.. చేతల్లో చూపించాలనే సంకల్పంతో బంట్వారం మండలంలోని బస్వాపూర్ గ్రామపంచాయతీ ముందుకు సాగుతోంది. ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేస్తోంది. మండలంలోని 12 గ్రామపంచాయతీల్లో ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంతో తొలిసారి సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన మంగలి స్రవంతి శివరాజ్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. పదవిని అధికారంగా కాకుండా ప్రజాసేవకు వచ్చిన అవకాశంగా భావిస్తూ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

పింఛన్ల నుంచి తాగునీటి వరకు ప్రత్యేక శ్రద్ధ.

గతంలో పింఛన్ల కోసం బస్వాపూర్ గ్రామస్థులు తొర్మామిడికి వెళ్లాల్సి వచ్చేది. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ గ్రామంలోనే పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవడంతో వృద్ధులు, దివ్యాంగులకు ఊరట లభించింది. తాగునీటి అవసరాల కోసం నాలుగు బోరుబావులు ఏర్పాటు చేయించారు. గ్రామంలో 120 వీధి దీపాలకు 50 వాట్ల ఎల్ఈడీ లైట్లు, ప్రధాన కూడలిలో నాలుగు 150 వాట్ల లైట్లు ఏర్పాటు చేశారు. ప్రజల భద్రత కోసం ఎనిమిది సీసీ కెమెరాలు అమర్చారు. మిషన్ భగీరథ నీటితో పాటు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సుమారు 60 శాతం ఇళ్లకు ఇంటింటికీ నల్లా కనెక్షన్లు కల్పించారు.

వైద్య శిబిరాలు.. మెడికల్ కిట్ల పంపిణీ.

గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూడా సర్పంచ్ ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నారు. గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి మెడికల్ కిట్లు పంపిణీ చేసి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నారు. అభివృద్ధి పనులకే పరిమితం కాకుండా ప్రజల ఆరోగ్యం, సంక్షేమాన్ని కూడా బాధ్యతగా భావిస్తూ కార్యక్రమాలు చేపడుతున్నారు.

అభివృద్ధితో పాటు ఆపదలో ఉన్నవారికి అండ..

గ్రామంలోని నిరుపేద కుటుంబాల్లో మరణాలు సంభవించినప్పుడు అంత్యక్రియల ఖర్చులకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని ఆసుపత్రికి వెళ్లి పరామర్శించడమే కాకుండా ఆర్థికంగా చేయూతనిచ్చారు. హనుమాన్ మందిరానికి సొంత ఖర్చులతో రంగులు వేయించడం, ఏసోబు చరిత్ర ఆధారంగా ఆధ్యాత్మిక నాటక ప్రదర్శన ఏర్పాటు చేయించడం ద్వారా గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకూ ప్రాధాన్యత ఇచ్చారు. ప్రస్తుతం రూ.10 లక్షల వ్యయంతో మహిళా సంఘ భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. పారిశుధ్యం, ఇంకుడు గుంతలు, పశువుల తొట్టిలు, బోరుబావుల రీఛార్జ్ పనులపై కూడా దృష్టి సారిస్తున్నారు.

రూ.2 కోట్లతో రోడ్డు.. ఎస్సీ కాలనీలో కొత్త బ్రిడ్జి.

గ్రామానికి రహదారి సౌకర్యం మెరుగుపరిచేందుకు సుమారు రూ.2 కోట్లతో ప్రతిపాదించిన ప్రధాన రహదారికి పరిపాలన అనుమతులతో పాటు టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని సర్పంచ్ తెలిపారు. వచ్చే జనవరి--ఫిబ్రవరిలో పనులు ప్రారంభమయ్యేలా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా ఎస్సీ కాలనీలో నూతన బ్రిడ్జి నిర్మించి వర్షపు నీరు సురక్షితంగా వెళ్లేలా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. గ్రామం నుంచి కొల్లం బసవేశ్వర ఆలయం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తామని, బస్వాపూర్ నుంచి మైసమ్మ ఆలయం వరకు బీటీ రోడ్డు కోసం ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. తొర్మామిడి జంక్షన్ నుంచి బస్వాపూర్ వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నది మరో లక్ష్యంగా పేర్కొన్నారు.

పల్లె ప్రగతి పార్కు పక్కన సామూహిక ఫంక్షన్ హాల్.

గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పల్లె ప్రగతి పార్కు పక్కన సామూహిక ఫంక్షన్ హాల్ నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలకు కూడా తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ కలుపుకొని గ్రామాభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.

ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు సమాన ప్రాధాన్యతనిస్తూ వారి భాగస్వామ్యంతో నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

జిల్లా దిశ కమిటీ సభ్యత్వంతో సమస్యలకు మరింత ప్రాధాన్యం.

జిల్లా దిశ కమిటీ సభ్యురాలిగా లభించిన అవకాశాన్ని గ్రామ సమస్యల పరిష్కారానికి ఉపయోగించుకుంటానని సర్పంచ్ పేర్కొన్నారు. కలెక్టర్, ఎస్పీతో పాటు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి నేరుగా ప్రజా సమస్యలను తీసుకెళ్లేందుకు ఈ పదవి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నాలుగేళ్లలో రూ.10 కోట్ల అభివృద్ధే లక్ష్యం.

రానున్న నాలుగేళ్లలో సుమారు రూ.10 కోట్లతో బస్వాపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని మంగలి స్రవంతి శివరాజ్ వెల్లడించారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో పాటు ప్రభుత్వ పథకాల ద్వారా నిధులు సమీకరించి మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఆచరణలో నెరవేర్చడమే తమ ధ్యేయమని, స్వార్థ రాజకీయాలకు తావులేకుండా ప్రజలందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. తమకు సహకరిస్తున్న ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గ్రామంలో ఇప్పటికే చేపట్టిన పనులు, భవిష్యత్తులో అమలు చేయనున్న ప్రణాళికలు కార్యరూపం దాలిస్తే బస్వాపూర్ అభివృద్ధిలో మరో ముందడుగు వేయనుంది. ప్రజల భాగస్వామ్యం, ప్రజాప్రతినిధుల సమన్వయం, ప్రభుత్వ సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్న సర్పంచ్ సంకల్పం గ్రామాభివృద్ధికి దోహదపడనుంది.

మూసీ నదిలో ఇసుక మైనింగ్‌ను తక్షణమే నిలిపివేయాలి.

నదీ పరివాహక గ్రామాలు, వ్యవసాయ భూములు, భూగర్భ జలాలకు తీవ్ర ముప్పు .

రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : మూసీ నది పరివాహక ప్రాంతంలో ఇసుక మైనింగ్ చేపట్టడం వల్ల నదీ పర్యావరణం, భూగర్భ జలాలు, వ్యవసాయ భూములు, గ్రామాల జీవనాధారాలకు తీవ్ర ముప్పు ఏర్పడుతుందని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇసుక తవ్వకాలను తక్షణమే నిలిపివేసి, ప్రజల జీవనాధారాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ శాలిగౌరారం మండలకేంద్రంలోని జె.ఎం.జె. స్కూల్‌లో పార్టీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ డివిజన్ కార్యదర్శి అంబటి చిరంజీవి అధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి సాగర్, బి.ఆర్.ఎస్.కే.వి మండల అధ్యక్షుడు మామిడి రమేష్, బీజేపీ మండల అధ్యక్షులు తోట వినోద్ కుమార్, కొప్పుల నర్సింహా దళిత సంఘం నాయకులు మాట్లాడారు.మూసీ నది పరివాహక ప్రాంతంలో చిత్తలూరు, వంగమర్తి, ఇటుకలపహాడ్, తుడిమిడి గ్రామాలతో పాటు నదికి ఇరువైపులా ఉన్న 20కి పైగా గ్రామాలు నదీ కోతలు, భూగర్భ జలాల తగ్గుదల, వ్యవసాయ భూముల నష్టపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.నదీగర్భంలో భారీ యంత్రాలతో లోతుగా ఇసుక తవ్వకాలు చేపడితే నది సహజ ప్రవాహ స్వభావం దెబ్బతిని, తీర ప్రాంతాలు కోతకు గురై, బావులు, బోర్లలో నీటి మట్టాలు తగ్గి రైతాంగం తీవ్ర నష్టాలను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇసుక అనేది కేవలం నిర్మాణ రంగానికి అవసరమైన వనరు మాత్రమే కాదని, నదీ వ్యవస్థలో నీటి నిల్వలు, భూగర్భ జలాల పునరుద్ధరణ, పర్యావరణ సమతుల్యతను కాపాడే సహజ సంపద అని అన్నారు. ఇసుకను విచ్చలవిడిగా తవ్వి తరలించడం వల్ల భవిష్యత్తులో ఈ ప్రాంత ప్రజలకు తాగునీటి సమస్య, సాగునీటి సమస్య, వ్యవసాయ సంక్షోభం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రజల అభిప్రాయాలను, పర్యావరణ ప్రభావాలను పరిగణనలోకి తీసుకోకుండా ఇసుక మైనింగ్‌కు అనుమతులు ఇవ్వడం అన్యాయమని పేర్కొన్నారు. నదులు, వాగులు, వ్యవసాయ భూములు, గ్రామాల భవిష్యత్తును కాపాడేందుకు ప్రజలంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.మూసీ నదీ పరివాహక ప్రాంతంలో ఇసుక తవ్వకాల ప్రతిపాదనలను రద్దు చేయాలని, ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని, నదీ పర్యావరణాన్ని, రైతుల జీవనాధారాలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మూసీ పరిరక్షణ సమితి ఏర్పాటు కోసం తాత్కాలిక కో ఆర్డినేషన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ జిల్లానాయకులు వేముల శంకర్, డివిజన్ నాయకులు రావుల లింగయ్య, ఏ ఐ కే ఎం ఎస్ సహాయ కార్యదర్శి అంబటి కృష్ణమూర్తి, సిలువేరు జానయ్య, జిల్లా నాయకులు బీరెడ్డి సత్తిరెడ్డి, ఏనుగు సత్తిరెడ్డి, బి ఆర్ ఎస్ వి రాచకొండ గణేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు ఆకుల రవి తదితరులు పాల్గొన్నారు.

మోడీ, రేవంత్ ప్రభుత్వ విధానాలపై సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాగర్జన

డిసెంబర్ 29న హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ..

జిల్లా కార్యదర్శి సి.వై. పుల్లయ్య పిలుపు

సంయుక్త మండలాల కార్యదర్శి ఎన్.వి. రాకేష్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం

కారేపల్లి, నవంబర్ 22 (లోకల్ గైడ్ న్యూస్) : కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా డిసెంబర్ 29న హైదరాబాద్‌లో భారీ ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి సి.వై. పుల్లయ్య తెలిపారు. ఈ ప్రజాగర్జనను విజయవంతం చేయాలని కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ కామేపల్లి--కారేపల్లి సంయుక్త మండలాల కార్యదర్శి ఎన్.వి. రాకేష్ అధ్యక్షతన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సి.వై. పుల్లయ్య మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతోందని, ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతూ ప్రజాస్వామ్య హక్కులను అణచివేస్తోందని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధరలు, కార్మికులకు కనీస వేతనాలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. పేదలకు ఇళ్ల స్థలాలు, సాగుభూములు పంపిణీ చేయడంతో పాటు విద్య, వైద్యం, ఉపాధి రంగాలను బలోపేతం చేయాలని అన్నారు. సంయుక్త మండలాల కార్యదర్శి ఎన్.వి. రాకేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులు ప్రజలను సమీకరించాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 29న హైదరాబాద్‌లో జరిగే ప్రజా ప్రదర్శన, బహిరంగ సభకు సంయుక్త మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చేలా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల అశోక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జాటోత్ కృష్ణ, ఖమ్మం డివిజన్ కార్యదర్శి టీ. ఝాన్సీ, జిల్లా నాయకులు ఎస్.కే. లాల్ మియా, ఎడ్లపల్లి ఉపేందర్, కేలోతు లక్ష్మణ్, వడ్డే వెంకటేశ్వర్లు, ధరావత్ సక్రు, జరుకుల రామ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

పల్స్ పోలియో ,నిండు జీవితానికి రెండు చుక్కలు..

చిన్నారుల బంగారు భవిష్యత్ కు బాటలు వేద్దాం.అంగ

వైకల్యాన్ని జయిదాం..

చౌడపురం ప్రభాకర్ కొండుర్గ్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్



లోకల్ గైడ్ న్యూస్ 22 కొండుర్గ్. : జాతీయ పోలియో నిర్మూలన. కార్యక్రమం సందర్భంగా ఆదివారం ఉదయం నుండి మండలంలోని. అన్ని గ్రామపంచాయితీ ,ప్రాథమిక పాఠశాలల్లో ముందుగానే. నిర్దేశించిన ప్రకారం అప్పుడే పుట్టిన చిన్నారుల నుండి 0-5 సంవత్సరాల బిడ్డలను నేడు పోలియో వ్యాక్సినేషన్ ప్రారంబించారు,,అదే విధంగా,కొండుర్గ్ మండల కేంద్రంలోని బస్టాండ్ఆవరణలో. ఏర్పాటుచేసిన పోలియో వాక్సినేషన్ ను గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్ ప్రారంబించారు ఈసందర్భంగా మాట్లాడుతూ, ఇంజెక్షన్ కంటే భిన్నంగా,నోటి ద్వారా వేసే రెండు చుక్కలు నేరుగా పేగులలో రోగనిరోధక శక్తిని ఉత్పత్తి చేస్తాయి. దీనివల్ల వైరస్ శరీరంలోకి ప్రవేశించినా పేగులలో వృద్ధి చెందకుండా అక్కడేనశిస్తుంది. వైరస్ వ్యాప్తిని అరికట్టడం. పేగులలోనే వైరస్ నాశనం కావడం వల్ల,వ్యాక్సిన్ తీసుకున్న వారి నుండి ఇతరులకు వైరస్ సోకే అవకాశం ఉండదు.సమాజంలో వైరస్ గొలుసుకట్టు,వ్యాప్తిని పూర్తిగా ఆపుతుంది అని అన్నారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండుర్గ్ వైద్య అధికారి డాక్టర్ తబుసం ఉపసర్పంచ్ చందు వార్డ్ మెంబర్లు అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్లు యువకులు పాల్గొన్నారు....

ఆదిబట్ల సర్కిల్‌లో పల్స్ పోలియో కార్యక్రమం

చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం,ఆదిబట్ల నవంబర్ 22 (లోకల్ గైడ్) : హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆదిబట్ల సర్కిల్‌లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్వతంత్ర భారతదేశం సాధించిన గొప్ప ప్రజారోగ్య విజయాల్లో పోలియో నిర్మూలన ఒకటని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని, సమర్థవంతమైన ప్రణాళికతో దేశవ్యాప్తంగా అమలు చేయడం ద్వారా పోలియో రహిత భారత్ నిర్మాణానికి బలమైన పునాది పడిందని పేర్కొన్నారు. ప్రభుత్వం, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు మరియు ప్రజల సమిష్టి కృషితో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు అందించే కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. రద్దీ ప్రాంతాలైన రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, దేవాలయాలు, మసీదుల వద్ద కూడా ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. తల్లిదండ్రులందరూ తమ ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు.

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో పోలియో చుక్కలు

వార్డుల వారీగా ప్రత్యేక బూత్‌ల ఏర్పాటులి

చిన్నారులకు చుక్కల మందు వేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు

నేడు, రేపు ఇంటింటి సర్వే నిర్వహణ



ఇబ్రహీంపట్నం, నవంబర్ 22 (లోకల్ గైడ్) : రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ప్రత్యేక పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా నేడు (ఆదివారం) ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం ఉత్సాహంగా ప్రారంభమైంది. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రధాన కూడళ్ల వద్ద వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బూత్‌లను ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు చిన్నారులను కేంద్రాలకు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించారు. మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్, వార్డు కౌన్సిలర్లు మరియు స్థానిక వైద్యాధికారులు పలు బూత్‌లను సందర్శించి చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బస్టాండ్ మరియు రద్దీ ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం మొబైల్ బృందాలను అందుబాటులో ఉంచారు.

రేపు, ఎల్లుండి ఇంటింటి సర్వే

నేడు బూత్‌లకు రాలేకపోయిన చిన్నారుల కోసం నవంబర్ 23, 24 తేదీల్లో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది మున్సిపాలిటీలోని ప్రతి ఇంటికీ తిరిగి పోలియో చుక్కలు వేయనున్నారని వైద్యాధికారులు తెలిపారు. 100 శాతం లక్ష్యాన్ని చేరుకునేందుకు మున్సిపల్ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు సమన్వయంతో పనిచేస్తున్నారు.

రెండు పోలియో చుక్కలతో చిన్నారులకు సంపూర్ణ భద్రత

నడిగడ్డ తండా బస్తీ దావఖానలో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం



సైబరాబాద్, నవంబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండా బస్తీ దావఖానలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని గిరిజన సంక్షేమ సంఘం నడిగడ్డ తండా అధ్యక్షులు సభవత్ హన్మ నాయక్ మహిళా సంఘం నాయకులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. సభవత్ హన్మ నాయక్ మాట్లాడుతూ.. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే ప్రతి ఒక్కరి బాధ్యతని, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గతంలో పోలియో చుక్కలు వేయించినప్పటికీ ప్రతి పల్స్ పోలియో కార్యక్రమంలో తప్పనిసరిగా మళ్లీ చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో వ్యాధిని టీకా ద్వారా నివారించవచ్చని, చిన్నారుల భవిష్యత్తును అంగవైకల్యం నుంచి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వై.లక్ష్మమ్మ, బస్తీ దావఖాన నర్సు రేణుక, ఆశా వర్కర్ ఇస్లావత్ వనిత, గిరిజన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, మహిళా సంఘం నాయకులు ఎస్.చాంది బాయి, డి.లక్ష్మి, బుజ్జి బాయి, తదితరులు పాల్గొన్నారు.

జేపీ నగర్-హెచ్ఎంటీ ప్రధాన రహదారిపై అసంపూర్తి పనులు

-నెలలు గడుస్తున్నా పూర్తికాని రోడ్డు పనులు.. ట్రాఫిక్ ఇబ్బందులతో ప్రజలు, వ్యాపారులు సతమతం

-సమస్యను పరిష్కరించాలని మియాపూర్ డిప్యూటీ కమిషనర్ ను కోరిన ప్రజలు



సైబరాబాద్, నవంబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : మియాపూర్ పరిధిలోని జేపీనగర్ నుంచి హెచ్ఎంటీకి వెళ్లే ప్రధాన రహదారిపై రోడ్డు పనుల కోసం గుంతలు తవ్వి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పనులు పూర్తి చేయకపోవడంతో స్థానిక ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు పనులు అసంపూర్తిగా వదిలేయడంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించడం కష్టంగా మారిందని వాహనదారులు వాపోతున్నారు. ఈ రహదారి ఎగువ ప్రాంతంలోని పలు కాలనీలకు ప్రధాన రహదారి కావడంతో నిత్యం పెద్ద సంఖ్యలో ప్రజలు, వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డుపై గుంతలు తవ్వి ఉంచడంతో పాటు సమీపంలోని దుకాణాలకు వచ్చే కస్టమర్లు తమ ద్విచక్ర వాహనాలను రోడ్డుపైనే పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ఇప్పటికే ఇరుకుగా మారిన రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి తరచూ ట్రాఫిక్ జామ్ అవుతోంది. దుకాణాల యజమానులు వ్యాపారాలు నిర్వహించుకోవడానికి, షాపులకు వచ్చే కస్టమర్లు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్య మరింత ఎక్కువవుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు, మియాపూర్ డిప్యూటీ కమిషనర్ ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే రహదారిపై వాహనాల పార్కింగ్‌ను క్రమబద్ధీకరించి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ కార్యదర్శిగా: కడగంచి రమేష్ నియామకం

తెలంగాణ నుండి బిజెపి జాతీయ

నాయకత్వం'లోకి కడగంచి రమేష్

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా హర్షం వ్యక్తం

చేస్తున్న బిజెపి కార్యకర్తలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 22 (లోకల్ గైడ్) : తెలంగాణ రాష్ట్రం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామ నికి చెందిన బీజేపీ నాయకుడు కడగంచి రమేష్ కు బీజేపీ పార్టీ జాతీయ స్థాయిలో కీలక బాధ్యత లభించింది. బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యదర్శిగా ఆయన నియమితులయ్యారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఆమోదంతో నవంబర్ 21న ప్రకటించిన నూతన జాతీయ పదాధికారుల జాబితాలో తెలంగాణ నుంచి రమేష్ కు అవకాశం కల్పించారు. రాజకీయంగా, సంస్థాగతంగా వివిధ బాధ్యతలు నిర్వహించిన అనుభవం ఆయనకు ఉంది. గతంలో అరుణాచల్ ప్రదేశ్ బీజేపీ సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. అరుణాచల్ ప్రదేశ్ లో బిజెపి పార్టీ అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించారు. అరుణాచల్ ప్రదేశ్ లో తన పదవీకాలం పూర్తిచేసుకుని తెలంగాణలో పార్టీ సంస్థా గత కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యారు. 2023లో తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన పార్లమెంట్, అసెంబ్లీ ఫుల్ టైమర్స్ సమావేశంలోనూ పాల్గొన్నారు.2025లో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఆయన పేరు ప్రస్తావించబడింది. తాజాగా జాతీయ కార్యదర్శిగా నియామకం కావడంతో పార్టీ ఓబీసీ మోర్చా లో ఆయనకు మరింత కీలకమైన బాధ్యత లభించింది. అరుణాచల్ ప్రదేశ్ లో సంస్థా గత బాధ్యతల నుంచి తెలంగాణలో పార్టీ కార్యక్రమాల వరకు, అక్కడి నుంచి ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గం, ప్రస్తుతం జాతీయ కార్యదర్శి స్థాయికి చేరుకోవడం ఆయన రాజకీయ ప్రస్థానంలో మరో ముందడుగు గా నిలిచింది. ఓబీసీ వర్గాల హక్కులు రాజకీయ ప్రాతినిధ్యం సామాజిక సాధికారత సంక్షేమ అంశాలను జాతీయస్థాయిలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఇప్పుడు రమేష్ కడగంచి పై ఉంది పార్టీ సంస్థ గత బలోపేతం తో పాటు ఓబీసీ మోర్చా కార్యక్రమాలను దేశవ్యాప్తంగా విస్తరించడం లో జాతీయ కార్యదర్శిగా ఆయన కీలక పాత్ర పోషించనున్నారు తెలంగాణ రాష్ట్రం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన కడగంచి రమేష్ జాతీయస్థాయిలో బాధ్యతలు దక్కడం పట్ల భారతీయ జనతా పార్టీ మునుగోడు నియోజకవర్గ కార్యకర్తలు,ప్రజలు, నాయకులు పంతంగి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కడగంచి రమేష్ నియామకాన్ని స్వాగతిస్తూ ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు, జాతీయ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని కి అనుగుణంగా ఓబీసీ వర్గాల సమస్యల పరిష్కారం పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షిస్తున్నాయి.

తెలంగాణ రాష్ట్ర రజక అభివృద్ధి సంస్థ-

నల్గొండ జిల్లా అడహక్ కమిటీ కన్వీనర్ గా చిలక రాజు సతీష్ కుమార్ రజక .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : నల్లగొండ జిల్లా కేంద్రంలోని పి ఆర్ టి యు భవనంలో నల్లగొండ జిల్లా తెలంగాణ రాష్ట్ర రజక అభివృద్ధి సంస్థ నల్లగొండ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రజక అభివృద్ధి సంస్థ రాష్ట్ర కన్వీనర్ మావురపు నరసింహ , కో కన్వీనర్లు మందలపు గాంధీ , జూపల్లి రాజశేఖర్ , చంద్రమోహన్ , చుక్క రాజు, శ్రీధర్ , చిలకరాజు చెన్నయ్య హాజరైనారు నల్లగొండ జిల్లా కార్యవర్గ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ నరసింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి నగర జిల్లా మండల గ్రామ కమిటీలు మూడు సంవత్సరాల కాలపరిమితి అయిపోయి నందువలన తెలంగాణ రాష్ట్ర రజక అభివృద్ధి సంస్థ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ రజక అభివృద్ధి సంస్థ అధ్యక్షులు పొన్నాడ మోహన్ రావు , ప్రధాన కార్యదర్శి కమ్మన్న అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకోవడం జరిగింది అని అన్నారు.కమిటీలన్నీటిని రద్దు పరుస్తూ నిర్ణయించడం జరిగినది అని అన్నారు.రజకుల కోసం రజకు ల అభివృద్ధి కోసం రజక అభివృద్ధి సంస్థ పనిచేస్తుందని అని అన్నారు అదేవిధంగా నల్లగొండ జిల్లా మరియు పట్టణ అడాక్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది అని మాట్లాడారు జిల్లా కన్వీనర్ గా చిలకరాజు సతీష్ కుమార్ కో కన్వీనర్లుగా చర్లపల్లి మల్లేశం , జంజిరాల శేఖర్ , పగిడిమర్రి శ్రీనివాస్ , ఖమ్మం పాటి యాదయ్య , పగిళ్ల ఎంకన్న , ఎల్లుట్ల సైదులు , నల్గొండ పట్టణ కన్వీనర్ గా దామనూరి శ్రీనివాస్ , కోకన్వీనర్ రుగా బీమన పల్లి శంకరయ్య , యాలిజాల అంజయ్య , గడ్డం మారయ్య , ఎల్లుట్ల రవి , జిల్లా పెళ్లి నరసింహా ని నియమించడం జరిగింది అని అన్నారు జిల్లా కన్వీనర్ చిలకరాజు సతీష్ కుమార్ మాట్లాడుతూ రజకుల కోసం రజకుల అభివృద్ధి కోసం రజక అభివృద్ధి సంస్థ సామాజికంగా ఆర్థికంగా విద్యాపరంగా రాజకీయంగా ముందు పోవాలని రజకుల సమస్యలను పరిష్కరించుకోవడానికి రజకుల మీద దాడులు దౌర్జన్యాలు జరగకుండా తెలంగాణ రజక అభివృద్ధి సంస్థ పనిచేస్తుంది అని అన్నారు అదేవిధంగా నల్లగొండ జిల్లాలో ఉన్నటువంటి 33 మండలాలు గ్రామ కమిటీలను వేసి రజకుల కోసం రజకుల అభివృద్ధి కోసం రజకులకు రావాల్సిన రిజర్వేషన్ల కోసం హక్కుల కోసం రజక అభివృద్ధి సంస్థ పనిచేస్తుందని అన్నారునల్లగొండ జిల్లాలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని అని అన్నారు ఈ యొక్క సమావేశంలో సట్టు బుచ్చి రాములు పగిళ్ల రాములు పగిళ్ల కాశయ్య తదితరులు పాలుగొన్నారు



ఘనంగా హైదరాబాద్ సెంట్రల్ కాపు సంఘం ద్వితీయ కార్తీకమాస వనభోజన మహోత్సవం

పలువురు ప్రముఖులకు ఘన సన్మానం.. నూతన కార్యవర్గ సభ్యుల వివరాల వెల్లడి



కుత్బుల్లాపూర్ నవంబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి) : హైదరాబాద్ సెంట్రల్ కాపు సంఘం, అమీర్‌పేట ఆధ్వర్యంలో ద్వితీయ కాపు కార్తీకమాస వనభోజన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. కాపు సామాజిక వర్గంలో ఐక్యత, ఆత్మీయత, పరస్పర సహకారాన్ని పెంపొందించడంతో పాటు సమాజానికి వివిధ రంగాల్లో సేవలందిస్తున్న ప్రముఖులను గుర్తించి సత్కరించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష సేవలందించిన పలువురు ప్రముఖులను సన్మానించారు, ఏ.వి. రత్నం (కాపు సంఘ ప్రముఖులు), ఏ. రంగశ్రీ (టీటీడీ ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యురాలు), మామిడి ఫణీంద్ర వరప్రసాద లక్ష్మి (మానవతావాది, కత్తవపాడు మాజీ సర్పంచ్), ఉప్పలపాటి శరణ్ కుమార్ (ఫోరెన్సిక్ ఇన్వెస్టిగేటివ్ ఆడిటర్), కరాటం రాంబాబు (డీసీసీ మాజీ చైర్మన్, ఏలూరు), గరివిడి లక్ష్మి (ప్రముఖ జానపద గాయని), డాక్టర్ నిమ్మల వెంకట స్వామినాయుడు (సీనియర్ మెడికల్ ఆఫీసర్, ఆరోగ్య, రక్తదాన కార్యక్రమాల నిర్వాహకులు), ఉమేష్ కుమార్ ఆచంట (అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు, పర్వతారోహకుడు) తదితరులను సత్కరించనున్నారు.సంఘం కార్యవర్గంలో అధ్యక్షుడిగా మారిశెట్టి మురళీ కుమార్, ఉపాధ్యక్షులుగా పోలిశెట్టి బాల విశ్వవర్ధన్, యర్ర వెంకట నరసింహారావు, అరిగెల సూర్యకళ, గుర్రం వెంకట సత్య సూరిబాబు, ప్రధాన కార్యదర్శిగా పోతుల హరికృష్ణ, సంయుక్త కార్యదర్శులుగా బసా నరేంద్ర, గెళ్ళి దేవేంద్ర బాధ్యతలు నిర్వహించనున్నారు.ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా శిరిగినీ నాగేశ్వరరావు, గుడివాడ యువకుమార్, తిమ్మసముద్రం తే, కార్యదర్శిగా చిన్ని దేవిశెట్టి వ్యవహరించనున్నారు. కిషోర్ కుమార్ సోలాక్, నేతి మహేష్ పేర్లు కూడా కార్యవర్గ సభ్యుల జాబితాలో ఉన్నాయి.కాపు సామాజిక వర్గ అభ్యున్నతికి, యువతలో ఐక్యతా భావాన్ని పెంపొందించడానికి, సమాజ సేవా కార్యక్రమాలను విస్తృతం చేయడానికి సంఘం కృషి చేస్తోందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ వనభోజన మహోత్సవానికి కాపు సంఘ పెద్దలు, ప్రముఖులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ఆహ్వానించారు.

నీట్‌లో ఎస్ఆర్ విద్యార్థుల విజయకేతనం

72 మందికి ఎంబీబీఎస్ సీట్లు

ప్రతిభావంతులను ఘనంగా సన్మానించిన డీజీఎం భగవాన్ రెడ్డి, కోర్ డీన్ కె. శ్రీనివాస్



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి: నీట్ (యూజీ) పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్ సీట్లు సాధించిన ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులను మాదాపూర్‌లోని ఎస్ఆర్ క్యాంపస్‌లో ఘనంగా సన్మానించారు. 2024--26 విద్యాసంవత్సరంలో హైదరాబాద్ ఎస్ఆర్ కళాశాలల విభాగంలో రెగ్యులర్ ఇంటర్మీడియట్‌తో పాటు ప్రత్యేక నీట్ కోచింగ్ పొందిన విద్యార్థుల్లో 72 మంది ఎంబీబీఎస్ సీట్లు సాధించి ఎస్ఆర్ విద్యాసంస్థల ప్రతిష్ఠను జాతీయ స్థాయిలో చాటారని డీజీఎం భగవాన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల విజయమే ఎస్ఆర్ విద్యాసంస్థల లక్ష్యమని, నాణ్యమైన విద్యతో పాటు అనుభవజ్ఞులైన సీనియర్ అధ్యాపకుల బోధన, నిరంతర పర్యవేక్షణ, వారాంతపు పరీక్షలు, ప్రత్యేక స్టడీ అవర్స్, సందేహాల నివృత్తికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.విద్యార్థుల కృషి, అధ్యాపకుల అంకితభావం, తల్లిదండ్రుల నమ్మకమే ఎస్ఆర్ విజయానికి పునాది అని భగవాన్ రెడ్డి అన్నారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులను వైద్యులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా 705 మార్కులతో జాతీయ స్థాయిలో 9వ ర్యాంకు, దక్షిణ భారతదేశంలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థి సహయు ప్రతిభ పట్ల ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ ఎనగందుల వరదారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.అనంతరం డీజీఎం భగవాన్ రెడ్డి, కోర్ డీన్ కె. శ్రీనివాస్ ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ విజయాల పట్ల ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, సీఈఓ సురేందర్ రెడ్డి, నీట్ కోఆర్డినేటర్ సుధాకర్, డీజీఎంలు భగవాన్ రెడ్డి, వాసుదేవరెడ్డి, అకడమిక్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జోనల్ అధికారులు, డీన్లు, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోటి కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా.. ఇందిరమ్మ పథకంతో పేద కుటుంబాలకు భరోసా

-మత్స్యకారుల సేవలు, శ్రమ వెలకట్టలేనివి.. ప్రపంచ మత్స్యకార దినోత్సవ

-శుభాకాంక్షలు తెలిపిన..మిరియాల ప్రీతమ్



సైబరాబాద్, నవంబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిపాదించిన ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మిరియాల ప్రీతమ్ కోరారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, కుటుంబ పెద్దను కోల్పోయిన సందర్భంలో వారి కుటుంబ సభ్యులకు అండగా నిలవడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల ఉపాధి పొందే కుటుంబ సభ్యులకు సంబంధించిన నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు. అర్హత కలిగిన కుటుంబాలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బీమా పొందే వ్యక్తి వివరాలు, నామినీ వివరాలు, మొబైల్ నంబర్ వంటి అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. బీమా పొందే వ్యక్తి నామినీ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాలు, గ్రామస్థాయి అధికారులు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కార్యాలయాలు లేదా ప్రభుత్వం ఏర్పాటు చేసే ప్రత్యేక నమోదు కేంద్రాల్లో వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించే అధికారిక తేదీలు, మార్గదర్శకాల ప్రకారం నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు.“మత్స్యకారుల శ్రమకు సెల్యూట్..”ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మత్స్యకారులందరికీ మిరియాల ప్రీతమ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాదాలకు వెరవకుండా, ప్రకృతి సవాళ్లను ఎదుర్కొంటూ, కష్టనష్టాలకు కృంగిపోకుండా గంగమ్మనే నమ్ముకుని బతుకు నావను సాగిస్తున్న మత్స్యకారుల జీవితం ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజానికి ఆహార భద్రత కల్పించడంలో, ఆర్థిక వ్యవస్థకు తోడ్పడటంలో మత్స్యకారుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వారి శ్రమ, ధైర్యం, పట్టుదల వెలకట్టలేనివని కొనియాడారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వాలు మరిన్ని చర్యలు తీసుకోవాలని, వారి కుటుంబాలకు సామాజిక భద్రత, ఉపాధి అవకాశాలు, మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలని మిరియాల ప్రీతమ్ ఆకాంక్షించారు.

అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొన్న మారబోయిన రవి యాదవ్

అయ్యప్ప స్వాములకూ అన్నప్రసాదం వడ్డించిన బీఆర్ఎస్ నాయకులు

సైబరాబాద్, నవంబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తారానగర్‌లో ఆదివారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో చందానగర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుప్రజ ప్రవీణ్, శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అయ్యప్ప స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం అయ్యప్ప స్వాములకు మారబోయిన రవి యాదవ్ స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందించడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని, అయ్యప్ప స్వామివారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం ఆధ్యాత్మిక ఆనందాన్ని ఇస్తుందని వారు పేర్కొన్నారు. అయ్యప్ప స్వామివారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయుర

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

కామ్రేడ్ గులాం రసూల్ ఆశయాలను కొనసాగిద్దాం: పల్లె శేఖర్ రెడ్డి

ఘనంగా 11 వ వర్ధంతి కార్యక్రమం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 21 (లోకల్ గైడ్): సిపిఐ మాజీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ కామ్రేడ్ గులాం రసూల్ ఆశయ సాధన కోసం పనిచేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం చౌటుప్పల్ సిపిఐ మండల పార్టీ కార్యాలయంలో గులాం రసూల్ 11వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్లోరిన్ తో అల్లాడుతున్న మునుగోడు నియోజకవర్గ ప్రజలకు త్రాగు సాగునీరు కావాలని సుదీర్ఘకాలంగా ప్రజలను సమీకరించి పాదయాత్ర నిర్వహించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ప్రముఖ పాత్ర వహించారని, అదేవిధంగా రాచకొండ ప్రాంతంలో అప్పటి ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలనుకున్న ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్, క్షిపణి ప్రయోగ కేంద్రం కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేసి రద్దు చేయించిన ఘనత గులాం రసూల్ దే నన్నారు. ప్రజా జీవితంలో సర్పంచ్ గా,ఎంపీటీసీ గా,2 సార్లు జడ్పిటిసి గా అనేక పదవులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఉడత రామలింగం, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, దాసరి కృష్ణ, దాసరి మనోహర్. తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు పీఏసీఎస్ నూతన పాలకవర్గం తొలి సమావేశం

రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులోకి తీసుకొస్తాం: చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి



లోకల్ గైడ్ ఆమనగల్లు నవంబర్ 21, : ఆమనగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన పాలకవర్గం తొలి కార్యవర్గ సమావేశం శనివారం చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంఘం అభివృద్ధి, రైతులకు అందించాల్సిన సేవలు, వ్యవసాయ అవసరాలపై పాలకవర్గ సభ్యులు చర్చించారు.ఈ సందర్భంగా చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయానికి అవసరమైన సేవలను సకాలంలో అందిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా ఆన్‌లైన్ సేవలను కూడా రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చి, సహకార సంఘం ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు కాలే మల్లయ్య, పాత్లావత్ ఆనంద్ కుమార్, జి. యాదమ్మ, వి. వెంకటమ్మ, ఎన్. నారాయణ, టి. పెంటమ్మ, కె. భగవాన్ రెడ్డి, డి. బాల్ రెడ్డి, ఎన్. సీతారాం, ఎన్. నర్సింహ, ఎన్. రాజు, కె. స్టాలిన్ కిషన్, సంఘం కార్యదర్శి పద్మాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మదీనాగూడ ఆర్టీసీ కాలనీలో ఘనంగా
శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి 3వ వార్షికోత్సవం

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మిరియాల ప్రీతమ్.. భక్తులకు అన్నప్రసాద వితరణ



సైబరాబాద్, నవంబర్ 21 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మదీనాగూడ డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో కొలువై ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి దేవాలయంలో 3వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా యువ నాయకుడు మిరియాల ప్రీతమ్ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి విచ్చేసిన మిరియాల ప్రీతమ్‌కు ఆలయ నిర్వాహకులు, కాలనీ వాసులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వేద మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మూడు సంవత్సరాలుగా ఆలయంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తుల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు కాలనీ వాసుల మధ్య ఐక్యత, సోదరభావాన్ని బలోపేతం చేస్తున్నాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో మిరియాల ప్రీతమ్ పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..శ్రీ అభయ ఆంజనేయ స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో భక్తిభావంతో పాటు ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిట్టు, ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, సూర్యనారాయణ రావు, ఆలయ కమిటీ సభ్యులు, ఆర్టీసీ కాలనీ వాసులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

షీ టీమ్స్ డీకాయ్ ఆపరేషన్‌లో 52 మంది రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు

వారంలో 27 కుటుంబాలను కలిపిన కౌన్సెలింగ్ కేంద్రాలు



సైబరాబాద్, నవంబర్ 21 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సమాజ భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ సైబరాబాద్ షీ టీమ్స్ 2026 నవంబర్ 14 నుంచి 2026 నవంబర్ 20 వరకు వారం రోజుల పాటు విస్తృత చర్యలు చేపట్టాయి. వివరాలు ఇలా ఉన్నాయి. బహిరంగ ప్రదేశాల్లో అసభ్య ప్రవర్తనకు పాల్పడుతున్న వారిని పట్టుకునేందుకు 112 డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించారు. ఇందులో 52 మందిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. 35 చిన్న కేసులు నమోదు చేశారు. మిగిలిన వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. వివిధ మార్గాల ద్వారా మహిళా బాధితుల నుంచి 23 ఫిర్యాదులు అందాయి. నివారణ, అవగాహన కార్యక్రమాల్లో భాగంగా సైబరాబాద్ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. 3888 మంది పాల్గొన్నారు. మానవ అక్రమ రవాణా, బాలల అక్రమ రవాణా, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా వేధింపులు, బాల్య వివాహాలు, బాలల హక్కులు, బాల కార్మికులు, వెంబడింపు, బిచ్చగత్తెతనం, సైబర్ బెదిరింపులు, సైబర్ మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మహిళా హెల్ప్‌లైన్ 181, బాలల హెల్ప్‌లైన్ 1098, డయల్ 112, సైబర్ నేరాల నివేదనకు 1930 నంబర్ల ప్రాధాన్యతను వివరించారు. మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం 2 పిటా కేసుల్లో 3 మంది బాధితులను రక్షించింది. 5 మంది నిందితులను అరెస్టు చేసింది. భార్యాభర్తల వివాదాల్లో కుటుంబ కౌన్సెలింగ్ కేంద్రాలు 27 కుటుంబాలను కలిపేందుకు కృషి చేశాయి.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమ్మిగౌడ్ సమక్షంలో గ్రామ కమిటీ ఎన్నిక ..

లోకల్ గైడ్ నవంబర్ 22. కేసముద్రం : అన్నారం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఏకగ్రీవం,ధర్మారం ఈ ద్రా ద్వారా ఎన్నిక.... కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమ్మిగౌడ్ సమక్షంలో గ్రామ కమిటీ ఎన్నిక .. ముఖ్యఅతిదులు గా మాజీ జడ్పీటీసీ కదిర సురేందర్,కదిర ప్రవంతిప్రకాష్ , ... పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి,పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్,స్థానిక శాసనసభ్యులు డా. మురళీనాయక్,డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ ఉమా మురళీనాయక్ గారి ఆదేశాల మేరకు కేసముద్రం మండల కమిటీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో మండలం లోని అన్ని గ్రామాల నూతన కమిటీల ఎన్నికల ప్రక్రియలో భాగంగా ... కేసముద్రం మండలంలోని అన్నారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,స్థానిక సర్పంచ్ పృథ్వీరాజ్ అధ్యక్షతన,ధర్మారం గ్రామం లో గ్రామపార్టీ అధ్యక్షులు బానోత్ భాస్కర్, స్థానిక సర్పంచ్ భూక్యా ఈశ్వరమ్మ నంద్యా నాయక్ అధ్యక్షతన,మండల పార్టీ అధ్యక్షులు సమ్మిగౌడ్ సమక్షంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు కదిర సురేందర్, ప్రకాష్ గౌడ్ లతో కలిసి నూతన గ్రామ కమిటీ





ఎన్నిక నిర్వహించారు.. రెండు గ్రామల లోని సీనియర్ నాయకులు , ప్రజా ప్రతినిధులు, వార్డ్ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అందరూ కలిసికట్టుగా, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతలకు కట్టుబడి,ఎలాంటి పోటీలకు, భేషజాలకు వెళ్లకుండా మంచి మనస్సుతో, స్నేహాభావం తో సెంట్రల్ లో రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి ని,మళ్ళీ రెండవ సారి కాంగ్రెస్ పార్టీ నీ,రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఏర్పాటు లో మనమంతా భాగస్వాములు కావాలనే అంకిత భావం తో అందరూ కలిసికట్టుగా ఏకగ్రీవ తీర్మానం చేసి అన్నారం "గ్రామ పార్టీ అధ్యక్షులు గా షేక్ గౌస్ పాషా ను,ప్రధాన కార్యదర్శిగా అంబటి యాదగిరి ,ఉపాధ్యాక్షులుగా యాకన్నగౌరబోయిన శ్రీనివాస్ ,కోశాధికారిగా దాసరి రామకృష్ణ లను, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. అలాగే యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గా గౌరబోయిన ఈశ్వర్, ప్రధానకార్యదర్శి పాటి యశ్వంత్,ఉపాధ్యక్షులు గా వల్లెపు కళ్యాణ్ కోశాధికారి పిల్లలమర్రి ముఖేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు ధర్మారం గ్రామ పార్టీ అధ్యక్షులు గా ఇద్దరు గుగులోత్ పర్వా నాయక్, బోడ రమేష్ పోటి పడగా ఇద్దరిపేర్లను డ్రా తీయగా గుగులోత్ పర్వనాయక్ డ్రా లో గెలుపొందారు.. గ్రామ పార్టీ అధ్యక్షులు గా గుగులోత్ పర్వా నాయక్, ఉపాధ్యక్షులు గా బోడ రమేష్ ,ప్రధానకార్యదర్శి గా కున్సోత్ సుమన్ , కోశాధికారిగా నూణావత్ శోభన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు... అలాగే యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా భూక్యా తరుణ్, ప్రధానకార్యదర్శి కూన్సత్ వెంకన్న,కోశాధికారి గా గుగులోత్ వెంకన్న లను గ్రామ కాంగ్రెస్ పార్టీ కుటుంబసభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షులు సమ్మిగౌడ్ మరియు కదిర సురేందర్ లు మాట్లాడుతూ అధికారం లో పార్టీ లేనప్పుడు 10 సంవత్సరాలు, ఇప్పుడు 3 సంవత్సరాల నుండి ఎన్నో కష్ట, నష్టాలకు ఓర్చుకొని గ్రామ పార్టీ నీ తమ కుటుంబంగా భావించి మానుకోట శాసనసభ్యులు మురళీనాయక్, వీరి బలరాం నాయక్ గారి గెలుపులో ప్రధాన భాగస్వాములు అయినటువంటి మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు నరేటి కొమురయ్య గారి నీ,వారి గ్రామ కమిటీ మొత్తాన్ని, కాంగ్రెస్ పార్టీ కుటుంబాన్ని పేరు పేరు నా అభినందించి, శాలువాల తో సన్మానించారు...మళ్ళీ కొత్తతరానికి కూడా అవకాశం ఇవాలనే ఒక మంచి ఉదేశ్యం తో నూతన కమిటీ ఏర్పాటులో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మొత్తం ఒక్కమాట మీద ఉండి ఏకగ్రీవ తీర్మానం తో కమిటీ నీ బలపరచడం అభినందనీయమని,వారి శ్రమను గుర్తించి ,వారి అనుభవాన్ని గుర్తించి మండల కాంగ్రెస్ పార్టీ భాలోపేతానికి అవసరంగా భావిస్తున్నామని, వారికీ మండల కాంగ్రెస్ పార్టీ లో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.. నూతన గ్రామపార్టీ కమిటీ సభ్యులకు, మరియు యువజన కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు.. అలాగే నూతన కమిటీ సభ్యులు సీనియర్ల సలహాలు, సూచనలు తీసుకుంటూ, యువకులను, అనుబంధ సంఘాల పెద్దలను కలుపుకొని ఓపికతో,సంయమనము తో సమన్వయం చేసుకుంటూ పార్టీ నీ భలోపేతం చేస్తూ,కాంగ్రెస్ పార్టీ,జవీ రేవంతన్న ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ,సంక్షేమ పథకాలను సామజిక మాధ్యామల ద్వారా, గ్రామాల్లో రచ్చబండల దగ్గర ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు... ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కదిర సురేందర్,అన్నారం సర్పంచ్ పృథ్వీరాజ్,ధర్మారం సర్పంచ్ ఈశ్వరమ్మ నంద్యానాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ భాస్కర్,మాజీ సర్పంచ్ కదిర ప్రవంతి ప్రకాష్ , వార్డ్ సభ్యులు,మాజీ గ్రామ కమిటీ సభ్యులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం,యువజన నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

ఘనంగా ప్రపంచ మత్స్య కారుల ఆవిర్భావ దినోత్స వం

నారాయణపేట నవంబర్ 21: మాగనూరు మండల కేంద్రంలో ప్రపంచ మత్స్యకారుల ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగానిర్వహించారు.ఈసందర్భంగా మాగనూరు మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వ హించి బస్టాండ్ సర్కిల్లో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి మత్స్య సహకార సంఘం అధ్యక్షు లు, నారాయణపేట జిల్లా డైరెక్టర్ పుంజనూర్ ఆంజనే యులు మాట్లాడుతూ మత్స్యకారుల సమాజం సమాజానికి ఆహారాన్ని అందించే శ్రమజీవులు సమాజం తరతరాలుగా చెరువులు, నదులు సము ద్రాలపై ఆధారపడి చేపల వేటను వృత్తిగా చేసుకుం టూ జీవనం సాగిస్తున్నారు దేశ ఆర్థిక వ్యవస్థకు ఆహార భద్రతకు మత్స్యకారుల కృషి ఎంతో విలువైనది నేటికీ మత్స్యకారులు అనే క సమస్యలను ఎదుర్కొం టాఉన్నారు ,మత్స్యకారులకు సరైన ఉపాధి అవకా శాలు లేని పరిస్థితి ఉంద న్నారు. చేపల వేటకు అవసరమైన వలలు పడ వలు ఇతర పరికరాలను ప్రభుత్వం సహాయం అందించాలి, మత్స్యకార కుటుంబాలకు విద్య వైద్యం గృహ వసతి వంటి మౌలిక సదుపాయాలు కల్పించా ల్సిన అవసరం ఉందనీ అన్నారు. అదేవిధంగా వృద్ధాప్య పింఛన్లు ప్రమాద బీమా సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. మత్స్యకారుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఐక్యంగా సంఘటితమై తమ హక్కుల కోసం పోరాడాలనీ అన్నారు. మత్స్యకారులకు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా సమాన హక్కులు కల్పించాలి అని కోరారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించింది కానీ ఆ హక్కులు మత్స్యకారుల జీవితాల్లో పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు మత్స్యకారులకు విద్య వైద్యం ఉపాధి గృహ వసతి రాజకీయ ప్రతినిత్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇస్తారు ,కానీ మత్స్యకారుల కుటుంబా లకు బీసీ (డి) నుండి బిసి (ఏ) లోకిచేర్చాలని ,శాశ్వత ఉపాధి,



మెరుగైన ఆదా యం, ప్రమాద బీమా, ఆరోగ్య భద్రత వృద్ధాప్ పింఛన్లు, అందించకుండా కేవలం ప్రకటనలతో కాకుండా ఆచరణలో సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం మాజీ అధ్యక్షులు కే కృష్ణయ్య, డైరెక్టర్లు దండు ఆనం ద్ ,పాటి మీది వెంకట య్య ,గడ్డం నరేష్ , వర్కు అంజనేయులు, దండు బసవరాజ్, బులిమేని దేవప్ప ,వర్కూర్ నరేష్ ,ముదిరాజ్ సంఘం నాయకులు దండు సత్యనారాయణ, భరత్ కుమార్, పుంజనూరు మహాదేవ్ రైతు ,ఉజ్జల్లి కృష్ణయ్య, డీజిల్ సాయిబన్న ,ఆలకుంట ఆంజనేయులు పుంజనూరు బాలరాజ్ వాకిటి వాబయ్య, సేలిటీ నరసింహులు, ఉజ్జలి రాజు, గన్నెత్తి మహాదేవ్, పాటిమీదభరత్,దండు వంశీ, పుంజనూర్ సురేష్, గడ్డం గోవిందు, దండు భీమ్ రాజ్, కడచూర్ సుమన్, డొల్లే నరేష్, బులిమిని పరశు రాం, పుంజనూర్ బాబు,లంగటి జైపాల్, బింగి భాస్కర్, సుగన్నోల ఆంజనేయులు, సత్యారం కృష్ణయ్య, పాటిమీది బలరాం, కోల్పూర్ నర్సింలు, డోల్లె నర్సింలు, బొంబాయి మురళి, దండు శ్రీనివాసులు, ఒంటెలి వెంకటయ్య, పాటిమీది బాలకిష్టప్ప, దండు మహాదేవ్, లంగటి ఆంజనేయులు, షూగన్నుల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఏఐకేఎస్ మహాసభల విజయంతో రైతాంగ ఉద్యమానికి కొత్త ఊపు.

రైతులు, ప్రజలు పోరాటాలకు సిద్ధంగా ఉన్నారనే విశ్వాసం కలిగింది.

మీడియా, వాలంటీర్లు, ప్రజలు, అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు.

మీడియా సమావేశంలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్ : నల్లగొండలో ఇటీవల నిర్వహించిన అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలు చారిత్రాత్మకంగా విజయవంతమయ్యాయని, ఈ మహాసభలు రైతాంగ ఉద్యమానికి కొత్త ఉత్సాహాన్ని, కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపాయని ఆహ్వాన సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మహాసభల విజయంతో రైతులు, ప్రజలు తమ వెనుక బలంగా ఉన్నారనే విశ్వాసం మరింత పెరిగిందని, భవిష్యత్తులో రైతాంగ, ప్రజా సమస్యలపై మరింత ఉధృతంగా పోరాటాలు నిర్వహిస్తామని నాయకులు ప్రకటించారు.నల్లగొండ నగరంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జూలకంటి రంగారెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సీపీ ఐ ఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడారు. మహాసభల విజయానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.నల్లగొండలో ఏఐకేఎస్ జాతీయ మహాసభలను విజయవంతంగా నిర్వహించడం జిల్లా ప్రజలందరూ గర్వించదగిన విషయమని ఆహ్వాన సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మహాసభల నిర్వహణపై తొలినాళ్లలో అనేక సందేహాలు, సవాళ్లు ఎదురయ్యాయని, ఇంత పెద్ద కార్యక్రమానికి అవసరమైన వసతులు, ఆర్థిక వనరులు సమకూర్చగలమా? లక్ష మందిని సమీకరించగలమా? అనే ప్రశ్నలు వచ్చాయని గుర్తుచేశారు. అయితే రైతులు, ప్రజలు, వివిధ వర్గాల సహకారంతో వాటన్నింటినీ అధిగమించి మహాసభలను ఘనంగా నిర్వహించగలిగామని తెలిపారు.రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, మధ్యతరగతి, సంపన్న వర్గాలు సైతం రైతుల సభగా భావించి సహకరించారని చెప్పారు. ఫంక్షన్ హాళ్ల నిర్వాహకులు, లాడ్జీల యజమానులు సరసమైన ధరలకు వసతులు కల్పించారని, వైద్యులు



సేవలందించారని, మున్సిపల్ యంత్రాంగం, అగ్నిమాపక శాఖ, ఇతర ప్రభుత్వ విభాగాలు సహకరించాయని వివరించారు. కలెక్టర్, మేయర్ అగ్రిషో ప్రారంభోత్సవంలో పాల్గొనడం, అధికారులు అందించిన సహకారం అభినందనీయమన్నారు. మహాసభల నిర్వహణలో అన్ని అనుమతులు తీసుకొని, నిబంధనల ప్రకారమే కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.రైతులు, ప్రజలు పెద్దఎత్తున ర్యాలీలు, బహిరంగ సభల్లో పాల్గొనడం గత పోరాటాల చరిత్రను గుర్తుచేసిందన్నారు. ఈ మహాసభలతో రైతుల్లో కదలిక, కార్యకర్తల్లో ఉత్సాహం పెరిగిందని, ప్రజలు తమ వెంట ఉన్నారనే నమ్మకం కలిగిందని చెప్పారు. భవిష్యత్తులో రైతాంగ, ప్రజా సమస్యలపై నిజమైన పోరాటాలు చేపడితే ప్రజలు పెద్దఎత్తున అండగా నిలుస్తారనే విశ్వాసం ఏర్పడిందన్నారు.రైతాంగ సమస్యలపై 15 తీర్మానాలు.. దేశవ్యాప్త పోరాటాలు : ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మహాసభల ప్రచారాన్ని వంద రోజులుగా ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్లారని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. ర్యాలీ, బహిరంగ సభ, ప్రతినిధుల సభ, అగ్రిషో, ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలన్నీ అనుకున్నదానికంటే విజయవంతమయ్యాయని తెలిపారు.సుమారు రెండు లక్షల రైతు కుటుంబాలు మహాసభకు సహకరించగా, నల్లగొండ జిల్లాలోనే లక్ష రైతు కుటుంబాలు భాగస్వాములయ్యాయని వివరించారు.125 స్టాళ్లతో నిర్వహించిన అగ్రిషో ద్వారా ఆధునిక వ్యవసాయ యంత్రాలు, శాస్త్రీయ సాగు పద్ధతులు, విత్తనాలు, ఎరువులు, నీటి వినియోగం, విద్యుత్ తదితర అంశాలపై వేలాది మంది రైతులకు అవగాహన కల్పించామన్నారు.ఫొటో ఎగ్జిబిషన్, కార్టూన్లు, కళాకారుల ప్రదర్శనలు, వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నాటకం ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయని చెప్పారు.మహాసభల నిర్వహణలో 6 వందల మంది వాలంటీర్లు, వంద రోజులుగా శ్రమించిన రైతు సంఘం, ప్రజాసంఘాల కార్యకర్తల కృషి మరువలేనిదని పేర్కొంటూ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ కందాల ప్రమీల, బండ శ్రీశైలం, ఎండీ హాశం, పాలడుగు ప్రభావతి, ఎండీ సలీం, దండంపెల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహేందర్ కుటుంబానికి అండగా నిలిచిన: అర్థ వెంకట్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రశాంతి చౌటుప్పల్ నవంబర్ 22 (లోకల్ గైడ్): చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ ఇటుకమల్ల మహేందర్ గత కొన్ని రోజులుగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి అర్థ వెంకట్ రెడ్డి ఆదివారం మహేందర్ కుటుంబాన్ని వారి స్వగృహంలో కలిసి పరామర్శించారు.మహేందర్ సతీమణి కూడా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. ఇద్దరు ఆడపిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. వారి కుటుంబ పరిస్థితి చూసి కలత చెందిన అర్థ వెంకటరెడ్డి వెంటనే స్పందించి 15 వేల నిత్యవసర వస్తువులను వారికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని పేర్కొన్నారు. తనతో పాటు కష్టాల్లో ఉన్న ఆ కుటుంబానికి దాతలు ఎవరైనా సహకరించాలని కోరారు.కష్టాల్లో ఉన్న తమ కుటుంబానికి చేయూత అందించినందుకు మహేందర్ కుటుంబం ఈ సందర్భంగా అర్థ వెంకటరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ రావుల స్వామి, మాజీ కౌన్సిలర్ బత్తుల విజయలక్ష్మి, బాలరాజు గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల లింగస్వామి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ఇప్ప వెంకటేశం, మున్సిపల్ అధికార ప్రతినిధి సామకుర యాదయ్య, సీనియర్ నాయకులు బాబు, 15వ వార్డు అధ్యక్షులు ఉదయ్ సురేష్, ఎస్సీ సెల్ మున్సిపల్ అధ్యక్షుడు బొజ్జ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల గడువు తీరలేదా.. కాంగ్రెస్ ను ప్రశ్నించిన నందు నామాజీ



నారాయణపేట నవంబర్ 22: ఎన్నికల్లో గెలిపిస్తే వందరోజుల ఆరు గ్యారెంటీలు,హామీలన్నీ అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మూడేళ్లు గడిచిన వంద రోజుల గడువు తీరలేదా అని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామా జీ ఒక ప్రకటనలో ప్రశ్నించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ మరిచి పోయింది ఆపార్టీకి అధికారంలో కొనసాగే అర్హత లేదని అన్నారు.ప్రజలు బుద్ధి కోరారు.హామీల అమలు లో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం అయిం దనీ విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడిచిన ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తి గా విఫలమైందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి న ఆరు గ్యారంటీలను నేటి కీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు.కళ్యాణలక్ష్మి పథ కం ద్వారా తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి అమ లు చేయడం లేదని, అత్తా కోడళ్లకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, సామాజిక భద్రత పెన్షన్ల పెంపు, 24 గంటల నాణ్యమైన విద్యు త్ సరఫరా, నిరుద్యోగ భృతి,విద్యార్థినులకు స్కూటీలు, అంబేద్కర్ దళిత బంధు వంటి హామీ లను ఇప్పటికీ నెరవేర్చలే దని విమర్శించారు. జిల్లా కేంద్రంలో పూర్తిస్థాయి ప్రభు త్వ ఆసుపత్రి లేదని, ప్రజల కు అవసరమైన వైద్య సదు పాయాలు అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయం సహా అనేక ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు లేకపోవ డం దురదృష్టకరమని, పేరు కే జిల్లా కేంద్రంగా ఉందని, కానీ అందుకు తగిన మౌలి క సదుపాయాలు కల్పించ డంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు.ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను తక్షణమే అమ లు చేయాలని, నారాయణ పేట జిల్లా అభివృద్ధికి అవ సరమైన నిధులు కేటాయిం చి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలనిడిమాండ్ చేశారు.కాగా రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలని కోరారు.

సత్తుపల్లిలో కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన



సత్తుపల్లి, నవంబర్ 22: లోకల్ గైడ్ : సత్తుపల్లి పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలో కుమ్మరి, శాలివాహనుల ముద్దుబిడ్డ, రామాయణాన్ని రచించిన మహనీయురాలు శ్రీశ్రీశ్రీ కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ గారి విగ్రహ నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గారు పాల్గొని విగ్రహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గం ప్రజలకు, ముఖ్యంగా కుమ్మరి, శాలివాహనుల సామాజిక వర్గానికి గర్వకారణమైన కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ గారి సేవలను, సాహిత్య రంగానికి వారు అందించిన విశిష్టమైన కృషిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కుమ్మరి, శాలివాహన సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. ఆర్టీసీ బస్సు ఢీకొని యువ ఉద్యోగి మృతి

-మోటార్‌సైకిల్‌పై వెళ్తుండగా వెనుక చక్రం తలపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి



సైబరాబాద్ నవంబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న 22 ఏళ్ల యువ ఉద్యోగి ప్రాణాలు కోల్పోయాడు. మియాపూర్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన జె.భరత్ కుమార్ (22) ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఆదివారం ఉదయం సుమారు 9:30 గంటల సమయంలో కేపీహెచ్‌బీ నుంచి ఆల్విన్ ఎక్స్ రోడ్డు వైపు తన మోటార్‌సైకిల్‌పై కార్యాలయానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో మియాపూర్‌లోని వైసీ రెడ్డి మెగాహిల్స్ భవనం ఎదురుగా చేరుకోగానే, టీజీ 09 జెడ్ 0627 నంబర్ గల ఆర్టీసీ బస్సు డ్రైవర్ ఎం.నారాయణ అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ భరత్ కుమార్ మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. దీంతో భరత్ కుమార్ రోడ్డుపై పడిపోగా, బస్సు వెనుక కుడివైపు చక్రం అతని తలపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి తండ్రి జెనిగె అశన్న (48), స్వగ్రామం చిన్నమందడి గ్రామం, పెద్దమందడి మండలం, వనపర్తి జిల్లా, ఇచ్చిన ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు మధ్యాహ్నం 1.00 గంటకు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై క్రైమ్ నంబర్ 1656/2026 కింద బీఎన్ఎస్ సెక్షన్ 106(1) ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మియాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్.జయరాం తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

కోయిల్ సాగర్ నీటిని తరలిస్తే ఉద్యమిస్తాం

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అడ్డుకోవాలి నారాయణపేట పై సి ఎం వివక్ష



నారాయణపేట నవంబర్ 22 : కొడంగల్ ఎత్తిపోతల పథకానికి కోయిల్ సాగర్ నీటిని తరలిస్తే బి ఆర్ ఎస్ చూస్తూ ఊరుకోదు అని ఉద్యమిస్తామని నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు.నారాయణపేట,దేవరకద్ర ప్రాంతాలకు తీరని నష్టమని నీటి తరలింపును కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.ఆదివారం ఆయన నారాయణపేట జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో విలేకరుల సమావే శంలోమాట్లాడుతూ కాంగ్రె స్ అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి ఎన్నికల్లో చెప్పింది ఒక్కటి చేసేది మరొకటిగా ఉందన్నారు. ఎన్నికలో రేవంత్ రెడ్డి కొడంగల్, నారాయణపేట రెండు కళ్ళ కంటివని అన్నా రు. కానీ నేడు నారాయణ పేట నియోజకవర్గాన్ని పట్టించుకోవడంలేదన్నారు. ఉద్దేశపూర్వకంగా 1.32 లక్షల ఎకరాలకు నీరు అందించే పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రేవంత్ రెడ్డి పక్కన పెట్టారన్నారు. నారా యణపేట నియోజకవర్గ ప్రజలను మభ్య పెట్టి ఒక ఒక్క ప్రణాళికతో కొడంగల్ కు నీళ్లు తీసుకొని వెళ్తున్నా రన్నారు. కాంగ్రెస్ ఎమ్మెలకు తెలియకుండా కోయిల్ సాగర్ నుంచి కొడంగల్ కు నీళ్లు తీసుకొని వచ్చేందుకు టెండర్ వేయడం జరిగింద ని అన్నారు. 2.1 టి ఎం కెపాసిటీ కల్గిన కోయిల్ సాగర్ ప్రాజెక్టు కు రెండు మోటార్లు ఆన్ చేసి 24 గంటల పాటు నడిపితే ప్రాజెక్ట్ నిండాదానికి దాదా పు రెండు నెలల పది రోజు లు అవుతుందనీ అన్నారు. పంటలు వేసి 42 రోజుల తర్వాత రైతులు లొల్లి చేస్తే అప్పుడు మోటార్లు ఆన్ చేసారని అన్నారు. మరికల్ రైతులు ధర్నా చేస్తే రెండవ మోటార్ అన్ చెసి వారం రోజులకే మోసేశారాన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు రెండు పంటల కు నీళ్లు ఇవ్వడం జరిగిం దని అన్నారు. దీని ద్వారా 12 వేల ఎకరాల నుంచి 50 వేల ఎకరాలకు తీసుకెళ్లడం జరిగిందన్నారు. కొడంగల్ కు సాగునీరూ, తాగునీటి కోసమని అబద్దాలు చెప్పి లగచర్ల ఇండస్ట్రీకి, హకీమ్ పేట ఎడ్యుకేషన్ హబ్ కు తీసుకెల్లాడానికి టెండర్లు వేయడం జరిగిందని అన్నా రు. ప్రతి రోజు 40 ఎం.ఎల్. డి నీటిని కొడంగల్ కు తీసు కెల్లాడానికి ప్రణాళిక వేస్తు న్నారని అన్నారు. దీనిపై నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి నారాయణపేట రైతులకు ఏం సమాధానం చెబుతారన్నారనీ ప్రశ్నించారు. కోయిలకొండ, మద్దూరు, దన్వాడ, కొత్త పల్లి, గుండుమల్ మండ లాలు తాగునీటికి కోయిల్ సాగర్ పై ఆధారపడ్డ యన్నారు. ఇవ్వన్ని మండలాలను కాదని కొడంగల్ కు తీసుకెళ్లడం వల్ల ఆయా మండలాల ప్రజలు, రైతులు నష్ట పోతారని అన్నారు. 50 వేల ఎకరాల పంటలు పండించే రైతుల పరిస్థితి ఏమిటన్నారు.ఈవిషయంపై నారాయణపేట, దేవర కద్ర ఎమ్మెల్యేలు పర్ణిక రెడ్డి, మధుసూదన్ రెడ్డి లు సమాధానం చెప్పాలన్నా రు. ఎమ్మెల్యేలకు తెలిసి జరిగితే ఎందుకు అడ్డుకోలే దని అన్నారు. ఒక వేల తెల్వకుండా జరిగితే ఇప్పు డైనా ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు సమాధానం చెప్పాలన్నా రు. ప్రాజెక్టు పనులే పూర్తి స్థాయిలో ప్రారంభం కాలేదు అప్పుడే నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని 14 వందల కోట్ల నుంచి 6 వేల కోట్ల వరకు పెంచడం జరిగిందన్నారు. కొడంగల్ కు నీటిని తర లించడంలో తమకు అభ్యం తరం లేదని కానీ 7 టి.ఎం. సి ల నికర జలాల నుంచి తీసుకెళ్కుండా 2 టిఎంసీ లు ఉన్న కోయిలసాగర్ నుంచి తీసుకెళ్లడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. నారాయణ పేట, దేవరకద్ర నియోజక వర్గ రైతుల పరిస్థితి ఏమి టన్నారు. బిఆర్ఎస్ హయంలోనే కోయిల్ సాగర్ మెయిన్ కెనాల్ లకు సిమెంట్ లైనింగ్ పనులు చేయడం జరిగిందన్నారు. ఊక చెట్టు వాగు పైన 17 చెక్ డ్యాం లు కట్టడం జరి గిందన్నారు. ఇసుక తరలిం చడం పై బిఆర్ఎస్ నాయ కులు ప్రశ్నిస్తే, ఇసుక తీయ డం వల్ల నీటి శాతం పెరుగు తుందని కాంగ్రెస్ నాయకు లు మాట్లాడడం హాస్యాస్ప దమని అన్నారు. నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం నుంచి కొడంగల్ కు తాగునీటిని తీసుకల్లనారు. అంతే కాని కోయిల్ సాగర్ నుంచి తీసు కెళ్ళడానికి వీలు లేదనన్నా రు. కోయిల్ సాగర్ నుంచి నీటిని తీసుకెళ్లి రైతుల కడుపు కొట్టవద్దన్నారు. ఇప్పటికీ రెండు కళ్ళు అని చెప్పి నారాయణపేట నియోజకవర్గ రైతుల కంటికి సున్నం కొట్టడం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా నారాయణ పేట, దేవరకద్ర నియోజక వర్గ ఎమ్మెల్యేలు ఆదుకోవా లన్నారు. లేకపోతే ఆయా నియోజకవర్గ రైతుల తర పున తెలంగాణ ఉద్యమం లాగా మరో ఉద్యమం చేస్తా మన్నారు. అన్ని పార్టీలను కలుపుకొని పోయి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేస్తా మనీ హెచ్చరించారు. రైతు ల శ్రేయస్సు ముఖ్యమని అందుకోసం బిఆర్ఎస్ పార్టీ ఎంత వరకైనా వెళ్తామన్నారు. సీఎం ను కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఒప్పిం చి కొయిలోసాగర్ నుంచి నీటిని తరలించే ప్రక్రియను అపాలన్నారు. దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆలా వెంకటేశ్వర్ రెడ్డి ముందే హెచ్చరించారని అన్నారు. మూడు రోజుల్లో ఆపుతు న్నట్లు ప్రకటన వెలువడ కపోతే తామే రైతుల తర పున ఆందోళన చేస్తామ న్నారు. కొడంగల్ కు నీళ్లు తీసుకెళ్లాలనే ఉద్దేశ్యంతోనే రెండవ పంట వేయరాదని కాంగ్రెస్ ప్రభుత్వం పన్నాగం పడుతున్నట్లు తెలుస్తుంద న్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి అమ్మకోళ్ల శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పిల్లలపై లైంగిక నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ డాక్టర్ వినీత్



యూనారాయణపేట నవంబర్ 22 : చిన్నారులపై జరిగే లైంగిక వేధింపులు, లైంగిక దాడులను అరికట్టి, వారికి రక్షణ కల్పించేందుకు పోక్సోచట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాల ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. పిల్లల భద్రత కేవలం పోలీ సుల బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,విద్యాసంస్థలు, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసు కోవాలని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న బాలబాలికలపై జరిగే లైంగిక వేధింపులు, లైంగిక దాడులు, అసభ్యంగా తాకడం, లైంగిక ఉద్దేశంతో అనుచితంగా ప్రవర్తించడం, అశ్లీల చిత్రాలు లేదా వీడియోలు చూపించడం వంటి నేరాలను అరికట్టేందుకు పోక్సో చట్టం అమల్లో ఉందని తెలిపారు. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహ పూర్వకంగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకో వాలని, పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మధ్య తేడాను చిన్న వయస్సు నుంచే వివరించాలనిసూచించారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినా, అసభ్యంగా తాకినా, బెదిరించినా భయపడకుండా తల్లిదం డ్రులకు లేదా నమ్మకమైన పెద్దలకు చెప్పేలా పిల్లలకు ధైర్యం కల్పించాలన్నారు. అపరిచితులు ఇచ్చే బహు మతులు, చాక్లెట్లు స్వీకరిం చకూడదని, ఎవరైనా రహ స్యంగా ఉంచాలని ఒత్తిడి చేసినా వెంటనే కుటుంబ సభ్యులకుతెలియజేయాలని పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు.అదేవిధంగా సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్ ద్వారా పరిచయమయ్యే అపరిచితులతో వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, వీడియోలుపంచుకోరాదని, అనుమానాస్పద సందేశా లు లేదా వేధింపులు ఎదు రైతే వెంటనే పెద్దలకు తెలి యజేయాలనిసూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు పోక్సో చట్టం పై అవగాహనకార్యక్రమాలు నిర్వహించాలని, పిల్లలు తమ సమస్యలను స్వేచ్ఛ గా చెప్పుకునేలా భద్రమైన వాతావరణాన్నికల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు.పిల్లలపై లైంగిక వేధింపుల విషయం తెలిసినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, బాధిత చిన్నారులను నిందించకుం డా వారికి అండగా నిల వాలని ఎస్పీ కోరారు. బాధితుల పేర్లు, ఫొటోలు, చిరునామా, పాఠశాల వివరాలు వంటి గుర్తింపును వెల్లడించే సమాచారాన్ని సోషల్ మీడియాలో ప్రచా రం చేయకూడదని, వారి గోప్యతను కాపాడాలని తెలిపారు.ఎక్కడైనా చిన్నా రులపై లైంగిక వేధింపులు లేదా దాడులు జరుగుతు న్నట్లు తెలిసినా,బాధితులు సహాయం కోరినా వెంటనే పోలీసులకు లేదా అత్యవ సర పోలీస్ సహాయ నంబర్ 112కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. చిన్నారుల కు సురక్షితమైన వాతావర ణాన్ని కల్పించడం, వారి హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.చిన్నారుల భద్రత మనంద రి బాధ్యత -- బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల న్నారు

సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకువచ్చిన గ్రామస్తులు



నారాయణపేట నవంబర్ 22: గ్రామ భద్రత కోసం మాగనూరు మండలం కొత్తపల్లి గ్రామస్థులంతా ఐక్యంగా ముందుకు వచ్చారు.ఆదివారం పోలీసులుగ్రామంలో సమావేశం నిర్వహించారు. ఎస్ఐ మహేందర్ రెడ్డి, కానిస్టేబుల్ కృష్ణప్రసాద్, సర్పంచ్ మహాదేవమ్మ, ఉప సర్పంచ్ శంకర్ రెడ్డి, పిఏ సిస్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ తిమ్మప్ప, మాజీ ఉప సర్పంచ్ శంకర్, పార్టిలేజర్స్ శేఖర్, హను మంత్, తయప్ప గ్రామపెద్ద లు లక్ష్మప్ప మహమ్మద్, యువకులు ఆటో యూని యన్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు సిసి కెమెరాల నిర్వాహకుడు రాజశేఖర్ పాల్గొన్నారు. గ్రామములోని సీసీ కెమె రాల ఏర్పాటు ఆవశ్యకత గురించి చర్చించి అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు వలువురు స్వచ్ఛందంగా విరాళాలు అందించడానికి ముందుకు వచ్చారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయ డానికి సీసీ కెమెరా నిర్వాహకుడు రాజశేఖర్ కి అడ్వాన్స్ గా 57వేల నగదు అందజేశారు. గ్రామ భద్రత కోసం గ్రామస్థులంతా ఐక్యంగా ముందుకు రావ డం పై గ్రామా పాలక వర్గం హర్షం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమానికి సహకరిం చిన ప్రతీ ఒక్కరికీ గ్రామ పాలకవర్గం పోలీస్ శాఖ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణలో బీజేపీ వంద శాతం విజయం సాధిస్తుంది.. అమిత్ షా

కేంద్ర హోంమంత్రి వ్యాఖ్యలకు మద్దతు తెలిపిన బీజేపీ నేత.. గుండె గణేష్ ముదిరాజ్



శేరిలింగంపల్లి, నవంబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : మియాపూర్ కు చెందిన బీజేపీ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణలో రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ వంద శాతం విజయం సాధిస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేసిన వ్యాఖ్యలకు బీజేపీ నేత గుండె గణేష్ ముదిరాజ్ మద్దతు తెలిపారు. తెలంగాణలో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. డీలిమిటేషన్ ప్రక్రియ అనంతరం తెలంగాణలో బీజేపీలోకి భారీగా చేరికలు ఉంటాయని, ప్రతి జిల్లాలో బలమైన నాయకులు పార్టీలో చేరబోతున్నారని అమిత్ షా పేర్కొన్నట్లు గుండె గణేష్ ముదిరాజ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రాజకీయాలపై ప్రత్యేక దృష్టి సారించి, పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే బాధ్యతను తానే తీసుకుంటానని అమిత్ షా ప్రకటించడం రాష్ట్ర బీజేపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందన్నారు.బిఅమిత్ షా చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో బీజేపీ భవిష్యత్తుపై పార్టీ అధిష్ఠానం ఎంతటి విశ్వాసంతో ఉందో స్పష్టం చేస్తున్నాయని గుండె గణేష్ ముదిరాజ్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, బీజేపీ విధానాలు, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని అన్నారు. అమిత్ షా నాయకత్వంలో తెలంగాణలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి పలువురు కీలక నాయకులు బీజేపీలో చేరే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ వంద శాతం విజయం సాధిస్తుందన్న అమిత్ షా మాటలు నిజమవుతాయని, రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని గుండె గణేష్ ముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు.

జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల్లో కాటారం మండలం అమ్మాయి అనయకు గోల్డ్ మెడల్

360కి 357 స్కోర్ సాధించి సత్తా చాటిన రామిళ్ల అనయ

లోకల్ గైడ్ కాటారం, హైదరాబాద్‌లోని కొల్లూరులో ఈ నెల 21, 22 తేదీల్లో నిర్వహించిన ఇంటర్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్ జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల్లో ఘట్టేశ్వర్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన కాటారం మండలం గారేపల్లి గ్రామానికి చెందిన రామిళ్ల అనయ బంగారు పతకం సాధించి ప్రతిభ చాటింది. అండర్-13 విభాగంలో పోటీపడిన అనయ 360 పాయింట్లకు గాను 357 పాయింట్లు సాధించి అద్భుత విజయాన్ని అందుకుంది. జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి తన పాఠశాలతో పాటు స్వగ్రామమైన గారేపల్లికి గర్వకారణంగా నిలిచింది. కాటారం మండలం గారేపల్లి గ్రామానికి చెందిన రామిళ్ల రాజశేఖర్ కుమార్తె అనయ, కోచ్ నాగేష్ మార్గదర్శకత్వంలో ఈ ఘనత సాధించింది. అనయ విజయంతో తల్లిదండ్రులు, గ్రామస్థులు, పాఠశాల ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

వివాహ వేడుకల్లో పాల్గొని

నూతన వధూవరులను ఆశీర్వదించిన మారబోయిన రవి యాదవ్

నూతన దంపతుల జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్ష



సైబరాబాద్, నవంబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్ వికారాబాద్ ప్రాంతంలో నిర్వహించిన పలు వివాహ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆత్మీయంగా అభినందించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన దంపతుల వైవాహిక జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పరస్పర అనురాగం, ఐకమత్యంతో కలకాలం కొనసాగాలని మారబోయిన రవి యాదవ్ మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. జీవితంలో ప్రతి అడుగులో ఒకరికొకరు తోడుగా నిలుస్తూ ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆయనను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఆప్యాయంగా ఆహ్వానించి సత్కరించారు.

బంజారా బిడ్డల అభ్యున్నతే లక్ష్యం.. బానోత్ సుందర్ లాల్ భరోసా!

రఘునాథపాలెంలో బంజారా వన సమారాధనకు హాజరు.. ఘనంగా సన్మానించిన నిర్వాహకులు



ఖమ్మం, నవంబర్ 22 (లోకల్ గైడ్) : బంజారా సమాజ అభ్యున్నతి, ఐక్యత, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని వైరా నియోజకవర్గం, జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బానోత్ సుందర్ లాల్ భరోసా ఇచ్చారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని ఆర్‌బీజీ మామిడి తోటలో నిర్వహించిన బంజారా వన సమారాధన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా బానోత్ సుందర్ లాల్ మాట్లాడుతూ బంజారా సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని, మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతికి ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమానికి తన వంతుగా సహాయ సహకారాలు అందించారు. అనంతరం నిర్వాహకులు బానోత్ సుందర్ లాల్‌ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్ర

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో లాడ్జీల తనిఖీలు

తనిఖీలను ప్రశంసించిన డీసీపీ సీహెచ్ శ్రీనివాస్



శేరిలింగంపల్లి, నవంబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాడ్జీలలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చందానగర్ సీఐ శ్రీధర్ కుమార్ పర్యవేక్షణలో ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా లాడ్జీలలోని రిజిస్టర్లను, అతిథుల వివరాలను, గుర్తింపు కార్డులను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. లాడ్జీలకు వచ్చే వ్యక్తుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, సరైన గుర్తింపు పత్రాలు తీసుకున్న తర్వాతే గదులు కేటాయించాలని నిర్వాహకులకు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆదేశించారు. అలాగే లాడ్జీలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని, పోలీసుల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణలో భాగంగా ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన ఈ తనిఖీలను డీసీపీ సీహెచ్ శ్రీనివాస్ ప్రశంసించారు. పోలీసు అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తూ, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నేరాల నియంత్రణకు ముందస్తు తనిఖీలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

పోలియో రహిత సమాజ నిర్మాణమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం -ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



రాజేంద్ర నగర్, (లోకల్ గైడ్) : పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే శ్రీ టి. ప్రకాష్ గౌడ్ కాటేదాన్ లో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, పోలియో మహమ్మారి లేని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, స్థానిక నాయకులు గట్టయ్య, బస శ్రీనివాస్, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రూ.8 వేల ఆర్థిక సాయం అందజేసిన మండల కాంగ్రెస్ నాయకులు



మిడ్జిల్ నవంబర్ 22(లోకల్ గైడ్) : మిడ్జిల్ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మల్లెపోగు ముత్యాలు మృతి చెందారు. ఆయన మరణవార్త తెలుసుకున్న మిడ్జిల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచనపల్లి గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి అండగా నిలుస్తూ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.8 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మిడ్జిల్ మండల అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్, మిడ్జిల్ మాజీ మండల అధ్యక్షులు తంగేళ్ల అల్వాల్ రెడ్డి, మిడ్జిల్ మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య, మండల ఉపాధ్యక్షుడు వెంకట శివప్రసాద్, అయ్యాలు, చెన్నయ్య, జాంగిర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మాదిగ విద్యార్థి సమాఖ్య తిప్పర్తి మండల సంఘం ఏకగ్రీవ ఎన్నిక.

మాదిగ విద్యార్థి సమైక్య తిప్పర్తి మండల అధ్యక్షుడుగా కొత్తపల్లి శివ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : తిప్పర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో మాదిగ విద్యార్థి సమాఖ్య మండల సంఘం ఎన్నిక సమావేశం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల ప్రధాన కార్యదర్శి నల్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల బాధ్యులు మల్లెపల్లి రాంబాబు మాదిగ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మల్లెపల్లి రాంబాబు, నల్ల శ్రీనివాస్ మాదిగలు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా విద్యారంగంలో ముందుకు పోవాలని, తమ లక్ష్యాలను సాధించాలని, సామాజిక బాధ్యతగా సమాజంలోని అస్పృశ్యత, మత దురహంకారం లేని, సాంఘిక, ఆర్థిక, రాజకీయ అసమానతలు లేని, మహనీయులు కలలుగన్న నూతన సమ సమాజం వైపు అడుగులు వేయాలని, సమ సమాజ స్థాపనలో విద్యార్థుల పాత్ర కీలకమైనదని అన్నారు. సమ సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన మాయూాదిగ విద్యార్థి సమాఖ్య మండల సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాదిగ విద్యార్థి సమాఖ్య మండల అధ్యక్షులుగా కొత్తపల్లి శివ, ఉపాధ్యక్షులుగా బండి రోహిత్, పేరపాక రవితేజ, ప్రధాన కార్యదర్శిగా కిన్నెర సందీప్, కార్యవర్గ సభ్యులుగా మామిడి గోపీచంద్, దారముల వర్షిత్, పాలడుగు రాంబాబు, బండి నవీన్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనుభవజ్ఞ నాయకులు కొత్తపల్లి సైదులు, కిన్నెర వేణు కుమార్, గడ్డం ప్రవీణ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు ఇంజమూరి వెంకన్న, కందుల సైదులు, దుబ్బ ప్రసాద్, గంటెకంపు రవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారికి 121 కిలోల బంగారు ఆభరణాల విరాళం

రూ.150 నుంచి 160 కోట్ల విలువైన 45 ఆభరణాలు

ఆలయ చరిత్రలోనే అతిపెద్ద కానుకగా టీటీడీ వెల్లడి



తిరుమల, నవంబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారికి ఓ భక్తుడు అత్యంత విలువైన బంగారు ఆభరణాలను విరాళంగా సమర్పించేందుకు ముందుకు వచ్చారు. నవంబర్ 26వ తేదీన స్వామివారికి ఏకంగా 121 కిలోల బంగారు ఆభరణాలను అందజేయనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించింది. ఈ భారీ విరాళం ప్రస్తుతం భక్తుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. టీటీడీ తెలిపిన వివరాల ప్రకారం, ఈ బంగారు ఆభరణాల మొత్తం విలువ సుమారు రూ.150 కోట్ల నుంచి రూ.160 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. మొత్తం 9 సెట్లుగా రూపొందించిన 45 రకాల ఆభరణాలను భక్తుడు శ్రీవారి పాదాల చెంత సమర్పించనున్నారు. నవంబర్ 26న అధికారికంగా ఈ ఆభరణాలను స్వామివారికి అందజేయనున్నట్లు సమాచారం. శ్రీవారి పట్ల భక్తితో ఇంతటి విలువైన బంగారు ఆభరణాలను సమర్పించేందుకు భక్తుడు ముందుకు రావడం విశేషంగా నిలుస్తోంది. తిరుమల ఆలయ చరిత్రలో ఇప్పటివరకు అందిన విరాళాల్లో ఇదే అతిపెద్ద విరాళమని టీటీడీ పేర్కొంటోంది. ఈ కానుక ద్వారా శ్రీవారి ఆభరణాల సంపద మరింత పెరగనుంది. కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన తిరుమల శ్రీవారికి దేశవిదేశాల నుంచి భక్తులు వివిధ రూపాల్లో కానుకలు సమర్పిస్తుంటారు. అయితే 121 కిలోల బంగారంతో కూడిన ఈ భారీ విరాళం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ విరాళం వివరాలు, ఆభరణాల సమర్పణ కార్యక్రమంపై భక్తులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

మణెమ్మకు పెన్షన్ ప్రొసీడింగ్ పత్రం అందజేత

మిడ్జిల్‌లో లబ్ధిదారురాలికి పత్రం అందించిన సర్పంచ్ ఎడ్ల శంకర్



మిడ్జిల్ నవంబర్ 22(లోకల్ గైడ్): మండల కేంద్రంలోని 1వ వార్డుకు చెందిన బరిగెల మణెమ్మకు పెన్షన్ ప్రొసీడింగ్ పత్రాన్ని ఆదివారం గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్ అందజేశారు. వార్డు సభ్యుడు రమేష్‌తో కలిసి మణెమ్మకు పత్రాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎడ్ల శంకర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రమేష్, భీమయ్య, రాములు, మల్లేష్, గిరి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత



కృష్ణ లోకల్ గైడ్ నవంబర్ 22: కృష్ణ మండలం హిందూపూర్ శివారులో టయి రోడ్డు పోలీసులు దాడి చేసి ఇసుక లోడ్ తో వెళుతున్న టిప్పర్ ను పట్టుకున్నారు.శనివారం రాత్రి 9 గంటల నుండి బ్లూకో ల్ట్ విధులు నిర్వహి స్తున్న పోలీస్ సిబ్బంది ఎచ్ సి కే శ్రీధర్ ఆదివారం ఉద యం సుమారు 5 గంటల సమయంలో హిందూపూర్ గ్రామ శివారులోని టై-రోడ్డు వద్ద గస్తీ నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా వస్తున్న ఒక టిప్పర్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందు లో ఇసుక లోడ్ ఉన్నట్లు గుర్తించారు.సదరు టిప్పర్ వాహనం నంబర్ కే ఏ 33 సి 7677 కాగా, వాహన డ్రైవర్ నాల్వార్ కు చెందిన చంద్రప్ప . అలాగే టిప్పర్ యజమాని బాబప్ప దిగా తేలింది.విచారణలో భాగంగా గుడెబల్లూరు గ్రామ శివారులో కృష్ణా నది పరివాహక ప్రాంతం నుండి ఎటువంటి ప్రభుత్వ అను మతులు లేకుండా అక్రమం గా ఇసుకను తవ్వి తరలి స్తున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు.ఈ నేపథ్యంలో ఇసుక లోడ్‌తో ఉన్న టిప్పర్ వాహనాన్ని, డ్రైవర్ చంద్రప్పను పోలీస్ స్టేషన్‌కు తరలించి, టిప్పర్ యజమాని, డ్రైవర్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకునేందుకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ రావు క్రీడా ప్రతిభ... జాతీయ ఫుట్‌బాల్ పోటీల్లో తెలంగాణ తరపున ప్రాతినిధ్యం.

డిప్యూటీ కలెక్టర్ స్థాయిలో రాష్ట్ర జట్టుకు ఎంపికైన ఏకైక ఆటగాడిగా అరుదైన ఘనత.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : ఒకవైపు పరిపాలనాపరమైన విధుల్లో నిత్యం బిజీగా ఉంటూనే, మరోవైపు క్రీడలపై ఉన్న మక్కువతో ఫుట్‌బాల్ ఆటలో రాణిస్తూ సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ రావు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. గోవా రాష్ట్రంలో జరుగుతున్న అఖిల భారత సివిల్ సర్వీసెస్ జాతీయ స్థాయి ఫుట్‌బాల్ (2026-27) పోటీల్లో ఆయన తెలంగాణ జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తూ ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు. ఈ నెల 17 నుండి 25వ తేదీ వరకు గోవా వేదికగా ఈ జాతీయ స్థాయి పోటీలు నిర్వహిస్తున్నారు. ఫుట్‌బాల్ క్రీడలో మంచి ప్రావీణ్యం ఉన్న వేణుమాధవ రావు, ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ సివిల్ సర్వీసెస్ జట్టుకు స్ట్రైకర్ / మిడ్ ఫీల్డర్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రాష్ట్ర జట్టులో డిప్యూటీ కలెక్టర్ స్థాయి హోదాలో ఎంపికై మైదానంలో ఆడుతున్న ఏకైక ఆటగాడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు.ఉద్యోగ బాధ్యతల ఒత్తిడిని అధిగమిస్తూ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై, తెలంగాణ తరపున ఆడుతుండటం పట్ల పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది, క్రీడాకారులు మరియు సూర్యాపేట పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ వేదికపై ప్రతిభ చాటుతున్న ఆర్డీవో వేణుమాధవ రావుకు పలువురు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

ఆరోగ్య సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత -శీలం తిరుపతి రెడ్డి.



రాజేంద్ర నగర్, (లోకల్ గైడ్) : సంపూర్ణ ఆరోగ్య సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం గగన్ పహాడ్ బస్తీలోని అంగన్వాడీ కేంద్రంలో అయన చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. చిన్నారులను పోలియో మహమ్మారి నుంచి రక్షించేందుకు నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో రహిత సమాజంతోనే దేశ అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోని చిన్నారులందరికి పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మమత, చిన్నారుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

ఖమ్మంలో ఘనంగా బంజారాల కార్తీక మాస వన సమారాధన

ముఖ్యఅతిథి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్





ఖమ్మం జిల్లా కేంద్రంలో బంజారా సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వన సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది . ఈ వేడుకల్లో జిల్లావ్యాప్తంగా వేలాది మంది బంజారా కుటుంబాలు పాల్గొని సందడి చేశారు . ఈ కార్యక్రమానికి హాజరైన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. బంజారా జాతి ఐక్యత కోసం ఉద్యోగులు , ఉపాధ్యాయులు , కార్మికులు , కర్షకులు , డాక్టర్లు , న్యాయవాదులు సమిష్టిగా చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు . ఇలాంటి కార్యక్రమాలు జాతి ఐక్యతకు మరింత దోహదపడాలని పిలుపునిచ్చారు . వన సమారాధనను ఘనంగా నిర్వహించిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు . మాజీ ఎమ్మెల్యే చంద్రావతి , బీఆర్ఎస్ జిల్లా నాయకులు బానోత్ సుందర్ లాల్ , అజ్మీర వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా వనభోజన నిర్వహణ కమిటీ కన్వీనర్ పోరిక లచ్చిరాం , కో-కన్వీనర్లు భూక్య మంగ్యా నాయక్ , మాలోత్ రామారావు , కోశాధికారి మంగీలాల్ జాదవ్ , ముఖ్య సలహాదారులు భూక్య చంద్రు నాయక్ , తిరుపతి , గంగావత్ రమేష్ , శోభన్ నాయక్‌లను ఎమ్మెల్యే అభినందించారు . అలాగే గిరిజన నాయకులు బానోత్ వీరు నాయక్ , బానోత్ కిషన్ నాయక్ , లక్ష్మణ్ నాయక్ , మాలోత్ రాజా నాయక్ , బాల్ సింగ్ నాయక్ , చక్రవర్తి నాయక్ , భాగ్యరావు , పాపాలాల్ , బన్సీలాల్ , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

శ్రీ లక్ష్మీనరసింహస్వామి సంఘ భవనానికి కడపకు పూజ



కామారెడ్డి జిల్లా, లోకల్ గైడ్ : శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చుక్కాపూర్ వద్ద భక్తుల విరాళాలతో సుమారు కోటి 50 లక్షల వ్యయంతో భక్తులు రాత్రిపూట బస చేయుటకు గాను నూతనముగా నిర్మించుచున్న కాటేజీలకు కడప ముహూర్తము చేయడం జరిగినది .ఇట్టి మహత్తర కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శనిగరం కమలాకర్ రెడ్డి దంపతులు ,ఆలయ ఈవో రవీందర్ గుప్తా, డైరెక్టర్లు లక్ష్మిరాజం,రాజారెడ్డి, దేవయ్య,అంజయ్య,ఆలయ ముఖ్య అర్చకులు శ్రీనివాసాచార్యులు, అర్చకులు పరంధామాచార్యులు,నర్సింవాచార్యులు,సంజీవాచార్యులు,జూనియర్ అసిస్టెంట్లు సంతోష్ కుమార్,మోహన్,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఇట్టి గదుల నిర్మాణానికి భక్తులు అధిక సంఖ్యలో విరాళాలు ఇచ్చి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కావాలని చైర్మన్ కమలాకర్ రెడ్డి కోరారు.

షిరిడీ సాయిబాబా సన్నిధిలో ఎస్వీఎస్ కళానికేతన్ విద్యార్థుల అద్భుత కూచిపూడి నృత్య ప్రదర్శన

భక్తి రసంతో మంత్రముగ్ధులైన భక్తులు.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కళానికేతన్ కృషి



కుత్బుల్లాపూర్ నవంబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి) : పవిత్ర కార్తీక మాసంలో క్షీరాబ్ధి ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని షిరిడీ సాయిబాబా సన్నిధిలో ఎస్వీఎస్ కళానికేతన్ విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. షిరిడీలోని శతాబ్ది మండపంలో నిర్వహించిన ఈ సాంస్కృతిక కార్యక్రమం భక్తి, ఆధ్యాత్మికత, భారతీయ కళా వైభవాల సమ్మేళనంగా నిలిచింది.ఎస్వీఎస్ కళానికేతన్ వ్యవస్థాపకురాలు, ప్రముఖ కూచిపూడి నృత్య గురువు డాక్టర్ హేమ వనసర్ల నేతృత్వంలో, నాట్యాచార్యిణి యాదవల్లి అనూష శిక్షణలో హైదరాబాద్‌లోని భరత్‌నగర్ శాఖకు చెందిన విద్యార్థులు ఈ ప్రదర్శనలు నిర్వహించారు. సాయిబాబా మహిమను చాటిచెప్పే భక్తి గీతాలతో పాటు కార్తీక మాస విశిష్టతను తెలియజేసే శివుని గీతాలు, అమ్మవారి భక్తి పాటలకు విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా అమెరికాలో నివసిస్తున్నప్పటికీ డాక్టర్ హేమ వనసర్ల భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళల పట్ల తనకున్న మక్కువను నిరంతరం చాటుకుంటున్నారు. విదేశాల్లో ఉంటూనే తెలుగు సంస్కృతి, భారతీయ శాస్త్రీయ నృత్య కళల గొప్పతనాన్ని భావితరాలకు అందించాలనే సంకల్పంతో విద్యార్థులకు కళల పట్ల అవగాహన కల్పిస్తూ, వారిలో నృత్యంపై ఆసక్తిని పెంపొందిస్తున్నారు. పిల్లలు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను కూడా నేర్చుకోవాలనే లక్ష్యంతో ఆమె చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా షిరిడీ సాయిబాబా సంస్థాన్ ప్రతినిధులు ఎస్వీఎస్ కళానికేతన్ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. భారతీయ శాస్త్రీయ నృత్య సంప్రదాయాలను పరిరక్షిస్తూ, చిన్నారుల్లో కళాత్మక ప్రతిభను వెలికితీసేందుకు సంస్థ చేస్తున్న కృషిని ప్రశంసించారు.ఎస్వీఎస్ కళానికేతన్ కార్యదర్శి జన్ను లక్ష్మణరావు మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని భరత్‌నగర్ నుంచి విద్యార్థులను షిరిడీకి తీసుకువచ్చి సాయిబాబా సన్నిధిలో నృత్య ప్రదర్శనలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గురువుల అంకితభావం, విద్యార్థుల సాధన, తల్లిదండ్రుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు.ఆధ్యాత్మిక క్షేత్రంలో కూచిపూడి నృత్య ప్రదర్శనల ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

పబ్బు రాజు గౌడ్, అరుణ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నప్రసాద వితరణ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబరు 22 (లోకల్ గైడ్): మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, అరుణ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి భక్తులకు అన్నప్రసాద వితరణ ను బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి, కామిశెట్టి భాస్కర్ గురుస్వామి అన్నప్రసాద వితరణ నిర్వహించారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వారిలో చౌటుప్పల్ పిఎసిఎస్ చైర్మన్ మస్తాన్ బాబు, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, సుర్వి నరసింహ గౌడ్, చింతల సాయిలు, పెద్దగోని రమేష్ గౌడ్, గంగాపురం నాగేష్ గౌడ్, బొడిగె బాలకృష్ణ గౌడ్, బండమీద మల్లేష్, వర్కల రవి గౌడ్, చెవగోని వెంకటేష్ గౌడ్, పబ్బు రాజు గౌడ్ అభిమానులు సుర్వి మహేష్ గౌడ్, తోర్పునూరి లింగస్వామి గౌడ్, మామిడి శివ గౌడ్, ఉష్మగుల శ్రీశైలం గౌడ్, బాతరాజు సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ: నెల్లికంటి సత్యం



చౌటుప్పల్ నవంబర్ 22 (లోకల్ గైడ్) : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో పద్మవంశి కాలనీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ప్రథమంగా స్థాపించి విగ్రహ ప్రతిష్ఠన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరై మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి భావంతో పాటు ఐక్యత సోదర భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రేణుకా ఎల్లమ్మవ్యస్థాపక అధ్యక్షులు గోషిక రాజేందర్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడత రామలింగం, రొండినర్సింహ , టంగుటూరి రాములు, రహమాన్ ధర్మకర్తల మండలి సభ్యులు, బాల ఎల్లయ్య,భరత్ కుమార్,వనం పెంటయ్య,కోడి కృష్ణ,గ్రామ పెద్దలు, భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చిన్నారి హన్వికాను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాగమయి, దయాకర్ రెడ్డి..



తల్లాడ, నవంబర్ 22 : లోకల్ గైడ్ : కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు, తల్లాడ మండలంలోని నూతనకల్ గ్రామానికి చెందిన యువనేత అడపా అనిల్ చౌదరి, నవ్య దంపతుల ముద్దుల కూతురు హన్విక అన్న ప్రాసన్న వేడుక ఆదివారం ఆర్బి గార్డెన్లో వైభవపేతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, ప్రముఖ వైద్యులు కెవి కృష్ణారావు, జిల్లా, మండలాల, నాయకులు హాజరై చిన్నారిని ఆక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అనిల్ చౌదరి దంపతులకు వారు శుభాకాంక్షలు తెలిపి దీవించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకమర్తి రంజిత్
www.localguidenews.com

ప్రేమికుల దినోత్సవం స్పెషల్.. ప్రేమ యాత్రలకు ఇవే బెస్ట్ డెస్టినేషన్స్..!



ప్రేమికుల దినోత్సవం అంటేనే ఇద్దరు వ్యక్తుల మధ్య ఉండే ఆత్మీయ అనుబంధాన్ని వేడుక చేసుకోవడం. ఈ ఏడాది వాలెంటైన్స్ డే శనివారం రావడంతో.. సెలవుల గురించి ఆలోచించకుండా ఒక చిన్నపాటి విహారయాత్రను ప్లాన్ చేసుకోవచ్చు. కొందరు ముందే రిజర్వేషన్లు చేసుకుని సిద్ధంగా ఉంటే.. మరికొందరు ఆఫీసు పనుల ఒత్తిడిలోపడి ప్లానింగ్ను ఆఖరి నిమిషం వరకూ వాయిదా వేస్తుంటారు. మీరుకూడా ఆ లాస్ట్ మినిట్ లిస్టో ఉన్నారా? అయినా కంగారేం లేదు! సాధారణంగా వాలెంటైన్స్ డే సందర్భంగా పాపులర్ టూరిస్ట్ ప్రాంతాలన్నీ రద్దీగా ఉంటాయి. కాబట్టి తర్వాతి వీకెండ్ వరకైనా ప్లాన్ చేయండి. రొటీను భిన్నంగా మారుస్తాయి. స్థానిక వంటకాలను రుచి చూస్తూ జలపాతాలు హోరులో మీ భాగస్వామితో గడిపే సమయం మర్చిపోలేని జ్ఞాపకంగా మిగిలిపోతుంది.



సుగంధాల గుబాలింపు:

మీకు కొండలు, పచ్చని ప్రకృతి అంటే ఇష్టమా? అయితే కూర్గ్ ను మించిన మరో ఆప్షన్ లేదు. పశ్చిమ కనుమల్లోని ఈ అందం మైన ప్రాంతంలో ఎటుచూసినా కాస్త ప్రశాంత తను, కొత్తదనాన్ని ఇచ్చే ఈ ప్రదేశాల్లో బిలేటెడ్ ప్రేమికుల దినోత్సవం జరుపుకోండి.

కలర్ఫుల్ కేరళ :

ప్రకృతి ఒడిలో సేదతీరాలని అను కునే జంటలకు వాయనాడ్ ఒక స్వర్గధామం. దట్ట మైన అడవులు, ఎత్తయిన కొండలు, రకరకాల వన్య ప్రాణులతో ఈ ప్రాంతం పర్యాటకులను మంత్రము గ్ధులను చేస్తుంది. ముఖ్యంగా ఇక్కడి నియోలిథిక్ కాలం నాటి పురాతన గుహలు, అందమైన రిసార్టులు మీ వీకెండ్ను మరింత కలర్ ఫుల్గా మారుస్తాయి. ప్రకృతి ప్రేమికులకు వాయనాడ్ ఫస్ట్ ఛాయిస్ అవుతుంది.



కాఫీ తోటలు, సుగంధ ద్రవ్యాల గుబాళింపులు మీకు స్వాగతం పలుకుతాయి. ఇక్కడి హోమ్ స్టేలు, లగ్జరీ రిసార్టులు మీ ట్రిప్ను మరింత రొమాంటిక్ గా మారుస్తాయి.

కొత్త లోకం:



మీకు వైట్ వాలెంటైన్స్ డే జరుపుకోవా లని ఉందా? చుట్టూ మంచు కురుస్తుంటే, ఆ మంచులో మీ ప్రియమైన వారితో గడపాలని అను కుంటున్నారా? అయితే వెంటనే అరుణాచల్ ప్రదేశ్ లోని తవాంగ్కు టికెట్స్ బుక్ చేసుకోండి. మంచుతో కూడిన పర్వత శిఖరాలు, నిశ్శబ్దంగా ఉండే లోయలు ప్రేమికులకు ఒక అద్భుతమైన అనుభూ తిని ఇస్తాయి. ఇక్కడి పురాతన బౌద్ధ మఠాలు చూస్తుంటే వేరే ప్రపంచంలో ఉన్నామనే భావన కలుగుతుంది.

పర్యావరణానికి ఎంతో మేలు చేసే ప్లానెటరీ హెల్త్ డైట్.. అసలేంటిది.. దీన్ని ఎలా పాటించాలి..?



తఈట్-లాన్సెట్ డైట్ లేదా ప్లానెటరీ హెల్త్ డైట్ అనేది ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా భూమి సహజ వనరులను రక్షించేందుకు రూపొందించిన శాస్త్రీయ ఆహార విధానం. 2019లో 16 దేశాలకు చెందిన 37 మంది నిపుణులు కలిసి ఈ డైట్ను రూపొందించారు. 2050 నాటికి 10 బిలియన్ జనాభాకు ఆహారం అందించడంలో పర్యావరణానికి నష్టం కలగకుండా ఉండటం దీని ప్రధాన లక్ష్యం. ఈ డైట్ కఠినమైన నియమాలపై ఆధారపడినది కాదు. వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా మార్చుకునే విధంగా ఉంటుంది. ఇందులో కూరగాయలు, పండ్లు, సంపూర్ణ ధాన్యాలు, పప్పులు, గింజలు ప్రధాన భాగంగా ఉంటాయి. అలాగే పాలు, గుడ్లు, మాంసం వంటి వాటిని చాలా పరిమితంగా మాత్రమే తీసుకోవాలని ఈ డైట్ సూచిస్తుంది. సాధారణంగా పురుషులకు రోజుకు సుమారు 2,500 కేలరీలు, మహిళలకు 2,000 కేలరీలు సూచిస్తారు. ప్లానెటరీ హెల్త్ డైట్ అనేది ప్రపంచవ్యాప్తంగా అనుసరించదగిన రిఫరెన్స్ డైట్గా పరిగణించబడుతుంది. ఇది భిన్న ప్రాంతాలు, సంస్కృతులకు అనుగుణంగా మార్పులు చేసుకునే అవకాశం ఇస్తుంది. ముఖ్యంగా మొక్కల ఆధారిత ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలని, జంతు ఆధారిత ఆహారాన్ని తగ్గించాలని సూచిస్తుంది.డైట్ ప్లాన్

ఏయే ఆహారం ఎంత తీసుకోవాలి..

ఈ డైట్లో ఆహారం ఎంత మోతాదులో తీసుకోవాలో కూడా సూచించబడుతుంది. రోజుకు కనీసం 300 గ్రాముల కూరగాయలు, 200 గ్రాముల పండ్లు తీసుకోవాలి. సంపూర్ణ ధాన్యాలు సుమారు 232 గ్రాములు తీసుకోవడం ద్వారా శరీరానికి స్థిరమైన శక్తి లభిస్తుంది. అలాగే పప్పులు 75 గ్రాములు, గింజలు 50 గ్రాములు, ఆరోగ్యకరమైన నూనెలు 40 గ్రాములు తీసుకోవాలి. పాలు, గుడ్లు, చేపలు, చికెన్ వంటి ప్రోటీన్ ఆహారాలను మాత్రం పరిమితంగా తీసుకోవాలి. రోజుకు 250 గ్రాముల పాలు, గుడ్లు ఒకరోజు విడిచి ఒకటి, చేపలు లేదా చికెన్ 29 గ్రాములు మాత్రమే తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎర్ర మాంసం (రెడ్ మీట్) కేవలం 14 గ్రాములకే పరిమితం చేయాలి. అదనపు చక్కెర 31 గ్రాములకు మించకూడదు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ భూమి, నీటి వనరులను భారీగా వినియోగిస్తూ, గ్రీన్ హౌస్ వాయువులను అధికంగా విడుదల చేస్తున్నారు. ఈ డైట్ను అనుసరించడం ద్వారా పర్యావరణంపై పడే ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో ఎర్ర మాంసం వినియోగం 80-90% వరకు తగ్గించాల్సిన అవసరం ఉంది.

అనేక లాభాలు..

ప్లానెటరీ హెల్త్ డైట్ అనుసరించడం వల్ల ఆరోగ్యపరమైన అనేక లాభాలు ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులను తగ్గించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు అధికంగా ఉండటం వల్ల శరీరంలో వాపు, ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. వ్యాధుల బారిన పడే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. హార్వర్డ్ పరిశోధన ప్రకారం, ఈ డైట్ను క్రమంగా పాటించడం వల్ల ముందస్తు మరణ ప్రమాదం సుమారు 30% వరకు తగ్గుతుంది. గుండె వ్యాధులు, క్యాన్సర్, స్ట్రోక్, డయాబెటిస్ వంటి వ్యాధుల ప్రమాదం కూడా తగ్గుతుంది. ప్రపంచవ్యాప్తంగా సంవత్సరానికి 11 మిలియన్ మరణాలను నివారించవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు. ఈ డైట్ గుండె, మెదడు ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలోనూ సహాయపడుతుంది. మొక్కల ఆధారిత ఆహారాలు కొలెస్ట్రాల్ను తగ్గించి, రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. అలాగే మెదడు పనితీరును కాపాడి మతిమరుపు సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఈ డైట్ ఉపయోగకరంగా ఉంటుంది. ఫైటోకెమికల్స్, విటమిన్లు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల శరీరానికి రక్షణ లభిస్తుంది. ప్రాసెస్డ్ ఫుడ్స్, రెడ్ మీట్ తగ్గించడం ద్వారా క్యాన్సర్ ప్రమాదం తగ్గుతుంది.రెస్టారెంట్ సమీక్షలు

పర్యావరణ పరిరక్షణ కూడా..

పర్యావరణ పరిరక్షణలో కూడా ఈ డైట్ కీలక పాత్ర పోషిస్తుంది. గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారాలను 29% వరకు తగ్గించడమే కాకుండా, ఎరువుల వినియోగాన్ని 21% వరకు తగ్గిస్తుంది. వ్యవసాయ భూమి అవసరాన్ని కూడా 51% వరకు తగ్గించే సామర్థ్యం ఉంది. ప్లానెటరీ హెల్త్ డైట్ అనేది ఆరోగ్యానికి, పర్యావరణానికి సమతుల్యమైన పరిష్కారం. సరైన ఆహార ఎంపికల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా భూమిని కూడా రక్షించవచ్చు. అయితే ఈ డైట్ను అనుసరించే ముందు వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా వైద్యుల సలహా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

వేసవిలో శరీరానికి ఐరన్ లభించాలంటే.. ఈ ఆహారాలను తీసుకోవాలి..



ఇనుము మనిషి శరీరానికి అత్యంత అవసరమైన ఖనిజం. ఇది హిమోగ్లోబిన్ తయారీలో కీలక పాత్ర పోషిస్తుంది. హిమోగ్లోబిన్ రక్తం ద్వారా ఆక్సిజన్ను శరీరమంతా చేరవేయడానికి సహాయపడుతుంది. శరీరంలో ఇనుము సరిపడినంత ఉండటం వల్ల శక్తి స్థాయిలు, మెదడు పనితీరు మెరుగ్గా ఉంటాయి. ఇనుము లోపం వల్ల అనీమియా అనే సమస్య ఏర్పడుతుంది. ఈ సమస్య భారతీయ మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. దీని వల్ల అలసట, బలహీనత, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. అలాగే శరీరంలోని పలు ముఖ్యమైన ప్రక్రియలకు కూడా ఇనుము అవసరం. ఇనుము స్థాయిని పెంచుకోవడానికి సరైన ఆహారం తీసుకోవడం అత్యంత ప్రభావవంతమైన మార్గం. ఆహారాల్లో హీమ్ ఐరన్ (జంతు ఆహారాల్లో), నాన్-హీమ్ ఐరన్ (మొక్కల ఆహారాల్లో) అనే రెండు రకాల ఐరన్ లభిస్తాయి. ఈ రెండింటినీ సమతుల్యంగా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన ఇనుము అందుతుంది. వేసవిలో ఐరన్ ను అందించే అనేక భారతీయ ఆహారాలు మనకు అందుబాటులో ఉన్నాయి.

దానిమ్మ పండ్లు, బీట్ రూట్..

వేసవిలో ఐరన్ ను పెంచుకోడానికి దానిమ్మ పండు మంచి ఎంపిక. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, ఇనుము, ఫైబర్, పొటాషియం వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, జీర్ణక్రియను సులభతరం చేయడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. పాలకూర కూడా ఇనుముకు మంచి వనరు. ఇది నాన్-హీమ్ ఐరన్ కలిగి ఉండటంతో శరీరానికి ఉపయోగపడుతుంది. దీనిని సలాడ్లు, పప్పు లేదా స్మూతీల రూపంలో తీసుకోవచ్చు. బీట్రూట్ రక్త ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది రెడ్ బ్లడ్ సెల్స్ ఉత్పత్తిని పెంచడంలో సహాయపడుతుంది. వేసవిలో దీన్ని సలాడ్ లేదా రైతా రూపంలో తీసుకోవచ్చు. పప్పులు, శనగలు వంటి ఆహారాలు కూడా మంచి ఐరన్ వనరులు. ఇవి శాకాహారులకు ఉత్తమమైన ఎంపికగా నిలుస్తాయి, రోజువారీ ఆహారంలో సులభంగా చేర్చుకోవచ్చు. పుచ్చకాయలో ఇనుము తక్కువగా ఉన్నప్పటికి, వేసవిలో శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ఇది దాహాన్ని తీర్చడంలో కూడా సహాయపడుతుంది. బెల్లం సహజంగా ఇనుము అందించే ఆహారం. చక్కెరకు బదులుగా కొద్దిగా బెల్లం తీసుకోవడం వల్ల శరీరానికి కొంత ఇనుము లభిస్తుంది. అయితే దీనిని మితంగా మాత్రమే తీసుకోవాలి.

మునగ ఆకులు, విటమిన్ సి..

మునగలో ప్లాంట్-బేస్డ్ ఐరన్ అధికంగా ఉంటుంది. ఇందులో విటమిన్ సి కూడా ఉండటంతో ఐరన్ శోషణను మెరుగుపరుస్తుంది. అందువల్ల ఇది ప్రత్యేకంగా ఉపయోగకరమైన ఆహారమని చెప్పవచ్చు. ఇవే కాకుండా గింజలు, విత్తనాలు, పూర్తి ధాన్యాలు, చేపలు, డ్రై ఫ్రూట్స్ కూడా ఐరన్ మంచి వనరులుగా పరిగణించబడతాయి. ఈ ఆహారాలను తీసుకోవడంతోపాటు ఐరన్ శోషణను మెరుగుపరచడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. హీమ్, నాన్-హీమ్ ఐరన్ రెండింటినీ కలిపి తీసుకోవడం మంచిది. అలాగే విటమిన్ సి ఉన్న ఆహారాలను ఐరన్ ఉన్న భోజనంతో తీసుకుంటే శరీరం ఐరన్ను సులభంగా గ్రహిస్తుంది. అదేవిధంగా టీ, కాఫీ, కాల్షియం వంటి పదార్థాలను ఐరన్ ఉన్న భోజనంతో కలిసి తీసుకోవడం నివారించాలి, ఎందుకంటే ఇవి ఐరన్ శోషణను తగ్గిస్తాయి. వేసవిలో ఈవిధంగా సరైన ఆహారం, మంచి అలవాట్ల ద్వారా శరీరంలో ఇనుము స్థాయిని సులభంగా పెంచుకోవచ్చు. ఇది ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

పేరెంటింగ్

ఏఐతో... ఆటలొద్దు!



పిల్లలు ఏడుస్తారు, నవ్వుతారు, బుంగమూతి పెట్టి అలుగుతారు... వారికంటూ స్నేహితులు ఉంటారు. వారితో తమదైన భాషలో మాట్లాడుతుంటారు. ఇప్పుడు ఆ పిల్లల ప్రపంచంలోకి ఏఐ టాయ్స్ వచ్చాయి. ఫ్రెండ్తో మాట్లాడినట్లే పిల్లలు వాటితో మాట్లాడుతున్నారు. నవ్వుతున్నారు. తమకు ఏమనిపిస్తుందో చెబుతున్నారు...

వినడానికి ఇది బాగానే ఉంది కానీ... ఏ.ఐ. బొమ్మల ప్రభావం పిల్లలపై మంచిది కాదని చెబుతున్నారు పరిశోధకులు. సహజమైన బాల్యాన్ని, భావోద్వేగాలను 'ఏఐ బొమ్మలు' హరించకుండా జాగ్రత్త పడాలని సూచిస్తున్నారు... ఫ్రెండ్లాగా సంభాషించడం నుంచి భావోద్వేగాలు గ్రహించడం వరకు ఏఐ బొమ్మలు పిల్లలకు చేరువ అవుతున్నాయి. ఏఐ--ఆధారిత బొమ్మలు వినగలవు. అర్థం చేసుకోగలవు. ఏదైనా అడిగితే సమాధానాలు ఇవ్వగలవు. దీంతో అవి అపురూపంగా అనిపిస్తాయి. అయితే పిల్లలపై ఏఐ బొమ్మల ప్రభావం ఏ రకంగా ఉంటుంది అనే దానిపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ప్రతికూలతల గురించి చెప్పుకోవాలంటే.... పిల్లల భావోద్వేగాలకు సంబంధించి ఏఐ బొమ్మలు అతిగా స్పందిస్తుంటాయి. మితిమీరిన సానుభూతి చూపుతుంటాయి. ఒక నిమిషం విచారంగా, మరు నిమిషం సంతోషంగా ఉండగలిగే పిల్లలకు ఇది అవసరం లేదు అంటున్నారు నిపుణులు.

సహజత్వం లేకుండా....

'పిల్లలకు ఏఐ బొమ్మలు తోడుగా ఉండే మాట వాస్తవమే అయినా, వివిధ సందర్భాలలో స్పందించడానికి సంబంధించి వాటి ఉద్దేశాలను అర్థం చేసుకోవడం కష్టం' అంటున్నారు నిపుణులు. 'ఏఐ ఆధారిత బొమ్మల కొత్త ట్రెండ్ ఆందోళన కలిగిస్తోంది' అంటుంది లండన్లోని డిజైన్ కంపెనీ 'మోరమా' వ్యవస్థాపకురాలు, యూకే డిజైన్ కౌన్సిల్ సభ్యురాలు జో బర్నార్డ్. మానవ సంబంధాలకు భిన్నంగా ఏఐ బొమ్మ ఫ్రెండ్స్ ఎప్పుడూ సహనంగా, స్నేహంగా ఉండేలా డిజైన్ చేశారు. 'ఏఐ బొమ్మలలో సహజ స్పందన లేక?వడం వల్ల, వాస్తవ ప్రపంచాన్ని పిల్లలు అర్థం చేసుకోలేరు. మీరు ఒక చాట్బాట్తో ఎంత దారుణంగా ప్రవర్తించినా, అది మిమ్మల్ని అభిమానిస్తుంది. కాని వాస్తవ ప్రపంచంలో అలా ఉండదు కదా!' అంటుంది జో బర్నార్డ్.

ఇలా అయితే... చాలా కష్టం

సహజత్వం లోపించిన సంభాషణల వల్ల పిల్లలకు భావోద్వేగపరమైన నష్టాలతో?టు, మేధోవికాసం (కాగ్నెటివ్ ఎఫర్ట్)పై కూడా ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. నిరంతరం పిల్లలతో సంభాషించేలా ఏఐ టాయ్స్ను రూ?ందించారు. దీనివల్ల పిల్లలలో ఆధారపడే తత్వం పెరిగే ప్రమాదం ఉంది. దాని బారి నుండి వారిని బయటికి తీసుకురావడం చాలా కష్టం అవుతుంది.

వికటిస్తుందా?

ఒక వస్తువును ఎలా డిజైన్ చేస్తారనే దానిపైనే మనం దానితో ఎలా వ్యవహరిస్తామనేది ఆధారపడి ఉంటుంది. ఈ తరానికి సంబంధించి ఏఐ బొమ్మల కంపెనీలు 'ఆకర్షణీయత'కే పెద్ద పీట వేశాయి. అయితే ఆ ఆకర్షణీయ విధానం పిల్లల అవసరాలకు విరుద్ధంగా ఉంటుంది. ఏఐ బొమ్మల మార్కెట్ వేగంగా విస్తరిస్తున్నప్పటికీ, కంపెనీలు మరిన్ని ఫీచర్లు, సామర్థ్యాలను జోడించడానికి ?టీ పడుతున్నప్పటికీ, అది వికటించే ప్రమాదం ఉందని చెబుతున్నారు నిపుణులు.

గాబో గందరగోళం!

మూడేళ్ల పిల్లల కోసం ఎన్నో ఏఐ బొమ్మలు మార్కెట్లో ఉన్నాయి. అయితే ప్రీ--స్కూల్ పిల్లలపై ఏఐ సాంకేతిక ప్రభావం గురించి చాలా తక్కువ పరిశోధన జరిగింది. తాజా విషయానికి వస్తే...అయిదేళ్ల లోపు పిల్లలపై ఏఐ బొమ్మల ప్రభావం ఎంత ఉంటుంది అనే దానిపై తొలిసారిగా ఒక అధ్యయనం నిర్వహించింది కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ బృందం. ఈ నేపథ్యంలో పిల్లల కోసం రూ?ందించిన ఏఐ--ఆధారిత బొమ్మలకు సంబంధించి కఠినమైన నియంత్రణ అవసరం అని చెబుతున్నారు పరిశోధకులు. తమ అధ్యయనంలో భాగంగా మూడు నుండి అయిదు సంవత్సరాల వయస్సు గల కొద్దిమంది పిల్లలు 'గాబో' అనే ఏఐ బొమ్మతో ఎలా వ్యవహరిస్తారో పరిశీలించారు. 'గాబో' అనేది వాయిస్--యాక్టివేటెడ్ ఏఐ చాట్బాట్. ప్రీ--స్కూలు పిల్లలు దానితో మాట్లాడేలా, ఆటలు ఆడే విధంగా రూ?ందించారు. తమ అధ్యయనంలో భాగంగా 'గాబో' భాష, సంభాషణలకు సంబంధించిన నైపుణ్యాలను పరీక్షించారు. పిల్లలు 'గాబో'తో మాట్లాడడానికి తరచుగా ఇబ్బందిపడడాన్ని గమనించారు. పిల్లలు, పెద్దవారి గొంతుల మధ్య తేడాని 'గాబో' గుర్తించలేక?యింది. ఒక పిల్లవాడు బొమ్మతో 'నువ్వంటే నాకు ఇష్టం' అని చెప్పినప్పుడు అది అర్థం లేని సమాధానం ఇచ్చింది. పిల్లవాడి మాటకు 'థ్యాంక్యూ' లేదా 'నాకు కూడా నువ్వంటే ఇష్టం'లాంటి మాటలేవో వాడాలి. అలా కాకుండా...'మీరు ఎలా ముందుకు వెళ్లాలనుకుంటున్నారో నాకు తెలియజేయండి' అని స్పందించింది ఆ ఏఐ బొమ్మ. మూడేళ్ల చిన్నారి 'నాకు బాధగా ఉంది' అనే భావం వ్యక్తీకరించే మాట మాట్లాడినప్పుడు... 'నేను సంతోషంగా ఉండే చిన్న రోబోట్ని. ఈ సరదాను కొనసాగిద్దాం. మనం తర్వాత దేని గురించి మాట్లాడుకుందాం?' అని ఆ చిన్నారిని అడిగింది బొమ్మ.

ఈ సమయంలో కరెక్ట్ కాదు

'పిల్లలు సామాజిక విషయాలను తెలుసుకునే అభివృద్ధి దశలో జనరేటివ్ ఏఐ అవుట్పుట్ గందరగోళంగా ఉంటోంది' అంటున్నారు పరిశోధకులు. 'గాబో వంటి బొమ్మలు పిల్లల మాటలు, భావాలను తప్పుగా అర్థం చేసుకోవచ్చు' అంటున్నారు అధ్యయన సహ రచయిత డాక్టర్ ఎమిలీ. సంవత్సర కాలం ?టు ఏఐ బొమ్మల పనితీరును, పిల్లలపై వాటి ప్రభావాన్ని అధ్యయనం చేసిన తరువాత...'అయిదేళ్ల లోపు పిల్లల కోసం విక్రయించే ఏఐ బొమ్మలు సైకలాజికల్ సేఫ్టీని అందిస్తున్నాయని నిర్ధారించడానికి నియంత్రణ సంస్థలు వెంటనే చర్యలు తీసుకోవాలి' అని కోరుతున్నారు పరిశోధకులు. 'ఏఐ బొమ్మలను తల్లిదండ్రులు పర్యవేక్షించడానికి వీలుగా, అందరికీ కనిపించే ప్రదేశాలలో ఉంచాలి. గోప్యతా విధానాలను (ప్రైవసీ ?లసీ) జాగ్రత్తగా చదవాలి' అని స్టడీ రి?ర్ట్ తల్లిదండ్రులకు సూచించింది.

నిజ ప్రపంచం వర్సెస్ సాంకేతిక ప్రపంచం

పిల్లల ఆలోచన విధానంపై ఏఐ ప్రభావం ఆందోళన కలిగిస్తుంది. ఏఐ సాధనాలపై అతిగా ఆధారపడడం వల్ల మేధోపరమైన కృషి తగ్గుతుంది అంటున్నారు విశ్లేషకులు. 'ఏఐ బొమ్మలపై అతిగా ఆధారపడితే పిల్లల మెదడులోని భాగాలు అభివృద్ధి చెందడం ఆగి??తాయి' అని హెచ్చరిస్తున్నారు. నిజ ప్రపంచం సంక్లిష్టమైనది, అనూహ్యమైనది. మనుషులు తమ జీవితానుభవాల ద్వారా ఎలా మసలుకోవాలో నేర్చుకుంటారు. దీనికి విరుద్ధంగా ఏఐ పరిమితమైన సమాచారంతో పనిచేస్తుంది. 'ఒక పిల్లవాడి చుట్టూ ఉన్న అన్ని రకాల భావోద్వేగాలను ఏఐ బొమ్మలు అందుకోలేవు. దాని ప్రతిస్పందనలు అసంపూర్ణంగా, అనుచితంగా ఉంటాయి. ఇది తప్పుడు మార్గదర్శకత్వానికి దారి తీయడమే కాకుండా సృజనాత్మకంగా ఆలోచించడాన్ని తగ్గించవచ్చు, స్వతంత్రంగా సమస్య పరిష్కారానికి ఆలోచించే అవకాశాలను తగ్గించవచ్చు' అంటుంది జో బర్నార్డ్.

రవి అస్తమించినా సౌర కాంతులు!



సాధారణంగా సూర్యుడు అస్తమిస్తే సోలార్ ప్లాంట్ల పని ముగిసిపోతుంది. కానీ చైనాలోని గోబీ ఎడారిలో ఉన్న దున్హువాంగ్ సోలార్ ప్లాంట్ను చూస్తే అది నిజం కాదనిపిస్తుంది. నిప్పులు కురిపించే ఎడారి ఎండను ఒడిసిపట్టి రాత్రి వేళ కూడా విద్యుత్తును ఉత్పత్తి చేస్తూ ఈ ప్లాంట్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. దాదాపు 12,000 భారీ అద్దాలతో నిర్మితమైన ఈ ప్రాజెక్టు పునరుత్పాదక ఇంధన రంగంలో ఒక సరికొత్త విప్లవమని ప్రముఖ వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

ఏమిటీ ప్లాంట్ ప్రత్యేకత?

ఈ ప్లాంట్ మనం చూసే సాధారణ ఫోటోవోల్టాయిక్ ప్యానెళ్లతో పనిచేసేది కాదు. దీన్ని 'మొల్టెన్ సాల్ట్ కాన్సంట్రేటెడ్ సోలార్ పవర్' (సీఎస్పీ) ప్లాంట్ అని పిలుస్తారు. దీని నిర్మాణం చూస్తే మధ్యలో ఒక భారీ టవర్, దాని చుట్టూ వేల సంఖ్యలో అద్దాలు అమర్చి ఉంటాయి. ఇక్కడ ఉన్న 12,000 అద్దాలు సూర్యుడు కదులుతున్న దిశకు అనుగుణంగా వాటికి అవే పొజిషన్ను సర్దుబాటు చేసుకుంటాయి. ఇవి సూర్యరశ్మిని పరావర్తనం చెందించి సరిగ్గా 260 మీటర్ల ఎత్తున్న సెంట్రల్ టవర్పైకి కేంద్రీకరిస్తాయి. ఆ టవర్ పైభాగంలో ఉండే రిసీవర్లో 'ద్రవ ఉప్పు'(మొల్టెన్ సాల్ట్) ఉంటుంది. అద్దాల నుంచి వచ్చే తీవ్రమైన వేడి వల్ల ఈ ఉప్పు సుమారు 565 డిగ్రీ సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతకు చేరుకుంటుంది.

రాత్రి పూట విద్యుత్తు ఎలా సాధ్యం?

ఈ ప్లాంట్లోని అసలైన మ్యాజిక్ ఇక్కడే ఉంది. పగటిపూట వేడెక్కిన ఈ ద్రవ ఉప్పును భారీ ఇన్సులేటెడ్ ట్యాంకుల్లో నిల్వ చేస్తారు. ఈ ఉప్పు తనలోని వేడిని చాలా కాలం పాటు కోల్పోదు. సూర్యుడు లేని సమయంలో లేదా రాత్రి వేళల్లో ఈ వేడి ఉప్పును ఉపయోగించి నీటిని ఆవిరిగా మారుస్తారు. ఆ ఆవిరి ద్వారా టర్బైన్లను తిప్పి విద్యుత్తును ఉత్పత్తి చేస్తారు. తద్వారా 24 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా సాధ్యమవుతుంది. ఈ టవర్ ద్వారా ఏటా సుమారు 390 మిలియన్ కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. ఏటా సుమారు 3.5 లక్షల టన్నుల కార్బన్ ఉద్గారాలను దీని ద్వారా తగ్గిస్తున్నారు.

భవిష్యత్తుకు మార్గదర్శి

ప్రపంచం ప్రస్తుతం శిలాజ ఇంధనాల నుంచి స్వచ్ఛమైన ఇంధనం వైపు మళ్లుతోంది. బ్యాటరీ స్టోరేజ్ ఖరీదైన వ్యవహారంగా ఉన్న తరుణంలో 'మొల్టెన్ సాల్ట్' ద్వారా ఉష్ణాన్ని నిల్వ చేయడం అనేది అత్యంత చౌకైన, సమర్థవంతమైన మార్గం. దున్హువాంగ్ ప్రాజెక్టు కేవలం చైనాకే కాదు, ఎడారి ప్రాంతాలు ఎక్కువగా ఉన్న భారత్ వంటి దేశాలకు కూడా ఒక గొప్ప అవకాశం అని కొందరు సూచిస్తున్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్.. ఏది ఏ సమయంలో తినాలి?

నిపుణులు చెబుతున్నదేమిటి?

ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య అల్పాహారం తీసుకోవడం ఆరోగ్యానికి మేలు

మధ్యాహ్నం 12 గంటల తర్వాత టిఫిన్ చేస్తే గుండె జబ్బుల ముప్పు అధికం

రాత్రి 8 గంటల లోపు డిన్నర్ పూర్తి చేయడం అత్యంత ఉత్తమం

అర్ధరాత్రి దాటిన తర్వాత భోజనం చేయడం వల్ల పెరుగుతున్న అనారోగ్య సమస్యలు

ఇది కేవలం పరిశీలనాత్మక అధ్యయనం మాత్రమేనని స్పష్టం చేసిన నిపుణులు



రోజువారీ జీవితంలో అల్పాహారం (టిఫిన్) ఏ సమయంలో తీసుకోవాలనే అంశంపై తరచూ చర్చలు జరుగుతుంటాయి. సరైన సమయానికి ఆహారం తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతుంటారు. తాజాగా నిర్వహించిన ఒక అధ్యయనంలోనూ ఇదే విషయం స్పష్టమైంది. ఉదయం 7 గంటల నుంచి 8 గంటల మధ్య అల్పాహారం తీసుకునే వారిలో అనారోగ్య ముప్పు గణనీయంగా తక్కువగా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు.

ఎన్డీటీవీ కథనం ప్రకారం... అమెరికాలో 40 ఏళ్లు పైబడిన 31,044 మంది వయోజనుల ఆహారపు అలవాట్లను నిపుణులు విశ్లేషించారు. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య అల్పాహారం తీసుకునేవారితో పోలిస్తే, సమయం గడిచేకొద్దీ అనారోగ్య సమస్యల తీవ్రత పెరుగుతున్నట్లు తేలింది. 8 నుంచి 10 గంటల మధ్య తినేవారిలో ముప్పు 10 శాతం ఎక్కువగా ఉండగా, 10 నుంచి 12 గంటల మధ్య తినేవారిలో 19 శాతం ముప్పు ఉన్నట్లు వెల్లడైంది. ఇక మధ్యాహ్నం 12 గంటల తర్వాత మొదటిసారి ఆహారం తీసుకునే వారిలో మరణ ముప్పు ఏకంగా 29 శాతం పెరుగుతున్నట్లు అధ్యయనం పేర్కొంది. అంతేకాకుండా, మధ్యాహ్నం 12 గంటల దాటిన తర్వాత మొదటి భోజనం చేసేవారిలో గుండె సంబంధిత సమస్యల ముప్పు 46 శాతం అధికంగా నమోదైనట్లు తేలింది. అల్పాహారంతో పాటు రాత్రి భోజనం (డిన్నర్) వేళలపై కూడా ఈ అధ్యయనం దృష్టి సారించింది. రాత్రి 8 గంటల ప్రాంతంలో డిన్నర్ ముగించడం అత్యంత అనుకూలమైనదని, అర్ధరాత్రి దాటిన తర్వాత భోజనం చేసే వారిలో మరణ ముప్పు 27 శాతం ఎక్కువగా ఉంటోందని పరిశోధకులు వెల్లడించారు. అయితే, ఆలస్యంగా టిఫిన్ చేయడం వల్లే నేరుగా అనారోగ్యం సంభవిస్తుందని భావించాల్సిన అవసరం లేదని నిపుణులు స్పష్టం చేశారు. ఈ అధ్యయనం కేవలం పరిశీలనాత్మకమైనది మాత్రమేనని, కారణాలను నిరూపించేది కాదని తెలిపారు. నిద్రలేమి, తీవ్రమైన ఒత్తిడి, అస్తవ్యస్తమైన పని వేళలు, క్రమరహిత జీవనశైలి వంటి ఇతర అంశాలు కూడా ఈ ముప్పునకు కారణం కావొచ్చని పేర్కొన్నారు. సాధారణంగా ఉదయం 6:00 నుంచి 6:30 గంటల మధ్య నిద్రలేవడం, 7:00 నుంచి 8:00 గంటల మధ్య అల్పాహారం, మధ్యాహ్నం 12:30 నుంచి 1:30 గంటల మధ్య లంచ్, సాయంత్రం 4:30 నుంచి 5:00 గంటల మధ్య తేలికపాటి స్నాక్స్, రాత్రి 7:00 నుంచి 8:00 గంటల మధ్య డిన్నర్ పూర్తి చేయడం మంచి అలవాటని నిపుణులు సూచిస్తున్నారు. అప్పుడప్పుడు ఏదైనా కారణం వల్ల ఉదయం 9 లేదా 10 గంటలకు టిఫిన్ చేసినంత మాత్రాన భయపడాల్సిన పనిలేదని, అయితే క్రమం తప్పకుండా భోజన వేళలు పాటిస్తూ, పౌష్టికాహారం, తగినంత వ్యాయామం, నిద్ర ఉండేలా చూసుకోవడం అత్యంత కీలకమని నిపుణులు పేర్కొంటున్నారు.

25 కేజీలు కాకుండా 26 కేజీల బియ్యం బస్తాల

వెనుక ఉన్న అసలు కారణమిదే!

జీఎస్టీ నిబంధనల ప్రకారం 25 కేజీల లోపు బియ్యం సంచులపై 5 శాతం పన్ను విధింపు

పన్ను మినహాయింపు కోసమే మార్కెట్లో 26 కేజీల బియ్యం బస్తాల విక్రయాలు

తెలంగాణలో మూడు నెలల వ్యవధిలోనే 26 కేజీల బస్తా ధర రూ.600 మేర పెరుగుదల

ధరల పెరుగుదల ప్రయోజనం రైతులకు కాకుండా నిల్వ ఉన్న వ్యాపారులు మిల్లర్లకే ఎక్కువ లబ్ధి

ధరలను అదుపు చేసేందుకు ప్రభుత్వం గరిష్ట విక్రయ ధరలను నిర్ణయించిన వైనం



మార్కెట్లో సాధారణంగా 25 కేజీలకు బదులుగా 26 కేజీల బియ్యం బస్తాలే ఎక్కువగా కనిపిస్తుంటాయి. దీని వెనుక ప్రధానంగా జీఎస్టీ నిబంధనలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం 25 కేజీలు లేదా అంతకంటే తక్కువ పరిమాణంలో ప్యాక్ చేసిన బ్రాండెడ్ బియ్యంపై 5 శాతం జీఎస్టీ వర్తిస్తుంది. అదే సమయంలో 25 కేజీల కంటే ఎక్కువ బరువున్న సింగిల్ ప్యాకెట్‌కు ఈ పన్ను నుంచి మినహాయింపు లభిస్తుంది. దీంతో వినియోగదారులపై 5 శాతం పన్ను భారం పడకుండా చూసేందుకు రైస్ మిల్లర్లు 26 కేజీల బస్తాల విధానాన్ని ఎంచుకున్నారు.

పన్ను మినహాయింపు ఉన్నప్పటికీ మార్కెట్లో బియ్యం ధరలు భారీగా పెరిగాయి. తెలంగాణలో జులై నెలలో రూ.1,400 ఉన్న 26 కేజీల సన్న బియ్యం బస్తా ధర అక్టోబర్ నాటికి ఏకంగా రూ.2,000కు చేరింది. కేవలం మూడు నెలల్లోనే బస్తాపై రూ.600 మేర పెరిగింది. అయితే ఈ ధరల పెరుగుదల వల్ల రైతులకు పెద్దగా లబ్ధి చేకూరలేదు. పంట చేతికి రాగానే సాధారణ ధరలకే విక్రయించిన రైతులకు కాకుండా, ధాన్యాన్ని నిల్వ చేసుకునే సదుపాయం ఉన్న బడా వ్యాపారులు, మిల్లర్లే అధిక లాభాలు పొందారు. ప్రస్తుత సీజన్‌లో వరి సాగు విస్తీర్ణం 67 లక్షల ఎకరాల నుంచి 56.5 లక్షల ఎకరాలకు తగ్గడం, ఇతర రాష్ట్రాల వ్యాపారుల నుంచి పోటీ పెరగడం ధరల పెరుగుదలకు కారణాలుగా మారాయి. ఈ క్రమంలో మార్కెట్ ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది. బీపీటీ రకానికి గరిష్ఠంగా కేజీకి రూ.66, తెలంగాణ సోనా రకానికి రూ.74, హెచ్ఎంటీ రకానికి రూ.79 చొప్పున ధరలను నిర్ణయించింది. అయితే ప్రభుత్వ నిర్ణయంతో మిల్లర్లు ధాన్యం కొనుగోలు ధరలను తగ్గించడంతో మిర్యాలగూడ వంటి ప్రాంతాల్లో రైతులు ఆందోళన బాట పట్టారు. పన్ను మినహాయింపు ఉన్నప్పటికీ, సరఫరా కొరత మరియు మార్కెట్ సమీకరణాలు ధరల పెరుగుదలకు ప్రధాన కారణమవుతున్నాయి.

23 రోజులు.. 52 లక్షల పెళ్లిళ్లు.. ఊపందుకోనున్న ఆర్థిక వ్యవస్థ



దేశంలో పెళ్లిళ్ల సందడి మళ్లీ మొదలైంది. రాబోయే 23 రోజుల వ్యవధిలో దేశవ్యాప్తంగా 52 లక్షలకు పైగా వివాహాలు జరగనుండగా, దీనివల్ల ఆర్థిక వ్యవస్థకు భారీ ఊపు లభించనుంది. ఈ వివాహాల సీజన్‌లో ఏకంగా రూ.7.5 లక్షల కోట్ల మేర వ్యాపారం జరుగుతుందని అఖిల భారత వర్తక సమాఖ్య (సీఏఐటీ) అంచనా వేసింది. ఇది అనేక రంగాలకు కొత్త ఉత్సాహాన్ని ఇవ్వడంతో పాటు, కోట్లాది మందికి ఉపాధి కల్పించనుంది. శనివారం (నవంబర్ 21) నుంచి డిసెంబర్ 15 వరకు కొనసాగే ఈ సీజన్‌పై సీఏఐటీ ఒక అధ్యయనం చేసింది. దేశవ్యాప్తంగా 25 రాష్ట్రాల్లోని 300 మంది ప్రముఖ వ్యాపారులు, 550 వర్తక సంఘాల నుంచి వివరాలు సేకరించి ఈ నివేదికను రూపొందించినట్లు తెలిపింది. ఈ కొన్ని రోజుల్లోనే పెళ్లిళ్ల కోసం కుటుంబాలు షాపింగ్‌లు, విందులు, ఇతర కార్యక్రమాలతో బిజీగా గడపనున్నాయి. సీఏఐటీ అంచనా ప్రకారం.. మొత్తం రూ.7.5 లక్షల కోట్ల వ్యాపారంలో సింహభాగం వస్తువుల కొనుగోళ్ల రూపంలోనే జరగనుంది. సుమారు రూ.4.05 లక్షల కోట్ల వ్యాపారం (54 శాతం) ఈ విభాగంలోనే ఉంటుందని పేర్కొంది. ఇందులో బంగారం, వెండి, వజ్రాభరణాల కొనుగోళ్లకు రూ.1.2 లక్షల కోట్లు, వస్త్రాలు, దుస్తుల రంగానికి రూ.90,000 కోట్లు, ఎలక్ట్రానిక్స్, ఫర్నిచర్ వంటి వాటికి రూ.75,000 కోట్లు, బహుమతులు, ఇతర సరుకులకు రూ.37,500 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇక సేవల రంగం ద్వారా రూ.3.5 లక్షల కోట్ల వ్యాపారం జరగనుందని అంచనా. ఇందులో కల్యాణ మండపాలు, హోటళ్లకు రూ.60,000 కోట్లు, ఈవెంట్ మేనేజ్‌మెంట్, డెకరేషన్‌కు రూ.37,500 కోట్లు, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, బ్యూటీ సర్వీసులకు రూ.22,500 కోట్ల చొప్పున వ్యాపారం జరగనుంది. రవాణా, సంగీతం వంటి ఇతర రంగాలకూ భారీగా గిరాకీ ఉండనుంది. ఈ పెళ్లిళ్ల సీజన్ కేవలం వ్యాపారులకే కాకుండా లక్షలాది మందికి ఉపాధిని కూడా అందించనుంది. క్యాటరింగ్, డెకరేషన్, ఫొటోగ్రఫీ, ఈవెంట్ మేనేజ్‌మెంట్ వంటి అనుబంధ రంగాల్లో సుమారు 1.25 కోట్ల మందికి తాత్కాలిక ఉపాధి అవకాశాలు లభిస్తాయని సీఏఐటీ తన నివేదికలో పేర్కొంది. దీంతో కొన్ని నెలలుగా స్తబ్దుగా ఉన్న మార్కెట్లలో కొత్త కళ రానుంది.

పుస్తకం 'ఉత్త' భూషణం



'తల్లీ నిన్ను దలంచి పుస్తకము చేతన్ బూనితిన్' అంటూ సరస్వతీ ప్రార్థనతో ఒక చాటుపద్యం ప్రారంభమవుతుంది. 'నువ్వు నా మనసులో నిలిచి, మంచి, అందమైన మాటల్ని ధారగా ఇష్టంగా నాతో పలికించ'మని ఆ పద్యకవి ఆమెను ప్రార్థిస్తాడు. 'జగత్తునే మోహపెట్టేదిగా, విప్పారిన కన్నులూ, పూర్ణచంద్రునివంటి ముఖమూ కలిగినదిగా' ఆమెను సంబోధిస్తాడు. మరో కోణంలో ఈ పద్యం పుస్తకమెలా ఉండాలో చెబుతోంది-- అది వాగ్ధారతోనే కాక, ఆ వాక్కులు మంచివిగానూ, అందంగానూ ఉండాలంటోంది. సరస్వతికి ఉపయోగించిన విశేషణాలను పుస్తకానికి కూడా అన్వయిస్తే, అది పాఠకజగత్తును మోహపెట్టేలా, వారి చూపుల్ని విశాలపరిచేలా, పూర్ణచంద్రుడిలా ఆహ్లాదం గొలిపేలా ఉండాలి. పుస్తకమెలా ఉండాలో చెప్పడమంటే, ఎలా ఉండకూడదో చెప్పడమే. పుస్తకాన్ని దేవతతో ముడిపెట్టడమంటేనే, దానికి పవిత్రతను ఆపాదించడం! అందం, ఆహ్లాదం, పవిత్రతా వగైరాలనలా ఉంచితే, పుస్తకంపట్ల కనీసమైన భక్తి శ్రద్ధలను, బాధ్యతను చాటుకుంటున్నామా? తొలినాటి వాగ్రూపదశ దాటి, లేఖనంతో మొదలైన తాళపత్రాలు, భూర్జపత్రాలదశలోకీ కాగితం దశలోకీ అడుగుపెట్టి అక్కడి నుంచి తాజాగా ఆడియో పుస్తకాల రూపంలో మరోసారి వాగ్రూపానికి చేరుకున్న ఇన్ని వందల, వేల సంవత్సరాల వ్యవధిలో కూడా పుస్తకరచననూ, ప్రచురణనూ ఉన్నత ప్రమాణాలు కలిగిన ఒక వ్యవస్థగా మనం పూర్తిగా అభివృద్ధి చేసుకోగలిగామా? సినిమా వంటి నిన్నమొన్నటి జనమాధ్యమాలతో పోటీపడే స్థాయిలో పుస్తకాన్ని జనసామాన్యంలోకి తీసుకెళ్ళగలిగామా? కవులు, రచయితలకిచ్చే గుర్తింపును-- నటులకు, నాయకులకు ఇచ్చే గుర్తింపులో సగానికైనా పెంచగలిగామా? ఇప్పుడు మరింత ఎక్కువమందికి అందు బాటులోకి వచ్చిన పుస్తకం ద్వారా జ్ఞాన, విజ్ఞాన, సారస్వతవ్యాప్తిలో మరింత పురోగ మనాన్ని సాధించే బదులు తిరోగమనాన్ని చిత్తగించిన దాఖలాల సంగతేమిటి?! సరస్వతిలానే ప్రకృతి కూడా తల్లే. ఆ తల్లి జీవపరిణామ క్రమంలో మనిషికి మెదడు నిచ్చింది; ఆ మెదడు జ్ఞాన, విజ్ఞాన, సారస్వతావిష్కారాల వైపు మనిషిని నడిపించింది; మెదడుకు సమాంతరంగా ప్రకృతి ప్రసాదించిన మాట ఆ జ్ఞాన, విజ్ఞానాదులను తోటి మనిషితో పంచుకునే సౌలభ్యమిచ్చింది. అప్పటినుంచీ జ్ఞాన, విజ్ఞానవ్యాప్తిలో మనిషి మడమ తిప్పింది లేదు. వాక్కునే జ్ఞానవాహిక చేసుకుని మాటలల్లి, వాటికి ఆటపాటలు జోడించి జనంలోకి తీసుకెళ్ళి భావి కావ్యేతిహాసాలకు బీజావాపం చేసిన చరిత్ర మనిషిది. ఆదికవి నన్నయ భట్టు తన ఆంధ్రమహాభారత కృతిభర్త రాజరాజనరేంద్రుని ఆస్థానాన్ని వర్ణిస్తూ-- అపార శబ్దశాస్త్రపారగులైన వైయాకరణులు, భారతరామాయణాద్యనేక పురాణ ప్రవీణులైన పౌరాణికులు, నవార్థవచనరచనా విశారదులైన మహాకవులు, సమస్తశాస్త్ర సాగర గరీయ ప్రతిభులైన తార్కికులు మొదలైన విద్వజ్జనాలు ఆయనను పరివేష్ఠించి ఉన్నారంటాడు. శ్రీనాథ మహాకవి విజయనగరంలో ప్రౌఢదేవరాయల ఆస్థాన పండితు డైన గౌడడిండిమ భట్టును శాస్త్రవాదంలో ఓడించి అతని కంచుఢక్కను పగులగొట్టించడం మరో ప్రసిద్ధ ఉదాహరణ. ఏ జ్ఞానరంగంలోనైనా అపశబ్దాలు, అపరిణతులు, అతర్కాలు, కుతర్కాలు చోటు చేసుకోకుండా ఆనాటి గురువులతోపాటు, పండితపరిషత్తులు అంకుశంలా పనిచేస్తూ జ్ఞానస్వచ్ఛతను పరిరక్షించడానికి ప్రయత్నించాయి. ఇప్పటి పుస్తక ప్రచురణ భాషలో చెప్పాలంటే 'పరిష్కర్త' పాత్రను నిర్వహించాయి. అటువంటిది, కాగితమూ, అచ్చుయంత్రమూ అందుబాటులోకి రావడంతో పుస్తకరూపం ధరించిన జ్ఞానం పండిత పరిషత్తు లనూ, రాజాస్థానాలను దాటి వందల సంవత్సరాల క్రితమే ప్రజాస్థానంలోకి అడుగు పెట్టినా, మనదేశంలో ఇప్పటికీ పుస్తకప్రచురణ ఉన్నత ప్రమాణాలు కలిగిన వ్యవస్థగా అభివృద్ధి చెందకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? పుస్తకమూ, పుస్తక రచనా ప్రజాస్వామికమవుతూ అన్ని వర్ణాలకూ అందుబాటులోకి రావడం శుభపరిణామ మను కుంటే; 'పరిష్కర్త' రూపంలో అంకుశం లోపించి నాణ్యత అడుగంటడాన్ని ఎలా చూడాలి? దాంతో పుస్తకాలు అనేకం అమ్ముకునే స్థాయికి చేరకుండా ఉచితంగా పంచి పెట్టే స్థాయిలోనే ఉండిపోతున్నాయి. దాని ప్రభావం మంచి పుస్తకాలపైనా పడుతోంది. ఇప్పటికైనా మేలుకుని ప్రచురణ రంగాన్ని ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుకోకపోతే హస్తభూషణం కావలసిన పుస్తకం 'ఉత్త' భూషణంగానే ఎప్పటికీ ఉండిపోతుంది.

ముక్త(సరి) కంఠం!



ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, కమిషనర్‌లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషిలు శనివారం సమావేశమై ఎన్నికల సంఘం(ఈసీ) నిర్ణయాలన్నీ ఏకగ్రీవమేనని ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. తమ మధ్య విభేదాలున్నాయన్న కథనాలను తోసిపుచ్చారు. అలా ప్రకటించటానికి రెండు రోజులు పట్టిందంటేనే గృహచ్ఛిద్రాలు దండిగా వున్నాయని అర్థం. మీడియాతో నేరుగా మాట్లాడితే దొరికిపోతామన్న బెరుకు వారిలో ఉన్నదని తాత్పర్యం. దేశవ్యాప్తంగా ప్రజల్లో, పార్టీల్లో ఎన్నో సందేహాలూ, భయాందోళనలూ రేకెత్తించిన వ్యవహారం నాలుగు పేజీల ప్రెస్ నోట్‌తో, ముగ్గురు కమిషనర్ల గ్రూప్ ఫొటోతో సరిపెట్టుకోమంటే ప్రజాస్వామ్యంలో చెల్లదు. వ్యవస్థలు అంతర్గత కలహాల్లో కొట్టుమిట్టాడాలని ఎవరూ కోరుకోరు. కానీ మీడియా కథనాలకు స్పష్టమైన వివరణ ఉండాలా, వద్దా? పారదర్శకంగా, ప్రామాణికంగా ఎన్నికలు నిర్వహించాల్సిన సంస్థ దాపరికంతో ఉందంటే దాని విశ్వసనీయత, కార్యకలాపాలూ ప్రశ్నార్థకం కావా? ఇద్దరు కమిషనర్లూ లేవనెత్తిన ప్రశ్నలు వారి వ్యక్తిగత తగవు కాదు. అది ఓటు హక్కు కోల్పోయిన కోట్లాదిమంది పౌరుల జీవన్మరణ సమస్యతో ముడిపడి వున్నది. ఈసీ వంటి ఒక కీలక వ్యవస్థలో నిబంధనలు బేఖాతరవుతూ ఇష్టారాజ్యం నడుస్తున్నదన్న అభిప్రాయం కలిగించిన ప్రశ్నలవి. ఈసీ ప్రకటన తీర్చిన సందేహాలకన్నా, రేకెత్తించిందే అధికం. సంధూ, వివేక్ జోషిలిద్దరూ పది నెలల వ్యవధిలో ఏకంగా 14 సార్లు రికార్డుపూర్వకంగా అభ్యంతరం చెప్పారని 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం అంటున్నది. ఎందుకలా జరిగిందో, వారి అభ్యంతరాలేమిటో ఈసీ చెప్పొద్దా? ఈసీఐనెట్ పోర్టల్‌లో ఫామ్--6కి చేసిన సాంకేతిక మార్పులకు చట్టబద్ధత లేదంటూ వారిద్దరూ వేలెత్తిచూపారని కథనం. అది జరగనేలేదని ఈసీ ప్రకటన ఎక్కడా పేర్కొనలేదు. ఫామ్--6కు జతచేసిన డిక్లరేషన్‌ను సుప్రీంకోర్టు సమర్థించిందని ప్రకటన చెబుతోంది. అది బిహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) సాగుతున్న సందర్భం వరకూ వాస్తవం. కానీ అటుపై చేసిన మార్పులపై కదా రగడ! దాన్ని నివృత్తి చేయాల్సిన బాధ్యత లేదా? ఢిల్లీలో సాగిన 'సర్'పై సమాచార హక్కు కార్యకర్త అంజలీ భరద్వాజ్, అమృత జోహ్రి దాఖలు చేసిన పిటిషన్‌పై గత మంగళవారం విచారణ సందర్భంగా ఆ ప్రక్రియ యాంత్రికంగా సాగిందన్న అభిప్రాయం కలుగుతున్నదని సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. అక్కడున్న 97 లక్షల మందికి పైగా ఓటర్లలో 47 లక్షలమంది పేర్లు జాబితాల నుంచి తొలగించారు. ఇందులో 33 లక్షలకుపైగా మందికి 'తార్కిక వ్యత్యాసాల' పేరిట నోటీసులు జారీ అయ్యాయి. ఇదంతా ఈ ముగ్గురి సమష్టి నిర్వాకమో... లేక మీడియా కథనం అంటున్నట్టు మైనారిటీ నిర్ణయం పర్యవసానమో సంజాయిషీ ఇవ్వొద్దా? డేటా నిర్వహణ విషయంలోనూ, కేంద్ర కేబినెట్ కార్యదర్శికి రాసిన లేఖ విషయంలోనూ ఇదే దాపరికం! జాతీయ మీడియాలో కథనాలు వెలువడి అల్లరైంది గనుక ఈమాత్రం వివరణైనా ఇచ్చారు. 2024లో ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ(వైఎస్సార్‌సీపీ) ఫిర్యాదుచేసినా, ప్రతినిధి బృందం కలిసినా జవాబు లేదు. ఆ ఎన్నికలు ఆద్యంతమూ బరితెగింపే. ఎన్నికలకు ముందు కూటమి సలహాతో అధికారుల్ని మార్చడం మొదలుకొని వేకువజాముదాకా పోలింగ్ సాగటం, అర్ధరాత్రి లక్షలమంది ఓటేయటం, నిబంధనలకు విరుద్ధంగా వీవీ ప్యాట్ స్లిప్‌లు, సీసీ కెమెరా ఫుటేజ్‌లు ధ్వంసం చేయడంవరకూ ఈ దుర్నీతి యథేచ్ఛగా సాగింది. అదేమంటే మౌనమే సమాధానం. ఇందువల్ల టీడీపీ దండిగా లాభపడింది. అందుకే 'ఎక్స్‌ప్రెస్' కథనాల తర్వాత అపోహలు తొలగించాలంటూ ఒక మాయదారి ప్రకటన చేసి... ఈసీ 'వివరణ' వెలువడిన మరుక్షణమే సందేహనివృత్తి అయిందంటూ ఆ పార్టీ కొనియాడింది. ఆ వివరణ రాజ్యాంగ సంస్థల నిజాయతీ, విశ్వసనీయతల్ని పునరుద్ఘాటించిందంటూ సీఎం చంద్రబాబు సిగ్గుమాలిన ప్రకటనొకటి చేశారు. అవేమిటో అంశాల వారీగా చెబితే అందరూ విని తరిస్తారు. మౌనంతోనో, అరకొర వివరణతోనో వంచించటం ఎల్లకాలమూ సాగదనీ, తీరు సరిగా లేనపుడు జనం నిలదీస్తారనీ ఈసీ తెలుసుకోవాలి.

పార్కిన్సన్స్ బాధితుల కోసం స్మార్ట్ సాక్స్!

పార్కిన్సన్ వ్యాధి ఉన్నవారు ఒక్కోసారి కాళ్లు కదలక నడవలేకపోతారు. ఇలా జరగడాన్ని 'ఫ్రీజింగ్ ఆఫ్ గెయిట్' అంటారు. ఈ సమస్యను అధిగమించేందుకు ఇటలీలోని మిలాన్ పాలిటెక్నిక్ యూనివర్సిటీకి చెందిన ఆరుగురు విద్యార్థులు ఆర్ఫియస్ అనే స్మార్ట్ సాక్స్‌ను తయారు చేశారు. ఈ సాక్స్‌లో ఉండే చిన్నచిన్న పరికరాలు... బాధితులు కోరిన సంగీతానికి అనుగుణంగా కాళ్లకు స్వల్పమైన కంపనాలు ఇస్తాయి. నడుస్తున్నప్పుడు ఈ కంపనాలు లయబద్ధంగా వెలువడుతూ కాళ్లు కదలడానికి సహాయపడతాయి. ఈ వినూత్న ఆలోచన '2026 ఏడాదికి జేమ్స్ డైసన్ అవార్డు'కు ఎంపికైంది.

ఇష్టమైన పాటల రిథమ్‌కు అనుగుణంగా కంపనాలిలా...

ఆర్ఫియస్ సాక్స్‌లో పాదాలు, కింది కాలి భాగంలో మొత్తం ఎనిమిది చిన్న వైబ్రేషన్స్ ఇచ్చే పరికరాలు ఉంటాయి. అవసరమైన ప్రాంతానికి కంపనాలు అందించడంలో ఇవి సహాయపడతాయి. ఈ సాక్స్‌ను మొబైల్ యాప్‌తో అనుసంధానించడం ద్వారా 'స్పాటిఫై'లో తమకు ఇష్టమైన పాటలను బాధితులు ఎంపిక చేసుకోవచ్చు. ఆ సంగీతంలోని రిథమ్‌కు తగినట్లుగా సాక్స్‌లోని పరికరాలు కాళ్లకు కంపనాలను అందిస్తాయి. ఇందుకోసం హెడ్‌ఫోన్స్ కూడా అవసరంలేదు. ప్రస్తుతం ఈ ఆర్ఫియస్ ఇంకా ప్రాథమిక నమూనా (ప్రోటోటైప్) దశలోనే ఉంది. దీన్ని మరింత చిన్నదిగా, సౌకర్యవంతంగా తయారు చేయడంతోపాటు నడుస్తున్నప్పుడు కాళ్లు అకస్మాత్తుగా ఆగిపోవడాన్ని గుర్తించే 'ఫ్రీజ్ డిటెక్షన్ టెక్నాలజీ'ని కూడా ఇందులో చేర్చేందుకు పరిశోధక విద్యార్థులు ప్రయత్నిస్తున్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఇవి వాణిజ్యపరంగా అందుబాటులోకి వచ్చేందుకు మరో మూడేళ్లు పట్టవచ్చని వారు చెబుతున్నారు.

యువతలో పెరుగుతున్న పక్షవాతం కేసులు!

సాధారణంగా వృద్ధుల్లో ఎక్కువగా కనిపించే పక్షవాతం ఇటీవల యువతలో పెరిగినట్లు ఓ అమెరికన్ అధ్యయనంలో తేలింది. దాదాపు మూడు దశాబ్దాల కాలంలో 20 ఏళ్ల నుంచి 54 ఏళ్ల మధ్య వయసు వారిలో పక్షవాతం కేసులు దాదాపు రెట్టింపయ్యాయని పరిశోధకులు



గుర్తించారు. అయితే స్ట్రోక్ వచ్చిన తర్వాత మొదటి 30 రోజుల్లో మరణించే వారి శాతం మాత్రం కొంత తగ్గింది. ఈ అధ్యయనంలో భాగంగా 20 ఏళ్ల నుంచి 54 ఏళ్ల మధ్య వయసున్న వారిలో తొలిసారి పక్షవాతం వచ్చిన 2,076 కేసులను పరిశోధకులు గుర్తించారు. 1993--94లో ప్రతి లక్ష మంది యువతలో ఏడాదికి సుమారు 33.9 స్ట్రోక్ కేసులు నమోదవగా 2020 నాటికి ఈ సంఖ్య 62.2కు పెరిగింది. యువతలోని పక్షవాతం కేసుల్లో ప్రధానంగా ఇస్కీమిక్ స్ట్రోక్స్ ఎక్కువగా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. మెదడులోని ఏదైనా భాగానికి రక్తాన్ని తీసుకెళ్లే నాళంలో అడ్డంకి ఏర్పడి రక్తప్రసరణ నిలిచిపోవడం వల్ల వచ్చే స్ట్రోక్‌ను ఇస్కీమిక్ స్ట్రోక్‌గా పిలుస్తారు. 1993--94లో ప్రతి లక్ష మందిలో ఏడాదికి 23.8 ఇస్కీమిక్ స్ట్రోక్ కేసులు నమోదైతే 2020 నాటికి ఈ సంఖ్య 47.3కు పెరిగింది. అయితే మెదడులో రక్తనాళం చిట్లడంతో రక్తస్రావం జరగడం వల్ల వచ్చే ఇంట్రాసెరెబ్రల్ హెమరేజ్, మెదడు చుట్టూ రక్తస్రావం వల్ల వచ్చే సబ్‌అరాక్నాయిడ్ హెమరేజ్ వంటి ఇతర రకాల స్ట్రోక్స్‌లో మాత్రం ఈ పెరుగుదల కనిపించలేదు. పక్షవాతానికి గురైన యువతను పరిశీలించినప్పుడు... గతంతో పోలిస్తే వారిలో హైబీపీ, డయాబెటిస్ వంటి కొన్ని సమస్యలు పెరిగినట్లు పరిశోధకులు గుర్తించారు. అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ సిన్సినాటి పరిశోధకులు నిర్వహించిన అధ్యయనంలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. ఈ అధ్యయన వివరాలు న్యూరాలజీ అనే జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

జంక్ ఫుడ్‌తో దీర్ఘకాలిక వ్యాధులు

అల్ట్రా--ప్రాసెస్డ్ ఫుడ్స్ ఎక్కువగా తీసుకునే వారిలో గుండె జబ్బులు, కేన్సర్, డయాబెటిస్, ఊబకాయం తదితర దీర్ఘకాలిక వ్యాధుల ముప్పు ఎక్కువగా ఉండొచ్చని తాజా అధ్యయనంలో తేలింది. ఈ తరహా ఆహారం ఎక్కువగా తీసుకునే వారిలో ఏ కారణంతోనైనా మరణాల ముప్పు కూడా ఎక్కువగానే ఉంటుందని పరిశోధకులు గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా అల్ట్రా--ప్రాసెస్డ్ ఫుడ్స్ వినియోగం బాగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ అంశంపై పరిశోధకులు ఇప్పటివరకు జరిగిన అధ్యయనాలను సమగ్రంగా విశ్లేషించారు. ఇందులో భాగంగా ఈ ఏడాది ఏప్రిల్ వరకు ప్రచురితమైన పరిశోధనలను పరిశీలించారు. ఈ విశ్లేషణలో మొత్తం 51 అధ్యయనాలున్నాయి. ఆయా అధ్యయనాల్లో పాల్గొన్న వాలంటీర్ల ఆహార అలవాట్లను, వారి ఆహార చరిత్రను విశ్లేషించగా అల్ట్రా--ప్రాసెస్డ్ ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడానికి.. కొన్ని ప్రధాన ఆరోగ్య సమస్యలు వచ్చే ముప్పునకు మధ్య సంబంధం ఉంటున్నట్లు పరిశోధకులు గుర్తించారు. అల్ట్రా--ప్రాసెస్డ్ ఫుడ్స్ రోజువారీ వినియోగం పెరిగేకొద్దీ అనారోగ్య సమస్యల ముప్పు కూడా పెరుగుతున్నట్లు డోస్ రెస్పాన్స్ అనాలసిస్‌లో కనిపించింది. రోజుకు అదనంగా 100 గ్రాముల అల్ట్రా--ప్రాసెస్డ్ ఫుడ్స్ తీసుకోవడం వల్ల హృద్రోగ సమస్యలు, కేన్సర్, ఏ కారణంతోనైనా మరణించే ముప్పు, మెటబాలిక్ సిండ్రోమ్/డయాబెటిస్ ముప్పు పెరగడంతో సంబంధం ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. అయితే ఈ పరిశోధనలో లభించిన ఆధారాలు తక్కువ స్థాయి నుంచి మధ్యస్థ స్థాయిలోనే ఉన్నాయని పరిశోధకులు పేర్కొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

బీరంగూడ అయ్యప్ప ఆలయంలో వైభవంగా శ్రీ మణికంఠుని విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

మహోత్సవంలో పాల్గొన్న చందానగర్ డివిజన్ నాయకులు పార్ నంది శ్రీకాంత్



పఠాన్ చేరు, నవంబర్ 22 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : బీరంగూడలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో కలియుగ దైవం, హరిహర పుత్రుడు శ్రీ మణికంఠ స్వామివారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం అంగరంగ వైభవంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్రమైన వేడుకకు ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారి నామస్మరణతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.ఈ మహోత్సవ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ నాయకులు పార్ నంది శ్రీకాంత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్వామివారి దివ్య ఆశీస్సులు భక్తులందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. హిందూ సంప్రదాయంలో ఎంతో విశిష్టత కలిగిన అయ్యప్ప స్వామి ఆరాధన భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని, ఐక్యతాభావాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి పవిత్రమైన కార్యక్రమాలు సమాజంలో భక్తిభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, గురుస్వాములు, దాతలు, సేవకులు, భక్తులందరికీ పార్ నంది శ్రీకాంత్ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్ దంపతులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి భువనగిరి నవంబర్ 22 (లోకల్ గైడ్) : భువనగిరి పట్టణంలో ఆదివారం జరిగిన పలు వివాహ వేదుకల్లో మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ దంపతులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. పట్టణ ప్రముఖుల వివాహ వేదుకలకు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. వారి వైవాహిక జీవితం సంతోషంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పోలియో మహమ్మారిని పారాదోలెందుకు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పక వేయించాలి

- సర్పంచ్ నీలయ్య. జిల్లేడు



చౌదరిగూడెం , (లోకల్ గైడ్): పోలియో మహమ్మారిని పారాదోలెందుకు చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయించాలని రావిర్యాల సర్పంచ్ నీలయ్య తెలిపారు. ఆదివారం గ్రామ ఉపసర్పంచ్ ముసిరిగళ్ళ జంగయ్యతో కలిసి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీలయ్య మాట్లాడుతూ...సంపూర్ణ ఆరోగ్య సమాజ నిర్మాణం కోసం చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు తప్పక వేయించాలని కోరారు. చిన్నారులందరికి పోలియో చుక్కలు వేసేలా తల్లితండ్రులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పోలియో రహిత సమాజం నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకొందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ , ఆశా వర్కర్ చిన్నారుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయించాలి

- బి ఆర్ ఎస్ నాయకులు ఎస్. వెంకటేష్.



రాజేంద్ర నగర్ , (లోకల్ గైడ్) : చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయించాలని బి ఆర్ ఎస్ కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ సూచించారు. ఆదివారం బాబుల్ రెడ్డి నగర్ లో చిన్నారులందరికి అయన స్థానిక నాయకులతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...సంపూర్ణ ఆరోగ్య సమాజ నిర్మాణం కోసం చిన్నారులందరికి పోలియో చుక్కలు వేసేలా తల్లితండ్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పోలియో రహిత సమాజం నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లు , ఆశా వర్కర్ లు, చిన్నారుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి కోటి బీమా



బెల్లంపల్లి (లోకల్ గైడ్) : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సింగరేణి కార్మికుడి కుటుంబానికి బెల్లంపల్లి యూనియన్ బ్యాంకు అధికారులు కోటి రూపాయల బీమా చెక్కును అందజేసారు.గత మార్చి 23న బొక్కలగుట్ట రాళ్లవాగు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కెకె5 గనిలో పనిచేసే సింగరేణి కార్మికుడు పోసిని వెంకటస్వామి(45)మరణించాడు.మృతుడికి బెల్లంపల్లి యూనియన్ బ్యాంకులో జీతం ఖాతా ఉండడం వలన అతని నామినిగా ఉన్న భార్య సుమలతకు కోటి రూపాయల బీమా చెక్కును బ్యాంకు చీఫ్ మేనేజర్ చందన్ కుమార్,సీనియర్ మేనేజర్ తరుణ్ సింగ్,బ్యాంకు ఆర్డీవో విజయ్ సంజయ్ లు అందజేశారు.ఈ సందర్భంగా బ్యాంకు చీఫ్ మేనేజర్ మాట్లాడుతు యూనియన్ బ్యాంకులో ఖాతా కలిగిన ప్రతి ఒక్క బ్యాంకు వినియోగదారుడు ఇన్సూరెన్స్ చేసుకోవాలని కోరారు.ఇన్సూరెన్స్ అనే అంశం ప్రతి కుటుంబానికి భద్రత అని ఆయన తెలిపారు.అందుకే ప్రతి ఒక్క బ్యాంకు ఖాతాదారుడు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకుని తమ కుటుంబాలకు అండగా ఉండాలని కోరారు.

రంగారెడ్డి జిల్లాలో 98% శాతం పల్స్ పోలియో పూర్తి.

4,25,256 మంది చిన్నారులకు టీకాలు





రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్): రంగారెడ్డి జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమంలో 4,25,256 మంది 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 98% పూర్తి చేసినట్లు అయన తెలిపారు. మిగిలిన చిన్నారులకు రేపు, ఎల్లుండి మన ఫీల్డ్ సిబ్బంది,. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికి వచ్చి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. రంగారెడ్డి జిల్లా పౌరులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని, తమ 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో కు సంబందించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయటం జరిగిందన్నారు.

గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : గ్రామాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి,ప్రజలకు మెరుగైన పాలనతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.ఆదివారం లక్షెట్టిపేట మండలం జెండా వెంకటాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయ నూతన భవనం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,సూరారం గ్రామంలో గ్రామపంచాయతీ భవనాన్ని మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి,జిల్లా పంచాయతీ అధికారి కిషన్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 20లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించామని,ప్రతి గ్రామ పంచాయతీకి సొంత భవనం తప్పనిసరిగా ఉండాలని,గ్రామ పంచాయతీ భవనంలో కార్యదర్శి,సర్పంచ్ గదులు,సమావేశ మందిరం వంటి సదుపాయాలు ఉండటం వల్ల గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి,గ్రామసభలు,ఇతర సమావేశాల నిర్వహణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.జిల్లాలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వం దాదాపు 5.50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందని,ఇప్పటికే పనులు చేపట్టిన వాటికి నిధులు కేటాయించినట్లు తెలిపారు.ప్రభుత్వం త్వరలో బిల్లుల చెల్లింపులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు.గ్రామాలలో గ్రామ పంచాయతీ,అంగన్‌వాడీ,విఓ భవనాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని,ఇప్పటికే సుమారు 20భవనాల నిర్మాణం పూర్తయిందని,మరో 100 భవనాల నిర్మాణం వివిధ దశలలో ఉందని తెలిపారు.3,4 నెలలలో 50శాతం పనులు పూర్తి చేయడంతో పాటు,మిగిలిన పనులను వచ్చే సంవత్సరంలో పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గ్రామాలలో రహదారులు,సిసి రోడ్లు,మురుగు కాలువల వ్యవస్థల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని,గోదావరి పరివాహక ప్రాంతాలలో వ్యవసాయ అవసరాలకు సంబంధించిన రహదారులు,ఇతర సమస్యలను ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి,అంచనాలు రూపొందించి అవసరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు.విద్య,వైద్య రంగాలలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడుతున్నామని,లక్షెట్టిపేటలో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు.జిల్లాలో అవసరమైన చోట్ల ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.గ్రామాలలో విద్యుత్ సదుపాయం లేని ప్రాంతాలలో కిలోమీటరు పరిధిలో విద్యుత్ స్తంభాలు అందుబాటులో ఉంటే,అక్కడి నుండి నూతన స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ కనెక్షన్ కల్పించే బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుందని తెలిపారు.ప్రజలు కొత్త విద్యుత్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం క్రింద రేషన్ కార్డు కలిగిన కుటుంబాలలో 18నుంచి 59సంవత్సరాల వయస్సు గల సంపాదించే సభ్యులకు 5లక్షల జీవిత బీమా కల్పించేందుకు గ్రామాల వారీగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అర్హులైన వారిని నమోదు చేస్తామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లతో పాటు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాలో ఇప్పటికే 10వేల 360మందికి నూతనంగా పెన్షన్లు మంజూరు చేసామని,రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4లక్షల 50వేల కొత్త పెన్షన్లు మంజూరయ్యాయని తెలిపారు.వృద్ధాప్య పెన్షన్లు మినహా మిగిలిన అర్హత కలిగిన కేటగిరీలకు కొత్త పెన్షన్లు అందించడం జరిగిందని,ఇంకా ఎవరైనా అర్హులు మిగిలి ఉంటే వారికి కూడా నిబంధనల ప్రకారం పెన్షన్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదేవిదంగా మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతు గ్రామంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులను దశల వారీగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.గ్రామంలో అవసరమైన సిసి రోడ్లు,మురుగు కాలువల వ్యవస్థ పనులు,విద్యుత్ సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.పెన్షన్ల విషయంలో అర్హులైన వారు ఎవరైనా మిగిలిపోయి ఉంటే వారి వివరాలను పరిశీలించి మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు.గ్రామ పంచాయతీకి సొంత భవనం నిర్మించుకోవడం అభినందనీయమని,ప్రజలకు అందుబాటులో ఉండేలా కార్యాలయాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్‌ను అభినందించారు.గ్రామ అభివృద్ధికి అవసరమైన మిగిలిన పనులను దశల వారీగా చేపట్టి,ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్,అధికారులు,ప్రజాప్రతినిధులు,వార్డు సభ్యులు,వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

పుష్కర ఘాట్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : గోదావరి నదీ తీరంలో చేపడుతున్న పుష్కర ఘాట్ అభివృద్ధి పనులను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఇరిగేషన్ ఈ ఎన్ సి రమేష్,సిఈ సిడిఓ జహీర్,మంచిర్యాల ఎస్ ఈ సత్యనారాయణ,ఈఈ ప్రభాకర్,మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, సంబంధిత అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఘాట్ వద్ద జరుగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.పనులను నాణ్యతా ప్రమాణాలతో,నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.భవిష్యత్తులో గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.పుష్కర ఘాట్ అభివృద్ధి పనుల్లో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే తెలిపారు.దండేపల్లి మండల పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణంలో దారి మధ్యలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని బస్తాల్లో నింపుతున్న రైతులను గమనించిన శాసనసభ్యులు అక్కడ ఆగి వారితో ఆప్యాయంగా ముచ్చటించారు.ఈ సందర్భంగా రైతుల యోగక్షేమాలను అడిగి తెలుసుకొని పంట దిగుబడి,సాగులో ఎదురైన ఇబ్బందులు,ధాన్యం విక్రయ పరిస్థితుల గురించి ఆరా తీశారు.ఎండనకా,వాననకా కష్టపడి పంట పండించే అన్నదాతల శ్రమను అభినందిస్తు వారి కష్టసుఖాల్లో ఎల్లప్పుడు అండగా ఉంటానని భరోసా కల్పించారు.దండేపల్లి మండలంలోని కాసిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన విఓ భవనాన్ని మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య, డి ఆర్ డి ఏ కిషన్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో భాగంగా లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి ఆన్లైన్ విధానాన్ని ప్రారంభించారు.అనంతరం అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ పత్రాలను అందజేసారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్కాకుల వనిత,ఎంపీడీఓ ప్రసాద్,తహసిల్దార్ రోహిత్,లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు,సింగిల్ విండో చైర్మన్ ముత్యాల శ్రీనివాస్,గడ్డం త్రిమూర్తి,మంచిర్యాల జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అనిత తదితరులు పాల్గొన్నారు.

పేట జిల్లా కేంద్రంలో యాదవ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి



నారాయణపేట నవంబర్ 22 : నారాయణపేట జిల్లా కేంద్రంలో యాదవ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలనీ జిల్లా యాదవ మహాసభ నాయకులు కోరారు.స్థలం కేటాయించాలని ప్రధాన లక్ష్యం తో ఆదివారం హైద రాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ మాజీ డి సి సి అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డిని కలిసి యాదవ మహాసభ కమిటీ ప్రతినిధులందరం మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సంద ర్భంగా యాదవ భవన నిర్మాణం యొక్క ఆవశ్యక తను, జిల్లా కేంద్రంలో యాదవ సామాజిక వర్గానికి ఒక ప్రత్యేక భవనం ఉండాల్సిన అవసరాన్ని ఆయనకు వివరించి, స్థలం కేటాయించేలా సహకరించా లని కోరారు.దీనిపై సాను కూలంగా స్పందించిన శ్రీ కుంభం శివకుమార్ రెడ్డి ఈ నెల 27వ తేదీన జిల్లా కలెక్టర్ ని యాదవ కమిటీ సభ్యులందరితో కలిసి యాదవ భవన నిర్మాణానికి స్థలం కేటాయింపునకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ఇప్పించేలా తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ కమిటీ అధ్యక్షులు బాలప్ప యాదవ్ , ప్రధాన కార్యదర్శి చేన్నప్ప యాదవ్ , జిల్లా యువజన అధ్యక్షులు జి. రాజేష్ యాదవ్ , జిల్లా యాదవ కమిటీ సభ్యులు కృష్ణ యాదవ్ , కోటకొండ చేన్నప్ప యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బాల త్రిపుర సుందరి



మిడ్జిల్ నవంబర్ 22(లోకల్ గైడ్) : ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గాయపడిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, ఆయన సతీమణిని ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బాల త్రిపుర సుందరి పరామర్శించారు. మిడ్జిల్‌లోని రాజేశ్వర్ స్వగృహానికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుంటూ, ధైర్యంగా ఉండాలని వారికి భరోసా కల్పించారు.

ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరు.



బెల్లంపల్లి (లోకల్ గైడ్) : బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి మండలం గురిజాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సుధబోయిన రవి గౌడ్ నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి హాజరై శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఆయనను శాలువతో సన్మానించారు.ఆయన వెంట గురిజాల సర్పంచ్ వంగ రామగౌడ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కుమార్తె వివాహానికి పేరుపల్లి గ్రామంలో సర్వమత ప్రార్థనలతో శుభారంభం!

డాక్టర్ గాయత్రి వివాహ ఆహ్వాన పత్రికలకు ప్రత్యేక పూజలు..

సర్పంచ్ బానోతు పద్మావతి చేతుల మీదుగా తొలి ఆహ్వాన పత్రిక పంపిణీ



కారేపల్లి , నవంబర్ 22 (లోకల్ గైడ్ న్యూస్) : వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కుమార్తె చి.ల.సౌ. డాక్టర్ గాయత్రి వివాహ వేడుకలను పురస్కరించుకొని పేరుపల్లి గ్రామంలో సర్వమత ప్రార్థనలతో వివాహ శుభకార్యాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం, శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం, గురువమ్మ తల్లి గుడి, ముత్యాలమ్మ ఆలయంతో పాటు చర్చ్, మసీదుల వద్ద వివాహ శుభ ఆహ్వాన పత్రికలను ఉంచి ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం తొలి వివాహ శుభ ఆహ్వాన పత్రికను గ్రామ సర్పంచ్ బానోతు పద్మావతి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కుమార్తె డాక్టర్ గాయత్రి వివాహం ఎలాంటి ఆటంకాలు లేకుండా వైభవంగా జరగాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అన్ని మతాల ప్రార్థనా మందిరాల్లో ఆహ్వాన పత్రికలను ఉంచి ప్రార్థనలు నిర్వహించడం ద్వారా మత సామరస్యం, ఐక్యత, సోదరభావాన్ని చాటిచెప్పారు. సర్వమత ప్రార్థనలతో వివాహ వేడుకలకు శుభారంభం పలకడం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

బంజారా సంస్కృతి.. ఐక్యతకు వన మహోత్సవం ప్రతీక!

ఖమ్మంలో ఘనంగా బంజారా వన మహోత్సవం..

ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



కారేపల్లి , నవంబర్ 22 (లోకల్ గైడ్) : బంజారాల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను కాపాడుతూ ఐక్యత, ఆత్మీయతను చాటిచెప్పేలా ఖమ్మం పట్టణ కేంద్రంలోని రఘునాథపాలెం మామిడి తోటలో కార్తీక మాస బంజారా వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు బంజారా ఉద్యోగులు, సర్పంచులు, పురపాలక ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత భారీ సంఖ్యలో తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బంజారా సంప్రదాయాలు, సంస్కృతి, ఆచార వ్యవహారాల పరిరక్షణలో ఇలాంటి వన మహోత్సవాలు కీలక పాత్ర పోషిస్తాయని వక్తలు పేర్కొన్నారు. బంజారా సమాజంలోని ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ, భావితరాలకు తమ సంస్కృతి వారసత్వాన్ని అందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అనంతరం తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, వన మహోత్సవ కమిటీ సహ కన్వీనర్ మాలోత్ రామారావు సభను ఉద్దేశించి ప్రసంగించారు. బంజారా సమాజం తమ ప్రత్యేకమైన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాసి రామ్ నాయక్, విజయ భాయ్, చంద్రావతి, తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు అజ్మీరా బన్సీలాల్, రాష్ట్ర నాయకులు అజ్మీరా బాబురావు, వీరు నాయక్, రామకోటి రాథోడ్, గురుకుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ రవి, అంగోత్ శ్రీను, ఈశ్వర్, తులసి రామ్, సుబ్బారావు, కిషన్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499